| వారం : 3 | **13. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900 – 1950 భాగం – 1**<br>• 20వ శతాబ్ధపు పరిస్థితులను తెలుసుకొనుట.<br>• మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలకు కారణాలు, వాటి ఫలితాలను అవగాహన చేసుకొనుట.<br>• అధికార కేంద్రాలు, జాతీయతావాదం, రహస్య ఒప్పందాలు, సైనిక వాదం, సామ్యవాదం వంటి భావనలను అవగాహన చేసుకుంటారు.<br>• అంతర్జాతీయ సంస్థల ఏర్పాటు ఆవశ్యకతను గుర్తిస్తారు.<br>**13. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం** | Textbooks<br>Academy Books<br>Diksha Vedios<br>Google Images<br>Gurudevobhava.com<br>Flow Charts | • 20వ శతాబ్దం తీవ్ర సంచనాల యుగం అని గ్రహించుట. తీవ్ర ఆర్థిక మాంద్యం సంభవించి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ చిన్నా భిన్నమైనదని అవగాహన చేసుకొనుట.<br>• తీవ్రమైన జాతీయవాదం, ప్రపంచం 2 అధికార కేంద్రాలు (కేంద్రరాజ్యాల కూటమి, మిత్ర రాజ్యాల కూటమి)గా ఏర్పడ్డాయని తెలుసుకొనుట.<br>• ఈ కూటములు రహస్య ఒప్పందాలు, సైనిక వాదాలను ప్రోత్సహించాయని అవగాహన చేసుకుంటారు.<br>• ఫాసిజం, నాజీయిజం లాంటి తీవ్ర జాతీయవాద శక్తులు ప్రంపంచ యుద్ధాలకు కారణమయ్యాయని గ్రహిస్తారు.<br>• దీర్ఘకాలిక కారణాలతోపాటు, కొన్ని తక్షణ కారణాలు కూడా ప్రపంచ యుద్ధాలకు మూలకారణమయ్యాయని అవగాహన చేసుకుంటారు.<br>• రెండు ప్రపంచ యుద్ధాల అనంతరం తీవ్రమైన ఫలితాల నేపథ్యంలో శాంతిస్థాపనకై కృషి జరిగిందని, అందు వలన నానాజాతి సమితి, ఐక్యరాజ్య సమితిల స్థాపన జరిగినదని తెలుసుకుంటారు. | • పేజి 117లోని పిక్చర్స్ ద్వారా 20వ శతాబ్ధపునాటి పరిస్థితులను అవగాహన చేసుకొనుట.<br>• పేజి 179 లోని ఫ్లోచార్ట్ ద్వారా నాటి ముఖ్య సంఘటనల క్రమాన్ని తెలుసుకొనుట.<br>• పేజి 181 లోని ప్రశ్నలను చేయుట ద్వారా పారిశ్రామికీకరణ ఆధునిక యుద్ధాలకు ఎలా దారితీసిందో తెలుసుకొనగల్గుట.<br>• పేజి 179 లోని క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా 2 ప్రపంచయుద్ధ కారణాలలోని పోలికలు, తేడాలు తెసులుసుకుంటారు.<br>• ప్రపంచ యుద్ధాల అనంతరం ఏర్పడిన అంతర్జాతీయ సంస్థల గూర్చి, వాటిని లక్ష్యాల గూర్చి పేజి 186లో దీక్షాయాప్ వీడియో ద్వారా తెలుసుకుంటారు. | • ఫాసిజం, నాజీయిజం జాత్యహంకారానికి నిదర్శనమని నేడు ప్రపంచంలో అక్కడక్కడ జరుగుతున్న సంఘటనలతో పోల్చి చూస్తారు.<br>• పేజి 183లోని ప్రశ్నలకు సమాధానాలు ఆలోచిస్తారు. |

# A.P. Government 2020-2021 y•]|¿ $<'« ¿|D²[¿
# 10th Class Social Studies

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం : 4 | **14. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900 – 1950 భాగం – 2**<br>• రష్యాలోని సోషలిస్టు విప్లవం గురించి అవగాహన పొందుతారు.<br>• లెనిన్, స్టాలిన్ ప్రాభవం వారి సంస్కరణల గూర్చి తెలుసుకుంటారు.<br>• తీవ్ర ఆర్థిక మాంద్యం వల్ల ఎదురైన సమస్యలను చర్చిస్తారు.<br>• జర్మనీలో నాజీయిజం ప్రాబల్యం దాని పర్యవసానాలను తెలుసుకు,టారు.<br>• హిట్లర్ రెండవ ప్రపంచ యుద్ధానికి ఎలా కారకుడయ్యాడో అవగాహన చేసుకుంటారు.<br>• జర్మనీ ఓటమి, హిట్లర్ పతనం, అంతంతో ప్రపంచంలో నూతన శకం ఎలా ఆరంభం అయ్యిందో ఊహిస్తారు. | Textbooks<br>NCERT Books<br>Academy Textbooks<br>QR Code Videos by Diksha App.<br>Gurudevobhava.com<br>Historical Maps | • పేజి 187 లోని క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా రష్యా సోషలిస్ట్ విప్లవం జరిగిన క్రమాన్ని వివరించుట.<br>• లెనిన్, స్టాలిన్ ల కృషి వారి సంస్కరణలవల్ల కమ్యూనిజం, సామ్యవాదాల ఉన్నతి ఎలా జరిగిందో అర్థంచేసుకుంటారు.<br>• విప్లవ కాలంలో మహిళలు క్రియాశీల పాత్రను హర్షిస్తారు.<br>• తీవ్ర మాంద్యంలో దేశాల ఆర్థిక స్థితిగతులను నేటి కోవిడ్–19 వలన దేశ ఆర్థిక స్థితి వెనుకబడుట వంటి సంఘటనతో పోల్చి చర్చిస్తారు.<br>• నాజీయిజం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న యూదులు, జిప్సీలు, ఇతరుల పరిస్థితులను నేడు అక్కడక్కడ జరుగుతున్న అమెరికాలో వివక్షతో పోల్చి చర్చిస్తారు.<br>• దీనికి హిట్లర్ తీవ్ర జాతీయవాదం, భావోద్వేగాలు కారణమని గ్రహిస్తారు. | • పేజి 188 లోని క్రోనోలాజికల్ చార్ట్ (కాలక్రమ పట్టిక)ను గమనిస్తారు.<br>• పేజి 199 లోని ప్రశ్నలకు జవాబులు వ్రాయుట.<br>• పేజి 198లోని మ్యాప్‌ని అవగాహన చేసుకుంటారు.<br>• పేజి 200 లోని ప్రశ్నలకు జవాబులు వ్రాయగల్గుట. | • పేజి 190, 191, 192, 195 లలోని అంశాలను చదివి అర్థంచేసుకొనుట<br>• పేజి 194 లో ప్రశ్నలకు జవాబులు రాయుట.<br>• హిట్లర్ భావోద్వేగ ప్రసంగాలను వినుట. నాటి క్రమశిక్షణను చూసి నెరవేర్చుకొనుట ఆచరించుట. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం : 5 | **15. వలస పాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు**<br>• చైనా రెండు భిన్న దశలను అర్థం చేసుకుంటారు.<br>1. మంచు పాలన<br>2. ప్రాభవ ప్రాంతాలు<br>• సన్ యెట్ సెన్ ఆధ్వర్యంలో గణతంత్రం ఏర్పాటు - నాటి పరిస్థితులను తెలుసుకొంటారు.<br>• చైనా కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భావం మావో జెడాంగ్ నాయకత్వంలో చైనా ప్రాభవం గూర్చి చర్చిస్తారు.<br>• భూ సంస్కరణలు, నూతన ప్రజాస్వామ్యం ఏర్పాటుల గురించి తెలుసుకుంటారు.<br>• వియత్నాం - వలస పాలనకు వ్యతిరేకంగా ఫ్రెంచ్ ప్రభుత్వంతోనూ, అటు అమెరికాలోనూ పోరాడిన విధానాన్ని తెలుసుకుంటారు.<br>• వియత్నాం జాతీయతాభావం పెంచడంలో ఉపాధ్యాయుల పాత్రను ప్రశంశిస్తారు.<br>• నైజీరియా జాతీయవాద ఉద్యమ క్రమాన్ని తెలుసుకుంటారు.<br>• ఖండాంతర ఆఫ్రికా వాదంను అర్థంచేసుకుంటారు. | Textbooks<br>NCERT Books<br>Diksha vedios<br>Youtube vedios<br>Maps<br>Charts<br>Pictures<br>Youtube links<br>Telugu Academy Books | • చైనాలో మంచూ చక్రవర్తి పాలనకు, విదేశీయుల ప్రాభవ మండలాలకు వ్యతిరేకంగా సన్‌యెట్‌సెన్ గణతంత్ర రాజ్యాన్ని ఏర్పాటు చేశాడని తెలుసుకుంటారు.<br>• సన్-మిన్-చూయి భూ సంస్కరణలు, పరిశ్రమలపై నియంత్రణ వంటి అంశాలను చర్చిస్తారు.<br>• మావో జెడాంగ్ నాయకత్వంలోని సి.సి.పి. ఆధ్వర్యంలో భూముల పునఃపంపిణీ, రైతాంగ సోవియట్ల ఏర్పాటు, సరళీకృత వివాహ చట్టాలు, లాంగ్‌మార్చ్ వంటి కార్యకలాపాలు జరిగాయని అవగాహన చేసుకుంటారు.<br>• వియత్నాం అటు ఫ్రెంచ్ వాళ్ళకు, ఇటు అమెరికాకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి చివరకు విముక్తి పొందిందని తెలుసుకుంటారు.<br>• హెూచిమిన్ నేతృత్వంలో వియత్నామీయులు చివరకు గణతంత్రం ఏర్పాటుచేశారనే విషయాన్ని తెలుసుకుంటారు.<br>• అమెరికా ప్రయోగించిన నాపాలం, ఏజెంట్ ఆరెంజ్ భాన్వరం బాంబులతో విధ్వంసం అయిననూ వీరోచితంగా పోరాడి 1975 ఏప్రిల్ 30వ తేదీన వియత్నాం విముక్తి పొందింది.<br>• హౌసా పులాని, యొరుబా, ఈబో జాతులుగా తెగల నాయకత్వం ఉన్న నైజీరియా స్వాతంత్ర్యం పొందిన విధానాన్ని తెలుసుకుంటారు. | • పేజి 202 లోని మ్యాప్ ద్వారా ఇన్‌బాక్స్ ప్రశ్నలకు జవాబులు తెలుసుకొనుట.<br>• పేజి 205 క్యు.ఆర్. కోడ్ వీడియో ద్వారా చైనాలోని పరిస్థితులు, సి.సి.పి. ఆవిర్భావం గూర్చి తెలుసుకుంటారు.<br>• పేజి 208 లోని మ్యాప్ రీడింగ్, క్యు.ఆర్. కోడ్ వీడియోని చూసి 209 లోని ఇంటెక్స్ట్ ప్రశ్నలకు జవాబులు రాయదురు.<br>• పేజి 213 లోని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయగల్గుట.<br>• అమెరికా - వియత్నాం యుద్ధ చిత్రాలు సేకరించి ఆల్బమ్‌ను తయారుచేస్తారు.<br>• ఖండాంతర ఆఫ్రికావాదం నైజీరియా జాతీయ విముక్తి ఉద్యమాల గూర్చి పేజి 215లోని క్యు.ఆర్. కోడ్ దీక్షా వీడియో ద్వారా తెలుసుకుంటారు. | • పేజి 207 లోని ప్రశ్నలకు జవాబులను యూట్యూబ్ వీడియోస్ ద్వారా తెలుసుకుంటారు.<br>• పేజి 215 లోని ప్రశ్నలకు జవాబులు ఇంటర్నెట్ సహాయంతో అన్వేషిస్తారు. |

# A.P. Government 2020-2021 y•]|¿ $<‘« ¿|D²[¿
# 10th Class Social Studies

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం : 5 | **16. భారతదేశ జాతీయోద్యమం - దేశవిభజన, స్వాతంత్ర్యం 1939-47**<br>• 1935 భారత ప్రభుత్వ చట్టం గురించి తెలుసుకుంటారు.<br>• ముస్లింలీగ్, హిందూ మహాసభ, ఆర్.ఎస్.ఎస్.ల ఏర్పాటు వాటి కార్యాచరణ గురించి అవగాహన చేసుకుంటారు.<br>• పాకిస్తాన్ తీర్మానం గురించి చర్చిస్తారు.<br>• 1946 - 48 లలోని ప్రజల తిరుగుబాటు, తెభాగా ఉద్యమం గూర్చి తెలుసుకుంటారు.<br>• విభజన అనంతర పరిమాణాలను చర్చిస్తారు.<br>• గాంధీజీ హత్యోదంతం తెలుసుకుంటారు.<br>• సంస్థానాల విలీనం జరిగిన తీరును తెలుసుకుంటారు. | Textbooks<br>Maps<br>Charts<br>Pictures<br>Diksha Videos<br>Youtube vedios<br>google images | • పేజి 218 లోని దీక్షా క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా 2వ ప్రపంచ యుద్ధం నాటి భారతదేశ పరిస్థితిని అర్థంచేసుకుంటారు.<br>• కొంత స్వయం ప్రతిపత్తి కల్పించే 1935 భారత ప్రభుత్వ చట్టం గూర్చి చర్చిస్తారు.<br>• 1906 ఏర్పడిన ముస్లింలీగ్, లక్ష్యాలు, హిందూ మహాసభ, ఆర్.ఎస్.ఎస్. వంటి సంస్థల లక్ష్యాలను తెలుసుకుంటారు.<br>• ముస్లింలు అధికంగా వున్న వాయువ్య ప్రావిన్సుకు ప్రత్యేక జాతీయ ప్రతిపత్తి ముస్లింలీగ్ ప్రవేశపెట్టిన పాకిస్థాన్ తీర్మానం గురించి తెలుసుకుంటారు.<br>• 1946 - 48 మధ్యకాలంలో జరిగిన రాయల్ నౌకాదళ తిరుగుబాటు, బెంగాల్‌లోని 'తెభాగా' ఉద్యమం, తెలంగాణాలోని రైతుల తిరుగుబాటు, ట్రావెన్‌కోర్ లోని పున్నప్రా-వాయలార్ సాయుధ పోరాటాలను తెలుసుకుంటారు. చర్చిస్తారు.<br>• 1946 ఆగష్ట్ 16 "ప్రత్యక్ష కార్యాచరణ దినం" రోజున జరిగిన అల్లర్లు, హింస తదనంతర చర్చల ఫలితంగా దేశ విభజన జరిగినదని గుర్తిస్తారు. ఆనాటి ప్రాతిపదికన జరిగిన విభజన కారణంగా మత ఘర్షణలు జరగడం వలసలు, ఖాందిశీకుల సమస్య, గాంధీ హత్య వరుసగా జరిగాయని తెలుసుకుంటారు.<br>• పటేల్ కృషి ఫలితంగా సంస్థానాలు విలీనమై ప్రస్తుత భారతావని ఏర్పడిందని గ్రహిస్తారు. | • పేజి 220 లోని ప్రశ్నకు సమాధానం తెలుసుకుని వ్యక్తపరుస్తారు.<br>• పేజి 224లోని క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా సుభాష్ చంద్ర బోస్ సాహసోపేత కార్యాచరణను అర్థం చేసుకుంటారు.<br>• ప్రశ్నలకు సమాధానాలు వ్రాస్తారు.<br>• పేజి 227 లోని ప్రశ్నలకు జవాబులు వ్రాయుదురు.<br>• దేశ విభజన - గాంధీజీ పేజి 230 లో హత్యల మధ్య సంబంధాలను తెలుసుకుంటారు. | • గాంధీజీ - హిట్లర్‌కి రాసిన ఉత్తరం ముఖ్యోద్దేశం ఏమిటి?<br>• పేజి 218లోని ఇంటెక్స్ట్ ప్రశ్నలకు జవాబులు అన్వేషించి రాయుట.<br>• పేజి 226లోని క్యు.ఆర్.కోడ్ వీడియోని చూసి ముస్లింలీగ్ వైఖరిని తెలుసుకుంటారు.<br>• పేజి 230లో క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా సంస్థానాల విలీనం జరిగిన తీరును వీక్షిస్తారు. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం: 10 | **17. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం**<br>• నేపాల్ రాజ్యాంగాన్ని అర్థం చేసుకునెదరు.<br>• జపాన్ రాజ్యాంగ ప్రవేశికను అర్థం చేసుకుంటారు.<br>• పై రెండు దేశాల రాజ్యాంగాలతో భారత రాజ్యాంగ నిర్మాణాన్ని పోల్చుతారు.<br>• పార్లమెంటరీ వ్యవస్థ, సమాఖ్య వ్యవస్థ గూర్చి అవగాహన పొందుతారు.<br>• రాజ్యాంగ చర్చలను తెలుసుకుంటారు.<br>• ప్రస్తుత రాజ్యాంగాన్ని అర్థంచేసుకుంటారు. | Textbook<br>Videos<br>Pictures<br>Youtube Videos<br>NCERT Books<br>Google Pictures and Videos | • రాజ్యాంగ ప్రవేశిక ఆదేశ రాజ్యాంగానికి ఆత్మవంటిదని తెలుసుకుంటారు.<br>• నేపాల్ రాజరిక పాలన నుండి 2007 ప్రజాస్వామ్య దేశంగా మారటాన్ని గమనిస్తారు.<br>• భారత రాజ్యాంగం రచనకు సుమారు 3 సంవత్సరాల కాలం పట్టింది. (2 సంవత్సరాల 11 నెలల 17 రోజులు) అనేక విభిన్న సంస్కృతులు, మతాలు, ప్రజలు ఉన్న ఈ దేశానికి రాజ్యాంగం రచించడం చాలా కష్టసాధ్యమైన పని అని తెలుసుకుంటారు.<br>• రాజ్యాంగ నిర్మాతల కృషిని అభినందిస్తారు.<br>• అనేక వాదోపవాదాలు, చర్చలు అనతంతరం ముసాయిదా రాజ్యాంగం ఆమోదించబడిందని గ్రహిస్తారు.<br>• ప్రస్తుతం భారతదేశంలోని రాజ్యాంగం పార్లమెంటరీ వ్యవస్థ, సమాఖ్య వ్యవస్థ లాంటి విశిష్ట లక్షణాల కలయిక అని గుర్తిస్తారు. | • పేజి.236లోని ప్రశ్నలకు జవాబులు వ్రాస్తారు. 237 పేజీలోని ఖాళీలను పూరిస్తారు.<br>• పేజి 238, 239 లోని బిట్స్‌ని పూరిస్తారు.<br>• పేజి.246లో బార్‌గ్రాఫ్‌ను పరిశీలిస్తారు. అదే పేజీలోని ప్రశ్నలకు జవాబులు రాయుదురు. | • పేజి 234 లోని క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా రాజ్యాంగ నిర్మాణానికి సంబంధించిన మరింత సమాచారం పొందుతారు.<br>• పేజి 239లోని దీక్షా వీడియో ద్వారా రాజ్యాంగ విశిష్ట లక్షణాలను తెలుసుకుంటారు. |

# A.P. Government 2020-2021 y•]|¿ $<'« ¿|D²|¿
# 10th Class Social Studies

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు - అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం:10, 11 | **18. స్వతంత్ర భారతదేశం 1947-77**<br>• మొదటి సార్వత్రిక ఎన్నికల జరిగిన తీరును తెలుసుకుంటారు.<br>• మొదటి ముప్పై సంవత్సరాలు ఏక పార్టీ ఆధిపత్యం కొనసాగడం గమనిస్తారు.<br>• రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ ఏ విధంగా జరిగిందో అవగాహన పరచుకుంటారు.<br>• ప్రాంతీయ పార్టీలు హిందీ వ్యతిరేక ఉద్యమం లాంటి అంవాలను అర్థం చేసుకుంటారు.<br>• జమ్ము - కాశ్మీర్ అంశం, బంగ్లాదేశ్ యుద్ధం, అత్యవసర పరిస్థితులను అర్థంచేసుకుంటారు. | Textbook<br>N C E R T Text Books<br>Google Pictures and Videos<br>Pictures<br>Diksha Videos<br>Youtube Videos<br>Old Maps | • నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న స్వతంత్ర భారతావనిలో తొలి సార్వత్రిక ఎన్నికల నిర్వహణ చాలా క్లిష్టమైన ప్రక్రియ అయినప్పటికీ విజయవంతంగా పూర్తిచేశారని గ్రహిస్తారు.<br>• దాదాపు మొదటి 30 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం కొనసాగినప్పటికీ తర్వాత కాలంలో బహుళ పార్టీల ఆగమనంతో ప్రజాస్వామ్యం నిలదొక్కుకున్నదని తెలుసుకుంటారు.<br>• భాషా ప్రాతిపదికగా రాష్ట్రాలను పునర్విభజిస్తే దేశ విభజన నాటి పరిస్థితులు తిరిగి ఎదురౌతాయేమోనన్న సందేహాన్ని నివృత్తి చేస్తూ రాష్ట్రాల పునఃవిభజన విజయవంతమైనది తెలుసుకుంటారు. | • పేజి 251 లోని పై చార్ట్ ద్వారా 1952, 62 ఎన్నికల ఫలితాలను విశ్లేషించుట.<br>• పేజి 252 మ్యాప్ ద్వారా రాష్ట్రాల పునర్విభజనను అవగాహన చేసుకొనుట<br>• పేజి253లోని క్యు.ఆర్.కోడ్ వీడియోల సహాయంతో ఇంటెక్స్ట్ ప్రశ్నలకు సమాధానలను అన్వేషించుట. | • పేజి 249, 250 లోని క్యు.ఆర్. కోడ్ వీడియో ద్వారా తొలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన మరింత సమాచార సేకరణ<br>• తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన విధానాన్ని పరిస్థితులను ఎక్స్‌ప్లోర్ చేయుట. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | | Atlas<br><br>New Maps | • అనేక ప్రాంతీయ పార్టీలు ఏర్పడటం అవి తమ ఉనికిని చాటుకోవడం, డి.ఎమ్.కె. పార్టీ హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని నడిపి తమ భాషా సంస్కృతులను నిలబెట్టుకోవడం ప్రజాస్వామిక విజయంగా తెలుపుట<br>• జమ్ము కాశ్మీర్ విలీనం సమస్య బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం ఈ 2 అంశాల వల్ల పాకిస్తాన్, భారత్‌ల మధ్య దీర్ఘకాలిక శతృత్వం పెరగడాన్ని అవగాహన చేసుకుంటారు.<br>• 1970 వ దశకంలో జరిగిన రాజకీయ పరిస్థితుల వల్ల అత్యవసర స్థితి విధించారనే విషయాన్ని, తర్వాత సంవత్సరంలో 42వ రాజ్యాంగ సవరణ జరిగిందని దాని ఉద్దేశాలను తెలుసుకుంటారు. | • పేజి 256 క్యు.ఆర్.కోడ్ ద్వారా హిందీ వ్యతిరేక ఉద్యమం గూర్చి తెలుసుకొనుట ఇంటెక్స్ట్ ప్రశ్నలకు సమాధానాలు రాయుట.<br>• పేజి 259 క్యు.ఆర్.కోడ్ ద్వారా బంగ్లాదేశ్ యుద్ధానికి సంబంధించిన సమాచారం సేకరణ<br>• పేజి 261 క్యు.ఆర్.కోడ్ ద్వారా అత్యవసర స్థితి సమగ్ర విషయ సేకరణ చేయుట. | • ఆర్టికల్ 370 రద్దు నాడు – నేడు జమ్ముకాశ్మీర్ పూర్తిగా భారత్‌లో విలీనమైన విధానాన్ని ఎక్స్‌ప్లోర్ చేయుట. |

# A.P. Government 2020-2021 y•]¦¿ $<‘« ¿|D²[¿
# 10th Class Social Studies

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం 11, 12 | **19. రాజకీయ ధోరణుల ఆవిర్భావం 1977–200**<br>• అత్యవసరస్థితి ముగింపు 1977 ఎన్నికల గూర్చి తెలుసుకుంటారు.<br>• వివిధ రాష్ట్రాల్లో (ఆంధ్రప్రదేశ్, అసోం, పంజాబ్)లలో జరిగిన రాజకీయ పరిణామాలు అవగాహన చేసుకుంటారు.<br>• రాజీవ్‌గాంధీ గారి సంస్కరణలు సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటు గురించి తెలుసుకుంటారు.<br>• పశ్చిమ బెంగాల్‌లోని భూ సంస్కరణలు, సరళీకృత ఆర్థిక విధానాలను అర్థంచేసుకుంటారు. | Textbook<br><br>N C E R T Text Books<br><br>Pictures<br><br>QR code Videos<br><br>Charts<br><br>Pie & Bar Graphs | • అత్యవసర స్థితి అనంతరం 1977లో జనతా పార్టీ అధికారంలోకి రావడం. మొదటిసారి కాంగ్రెస్‌పార్టీ ఓటమి పాలవడానికి కారణాలను తెలుసుకొనుట.<br>• ఆంధ్రప్రదేశ్‌లో టి.డి.పి. పార్టీ ఆవిర్భావానికి కారణాలు, అసోం ఉద్యమం గూర్చి అచటి ప్రజల రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక కోణాలు, ఆకాంక్షలను అర్థంచేసుకొనుట.<br>• పంజాబ్ స్వయం ప్రతిపత్తి కోరుతూ చేసిన ఉద్యమం, ఆపరేషన్ బ్లూస్టార్‌ల గూర్చి తెలుసుకుంటారు.<br>• రాజీవ్‌గాంధీ రాజకీయ ప్రవేశం, పంజాబ్, అసోంలతో పాటు శ్రీలంకలో శాంతి ప్రక్రియలు కొరకై ఆయన కృషి, ఆర్థికాభివృద్ధికై ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలను తెలుసుకుంటారు.<br>• పశ్చిమ బెంగాల్‌లోని ఆపరేషన్ బర్గా గురించి, ఏక పార్టీ మెజారిటీలేని సందర్భాలలో ఏర్పాటు అయిన సంకీర్ణ | • పేజి 264 లోని కాలక్రమ పట్టికను అర్థంచేసుకొనుట.<br>• పేజి 266 లోని బాక్స్ ఐటెమ్స్‌ని చదివి ప్రత్యక్ష రాజకీయ పార్టీలు 257 పేజిని చదివి ఆర్టికల్ 356 గూర్చి తెలుసుకొనుట<br>• పేజి 272 లోని కృత్యాన్ని చేస్తారు.<br>• పేజి 273 లోని ప్రశ్నలకు జవాబులు రాయుట.<br>• పేజి 277లోని ప్రశ్నలు మరియు క్రింది టేబుల్ కృత్యం చేయుట. | • వివిధ రాష్ట్రాలలో ప్రాంతీయపార్టీల ఆవిర్భావాలు ఎందుకు జరిగాయో ఇంటర్నెట్ సహాయంతో శోధిస్తారు.<br>• క్యు.ఆర్.కోడ్ 279 పేజి లోని వీడియో ద్వారా 1990 ల నాటి ఆర్థిక పరిస్థితులను అంచనా |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం:14, 15 | **20. ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం, భారతదేశం**<br>• ఐక్యరాజ్యసమితి స్థాపన లక్ష్యాలు, కృషి గురించి తెలుసుకుంటారు.<br>• సైనిక ఒప్పందాలు, ఆయుధ అంతరిక్ష పోటీలు గూర్చి తెలుసుకుంటారు.<br>• భారతదేశం, ఇరుగు పొరుగు దేశాలతో సంబంధాలను గూర్చి తెలుసుకుంటారు.<br>• అలీనోద్యమం గూర్చి తెలుసుకుంటారు. | Textbook<br>NCERT Text Books<br>Pictures<br>QR code Videos<br>PPTs<br>Pie & Bar Graphs | • రెండవ ప్రపంచ యుద్ధానంతరం శాంతి స్థాపనకై ఐక్యరాజ్యసమితి ఏర్పడిందని, దాని లక్ష్యాలు శాశ్వత శాంతి, మానవ అభివృద్ధి యుద్ధ నివారణలను యు.ఎన్.ఒ. అంగాలు, వాటి విధుల గూర్చి తెలుసుకుంటారు.<br>• యు.ఎస్.ఎ., యు.ఎస్.ఎస్.ఆర్.ల మధ్య ప్రచ్ఛన్నయుద్ధం గూర్చి తెలుసుకుంటారు. ప్రచ్ఛన్న యుద్ధంలో భాగంగానే ఆయుధ, అంతరిక్షపోటీ ఏర్పడ్డాయని తెలుసుకుంటారు.<br>• భారతదేశానికి చైనాతోనూ, భారత్ పాకిస్తాన్ సంబంధాలు, భారత్ బంగ్లాదేశ్, భారత్ శ్రీలంకల సంబంధాలను అవగాహన చేసుకుంటారు.<br>• 1950 వ దశకంలో నూతనంగా స్వాతంత్ర్యం సాధించిన ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక సహకారానికై ఏర్పడ్డ అలీనోద్యమం ఎన్.ఎ.ఎమ్. గూర్చి, దాని ఉద్దేశాలు, సాధించిన విజయాలు చర్చించుట | • పేజి 284 లో గ్రాఫ్‌ని అర్థం చేసుకొనుట.<br>• పేజి 286లోని మ్యాప్ రీడింగ్<br>• పేజి 287లో క్యు.ఆర్.కోడ్ ద్వారా ప్రచ్ఛన్న యుద్ధంపై అవగాహన పెంచుకొనుట.<br>• పేజి 294 లోని కృత్యంను చేయుట. పేజి 295 నుండి 297 లలోని దీక్షా వీడియోల ద్వారా బంగ్లాదేశ్, శ్రీలంకతో భారత్ సంబంధాల విశ్లేషణ.<br>• పేజి 289లో ప్రశ్నలకు జవాబులు రాయుట. | • భారత్ – చైనా భారత్ – పాకిస్తాన్‌ల ప్రస్తుత సంబంధాలను ఇంటర్నెట్ సహాయంతో అన్వేషించుట. |

# A.P. Government 2020-2021 y•]¡¿ $<'« ¿|D²[¿
# 10th Class Social Studies

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం:15,16 | **21. సమకాలీన సామాజిక ఉద్యమాలు**<br>• 20వ శతాబ్దం నుండి జరిగిన కొన్ని సామాజిక ఉద్యమాలను గురించి తెలుసుకుంటారు.<br>• అమెరికాలోని పౌరహక్కుల ఉద్యమం.<br>• అణువ్యతిరేక, యుద్ధ వ్యతిరేక ఉద్యమాలు.<br>• యూరప్‌లో గ్రీన్‌పీస్ ఉద్యమం<br>• భోపాల్ గ్యాస్ దుర్ఘటన<br>• నర్మదా బచావో ఆందోళన్<br>• సైలెంట్ వ్యాలీ ఉద్యమం<br>• సారా వ్యతిరేక ఉద్యమం<br>• మైరాపైబీ ఉద్యమం లాంటి సామాజిక, పర్యావరణ ఉద్యమాలు గురించిన వివరాలను తెలుసుకుంటారు. సందర్భానుసారం చర్చిస్తారు. | Textbook<br>Academy Books<br>Youtube Vedios<br>Diksha QR Code Videos<br>Google pictures | • 20వ శతాబ్దంలో ప్రపంచ యుద్ధాలతో పాటు అనేక సామాజిక, పర్యావరయ ఉద్యమాలు జరిగాయనే విషయాన్ని పిక్చర్స్‌ని ఉపయోగించి తెలియ జేయుట.<br>• "నాకొక కల వుంది" అంటూ ప్రఖ్యాత ఉపన్యాసం ఇచ్చి అమెరికాలో నల్ల జాతీయుల హక్కుల గురించి పోరాడిన మార్టిన్ లూథర్ కింగ్ గురించి తెలుసుకుంటారు.<br>• జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిగిన మానవ హక్కుల ఉద్యమ తీరును ప్రశంసిస్తారు. ఇటువంటి ఉద్యమమే యు.ఎస్.ఎస్.ఆర్. లోనో జరిగినదని తెలుసుకుంటారు.<br>• పేజి 300, 302 ల ద్వారా వియత్నాం యుద్ధంలో అమెరికాకి వ్యతిరేకంగానూ, ఆయుధ పోటీలో ప్రధాన దేశాలైన అమెరికా, రష్యాలకు వ్యతిరేకంగా ఒత్తిడి తీవ్రమై SALT, START వంటి ఆయుధ తగ్గింపు ఒప్పందాలు జరిగాయని గ్రహిస్తారు. | • పేజి 299లో క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా ఆనాటి అమెరికా మానవ హక్కుల ఉద్యమం తీరుతెన్నులను గమనిస్తారు.<br>• మార్టిన్ లూథర్‌కింగ్ జూ. గారి పాత్రను, ఆయన ఉపన్యాసంతో ఉత్తేజితులౌతారు.<br>• యు.ఎస్.ఎస్.ఆర్ విచ్ఛిన్నం, యు.ఎస్.ఎస్.ఆర్ లోని చెర్నోబిల్ అణు ప్రమాదంపై వ్యాసం రాయుట. | • క్యు.ఆర్.కోడ్ పేజి ద్వారా యు.ఎస్.ఎస్.ఆర్. మానవ హక్కుల ఉద్యమాన్ని తెలుసుకుంటారు.<br>• పేజి 303 లోని ప్రశ్నలకు జవాబులు అన్వేషించుట. |

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| | | | • అలస్కా సముద్రగర్భంలో అమెరికా చేపట్టిన అణుపరీక్షలకు వ్యతిరేకంగా 1971లో గ్రీన్‌పీస్ ఉద్యమం జరిగిన తీరు, ఈ ఉద్యమ లక్ష్యాలను వివరించు.<br>• అట్లే భారతదేశంలో జరిగిన భోపాల్ గ్యాస్ దుర్ఘటన, నర్మదా బచావో ఆందోళన్, సైలెంట్ వ్యాలీ ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమం మీరాపైబీ ఉద్యమాలను వాటి లక్ష్యాలను, ఫలితాలను గూర్చి చర్చిస్తారు. | • http:// www.greenpeace.org ను చూసి చర్చలు, విమర్శలు చేయుట.<br>• పేజి 304 – 311లలోని క్యు.ఆర్.కోడ్ వీడియోల ద్వారా మరింత సమాచారాన్ని గ్రహించుట. | • http:// www.cseindia.org ను చూసి పర్యావరణ సమస్యల గురించి మరింత సమాచార సేకరణ. |

# A.P. Government 2020-2021 y•]|¿ $<'« ¿|D²L¿
# 10th Class Social Studies

విషయం : సాంఘికశాస్త్రం

| వారం | పాఠం పేరు – అభ్యసన ఫలితాలు | వనరులు | తరగతి గదిలో చేయవలసిన కృత్యాలు | ఇంటివద్ద చేయదగిన కృత్యాలు | ఐచ్ఛికంగా చేయదగిన కృత్యాలు |
|---|---|---|---|---|---|
| వారం:16 | **22. పౌరులు, ప్రభుత్వాలు**<br>• సమాచారం అనే భావనకి నిర్వచనం తెలుసుకుంటారు.<br>• సమాచార హక్కు చట్టం వలన కలిగే ప్రయోజనాలను తెలుసుకుంటారు.<br>• సమాచార హక్కు చట్టం ద్వారా ఏ ఏ అంశాలను తెలుసుకోవచ్చునో అవగాహన చేసుకుంటారు.<br>• లోక్ అదాలత్ అంటే ఏమిటి దానిని ఎవరు ఆశ్రయించవచ్చునో తెలుసుకుంటారు.<br>• న్యాయసేవా ప్రాధికార సంస్థ ఏర్పాటు, దాని ఉద్దేశ్యాలను తెలుసుకొంటారు.<br>• లోక్ అదాలత్‌ల కలిగే ప్రయోజనాలని తెలుసుకుంటారు. వివరిస్తారు. | Textbook<br>Diksha QR Code Videos<br>సమాచార హక్కు చట్టం ప్రతులు<br>Charts<br>Pictures | • శ్వేత అనే పాత్ర ద్వారా సమాచార చట్టం గురించి పరిచయం చేయుట.<br>• పేజి 314 లోని క్యు.ఆర్.కోడ్ వీడియో ద్వారా సమాచారం అంటే ఏమిటో వివరించుట.<br>• పేజి 318 లోని అంశం ద్వారా ఏ ఏ సమాచారాన్ని వెల్లడించాలి, ఏ ఏ అంశాలకు మినహాయింపులు ఉన్నాయో స్పష్టపరుచుట.<br>• న్యాయ ప్రాధికారిక సంస్థలను ఎందుకు ఏర్పాటు చేశారో క్యు.ఆర్.కోడ్ పేజి 320 ద్వారా తెలియజేయుట.<br>• గ్రామాలలోని రచ్చబండ తగాదాలు పరిష్కారం, లోక్ అదాలత్‌ల తీర్పుల గురించి చర్చిస్తారు. లోక్అదాలత్‌ల వలన కలిగే ప్రయోజనాలని అవగాహన చేసుకొనుట.<br>• న్యాయసేవల సంస్థ ద్వారా ఎవరు ప్రయోజనం పొందుతారో తెలుసుకొంటారు. దానిని అవసరమైన సందర్భంలో వినియోగిస్తారు. | • పేజి 316 లోని ఇంటెక్స్ట్ ప్రశ్నలకు సొంత మాటలలో వ్యక్తపరుస్తారు.<br>• పేజి 317 లోని బాక్స్ ఐటెమ్ ద్వారా సమాచార హక్కు చట్టం 2005 వెల్లడి చెయ్యాల్సిన అంశాలను తెలుసుకుంటారు.<br>• సమాచార హక్కు చట్టంను ఎలా వినియోగించుకోవాలో చెప్పగలుగుతారు. న్యాయ ప్రాధికారిక సంస్థలకు సంబంధించిన పేజి 320 లో ఇంటెక్స్ట్ ప్రశ్నలకు జవాబులు తెలియజేయుట రాయగల్గుట.<br>• పేజి 323 లోని క్యు. ఆర్.కోడ్ వీడియో ద్వారా లోక్ అదాలత్ వల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకొనుట అవగాహన పెంచుకొనుట. | |

# యూనిట్ - 1

# భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు

**1. లారేసియా అనగానేమి? (AS1)**

1. ప్రపంచ భూ భాగమంతా రెండు ప్రధాన భూ ఖండాల నుండి ఏర్పడింది. అవి అంగారా మరియు గోండ్వానా. అంగారా భూమికే మరొక పేరు లారేసియా.
2. ఉత్తరార్ధ గోళంలోని ఉత్తర అమెరికా, యూరప్, ఆసియా లారేసియా భూఖండంలో భాగాలు.




**2. గోండ్వానా భూమి అనగానేమి? (AS1)**

జ. 1. ప్రపంచ భూ భాగమంతా రెండు ప్రధాన భూ ఖండాల నుండి ఏర్పడింది. అవి అంగారా మరియు గోండ్వానా భూమి.

2. గోండ్వానా భూమిలో ప్రస్తుత దక్షిణ అమెరికా, ఆఫ్రికా, మడగాస్కర్, భారత ద్వీపకల్పం, ఆస్ట్రేలియా మరియు అంటార్కిటికా భాగాలుగా ఉన్నాయి.

**3. ఏ రేఖాంశము భారత ప్రామాణిక రేఖాంశముగా తీసుకోబడినది. (AS1)**

జ. 82°30' తూర్పు రేఖాంశము.

**4. భారత కాలమానానికి, గ్రీనిచ్ కాలమానానికి వ్యత్యాసం ఎంత? (AS1)**

జ. భారత కాలమానానికి, గ్రీనిచ్ కాలమానానికి వ్యత్యాసం +5½ గంటలు.




కర్కట రేఖ మరియు
*82°30'తూర్పు రేఖాంశము*

**5. GMT ను విస్తరించుము. (AS1)**

జ. గ్రీన్ విచ్ మీన్ టైమ్ / గ్రీన్ విచ్ ప్రామాణిక కాలము (Greenwich Mean Time).

**6. IST ను విస్తరించుము? (AS1)**

జ. భారత ప్రామాణిక కాలము (Indian Standard Time).

**7. భారతదేశ ఉనికిని పేర్కొనుము? (AS1)**

జ. భారతదేశం 8°4' మరియు 32°6' ఉత్తర అక్షాంశాల మధ్య, 68°7' మరియు 97°25' తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది.




భారతదేశ ఉనికి

**8. భారత్ లో ఏ రాష్ట్రాల గుండా 82 ½° తూర్పు రేఖాంశము వెళ్ళుచున్నది. (AS1)**

జ. ఐదు రాష్ట్రాల గుండా వెళ్ళు చున్నది. అవి. వరుసగా

1. ఉత్తర ప్రదేశ్, 2. మధ్య ప్రదేశ్, 3. చత్తీస్ ఘర్, 4. ఒడిసా, 5. ఆంధ్ర ప్రదేశ్.

**9. భారతదేశంలో ఏఏ రాష్ట్రాల గుండా కర్కట రేఖ పోవుచున్నది? (AS1)**

జ. భారత దేశంలో ఎనిమిది రాష్ట్రాల గుండా కర్కట రేఖ పోవుచున్నది. అవి వరుసగా 1. గుజరాత్, 2. రాజస్థాన్, 3. మధ్య ప్రదేశ్, 4. చత్తీస్ ఘర్, 5. జార్ఖండ్, 6. పశ్చిమ బెంగాల్, 7. త్రిపుర, 8. మిజోరాం.

**10. భారత, శ్రీలంకలను వేరు చేయు జలసంధి ఏది? (AS1)**

జ. భారత, శ్రీలంకలను వేరు చేయు జలసంధి : పాక్ జలసంధి




పాక్ జలసంధి

**11. భారతదేశాన్ని ఎన్ని భౌగోళిక స్వరూపాలుగా విభజించవచ్చు? (AS1)**

జ. భారత దేశ భూభాగాన్ని ఆరు భూస్వరూపాలుగా విభజించవచ్చు. అవి వరుసగా 1. హిమాలయాలు, 2. గంగా సింధూ మైదానం, 3. ద్వీపకల్ప పీఠభూమి, 4. తీర మైదానాలు, 5. ఎడారి ప్రాంతం, 6. దీవుల సముదాయం.

**12. హిమాలయాలలోని సమాంతర శ్రేణులేవి? (AS1)**

జ. హిమాలయాలలో మూడు సమాంతర శ్రేణులు కలవు. అవి

1. హిమాద్రి (ఉన్నత హిమాలయాలు)
2. హిమాచల్ (నిమ్న హిమాలయాలు)
3. శివాలిక్ (బాహ్య హిమాలయాలు)

**13. భారతదేశంలో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి? (AS1)**

జ. అండమాన్, నికోబార్ దీవులలో నార్కొండం, బారెన్ దీవులు.

**14. కోరల్ (ప్రవాళ భిత్తికలు) అనగానేమి? (AS1)**

జ. 1. కోరల్ అనగా పగడం. పగడపు సముద్ర జీవులు కాల్షియం కార్బనేట్ ను గ్రహించి తమ కర్పరాలను తయారు చేసుకుంటాయి. ఇవి మరణించిన తరువాత ఒక చోటుకు కొట్టుకు వచ్చి దిబ్బలా ఏర్పడతాయి.

2. వీటినే పగడపు దీవులు లేదా ప్రవాళ భిత్తికలు అంటారు. ఉదా: లక్షదీవులు.

**15. జీవనదులు అనగానేమి? (AS1)**

జ. సంవత్సరమంతా నీటితో ప్రవహించే నదులను జీవనదులు అంటారు. ఉదా: సింధూ నది, గంగా నది మరియు బ్రహ్మపుత్రా నది.




భారతదేశం తూర్పు-పడమర, ఉత్తర దక్షిణముల మధ్య విస్తరణ

**16. దక్షిణ భారతదేశంలోని ఎత్తైన శిఖరం ఏది? (AS1)**

జ. 1. అనైముడి శిఖరం దక్షిణ భారతదేశంలో ఎత్తైన శిఖరం.

2. ఇది అన్నామలై కొండలలో ఉంది. దీని ఎత్తు 2695 మీటర్లు.

**17. సింధూ నదికి గల ఉపనదులేవి? (AS1)**

జ. సింధూ నదికి ఐదు ఉపనదులు కలవు. అవి వరుసగా 1. జీలం, 2. చీనాబ్, 3. రావి, 4. బియాస్, 5. సట్లెజ్.



సింధూనది ఉపనదులు

**18. డూన్ అనగానేమి? ఉదాహరణ ఇమ్ము. (AS1)**

జ. నిమ్న హిమాలయాలకు, శివాలిక్ శ్రేణికి మధ్య గల సన్నని సమతల దైర్ఘ్య లోయలను డూన్ అంటారు. ఉదా. డెహ్రాడూన్, కోట్లీడూన్, పాట్లీ డూన్.




**19. తీర ప్రాంతాలు అనగానేమి? (AS1)**

జ. సముద్ర తీరానికి, అంతస్థలీయంగా ఉన్న ఎత్తైన ప్రదేశానికీ మధ్య గల విశాలమైన సమతల మైదానము.

**20. వర్షచ్ఛాయా ప్రాంతం అనగానేమి? (AS1)**

జ. ఎత్తైన పర్వతాలు అడ్డగించడం వల్ల పవనాలు చొరబడలేని పర్వతాల వెనుక ప్రాంతం.


డూన్

**21. హిమానీనదములు అనగానేమి? (AS1)**

జ. భూభాగంపై నెమ్మదిగా జరుగు పెద్ద మంచు నది.

**22.'బాబర్' అనగానేమి? (AS1)**

జ. శివాలిక్ పర్వత పాదభాగంలో నిక్షిప్తం చేయబడిన గులకరాళ్ళతో కూడిన ప్రాంతం.

**23. 'టెరాయి' అనగానేమి? (AS1)**

జ. బాబర్ ప్రాంతం క్రింద చిన్న నదుల వల్ల ఏర్పడిన చిత్తడి నేలలు.

**24. భారతదేశంలో మూడు సముద్రాలచే ఆవరించబడిన ప్రాంతం ఏది? (AS1)**

జ. 1. తమిళనాడులోని కన్యాకుమారి మూడు సముద్రాలచే ఆవరించబడి ఉంది.

2. అవి అరేబియా సముద్రం, హిందూ మహా సముద్రం, బంగాళాఖాతం.




**25. డెల్టా అనగానేమి'? (AS1)**

జ. నదులు సముద్రంలో కలిసే ముందు తమతో తీసుకురాబడిన సారవంతమైన మృత్తికలను నిక్షిప్తం చేస్తాయి. ఇది గ్రీకు అక్షరం డెల్టా ($\Delta$) ఆకారంలో ఉంటుంది. కావున దీనిని డెల్టా అని అంటారు.

**26. హిమాలయాలలోని వేసవి విడుదులు ఏవి. (AS1)**

జ. కులు, కాంగ్రా, సిమ్లా, ముస్సోరీ, నైనిటాల్,రాణీఖేట్ హిమాలయాలలోని ప్రఖ్యాత వేసవి విడుదులు

**27. భారత ఉపఖండంలోని దేశాలేవి? (AS1)**

జ. భారతదేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్, శ్రీలంక మరియు మాల్దీవులు.

**28. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉనికిని తెలుపుము. (AS5)**

జ. ఆంధ్ర ప్రదేశ్ 12° నుండి 22° ఉత్తర అక్షాంశముల మధ్య, 77° నుండి 84° తూర్పు రేఖాంశముల మధ్య విస్తరించి ఉంది.

**29. ఆంధ్ర ప్రదేశ్ తీర రేఖ పొడవు ఎంత? (AS1)**

జ. ఆంధ్ర ప్రదేశ్ తీర రేఖ పొడవు 972 కి.మీ.

**30. భారత్, బంగ్లాదేశ్ దేశాల మధ్య సరిహద్దు పొడవు ఎంత? (AS1)**

జ. 4906 K.M.

**31. హిమాలయాలు విస్తరించని రాష్ట్రం ఏది? (AS1)**

మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, సిక్కిం, హర్యానా, పంజాబ్, ఉత్తరాంచల్.

జ. హిమాలయాలు విస్తరించని రాష్ట్రాలు: మధ్య ప్రదేశ్, హర్యానా.



ఆంధ్ర ప్రదేశ్ ఉనికి

**32. పూర్వాంచల్ పర్వతాల గురించి వ్రాయుము. (AS1)**

జ. అరుణాచల్ ప్రదేశ్ లో దిహాంగ్ లోయ తర్వాత హిమాలయాలు జడపిన్ను వంపు తీసుకుని దక్షిణానికి తిరిగి ఈశాన్య రాష్ట్రాలన్నింటిలో విస్తరించి భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్నాయి. ఈ పర్వతాలను 'పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

# 2 మార్కుల ప్రశ్నలు




**1. భారతదేశ ఉనికిని తెల్పండి. (AS 1)**

1. భారతదేశం ఆసియా ఖండానికి దక్షిణ భాగాన కలదు.
2. అక్షాంశాల పరంగా ఉత్తరార్ధ గోళంలో కలదు.
3. రేఖాంశాల పరంగా మరియు పూర్వార్ధ గోళంలోనూ ఉంది.
4. భారతదేశం మూడు వైపులా సముద్రంతో ద్వీపకల్పంగా ఉంది.
5. 23½° ఉత్తర అక్షాంశం (కర్కట రేఖ) భారతదేశం మధ్యగా పోతున్నది.

**2. ''భారత ద్వీపకల్పం'' అన్న పదాన్ని తరచుగా ఎందుకు ఉపయోగిస్తాము? (AS1)**




1. భారతదేశానికి తూర్పున బంగాళా ఖాతం, పశ్చిమాన అరేబియా సముద్రం, దక్షిణాన హిందూ మహా సముద్రం కలవు.
2. భారత భూభాగం మూడు వైపులా సముద్రపు నీటితో ఆవరించబడి ఉంది.
3. ఉత్తరాన హిమాలయ భాగం భూభాగంతో కలపబడి ఉంది .
4. ఈ విధంగా మూడు వైపులా నీరు ఉండి, ఒక వైపు భూభాగం ఉన్న భౌగోళిక ప్రదేశాన్ని ద్వీపకల్పం అంటారు.
5. కావున భారతదేశాన్ని“భారత ద్వీపకల్పం” అని తరచుగా పిలుసారు.

**3. 'ఇందిరా పాయింట్' ఎక్కడ కలదు? దీని ప్రత్యేకత ఏమిటి? AS5**




1. 'ఇందిరా పాయింట్' భారతదేశపు దక్షిణపు అంచు.
2. నికోబార్ దీవుల భాగంలోని, గ్రేట్ నికోబార్ దీవిలో దక్షిణపు చివరి ప్రదేశం.
3. ఇంతకు ముందు దీనిని పిగ్మీలియన్ పాయింట్ అని పిలిచేవారు.
4. దీనిని 1985, నవంబరు 25న ప్రధాని ఇందిరా గాంధీ పేరు మీదుగా మార్చారు.
5. ఇది 2004లో సంభవించిన సునామీ వల్ల ముంపునకు గురైంది.

**4. హిమాలయాలు ఏర్పడిన విధానాన్ని వివరించండి. (AS1)**



హిమాలయాలు ఏర్పడిన విధానం

1. 200 మిలియన్ల సం.ల క్రితం గోండ్వానా భాగం ముక్కలుగా విడిపోయింది.
2. భారత ద్వీపకల్ప ఫలకం ఈశాన్య దిశగా పయనించి చాలా పెద్దదైన యురేషియా ఫలకాన్ని ఢీకొంది.
3. ఢీకొన్నప్పుడు కలిగిన తీవ్ర ఒత్తిడివలన లక్షల సంవత్సరాల క్రమంలో ముడతలు పడే ప్రక్రియ వల్ల పర్వతాలు ఏర్పడ్డాయి.
4. ఇప్పుడు మనం చూస్తున్నహిమాలయాలు ఈ ప్రక్రియ వలన ఏర్పడినవే.

**5. హిమాద్రి లేదా ఉన్నత హిమాలయాల గురించి తెలియజేయండి. (AS1)**



హిమాలయాలలోని సమాంతర శ్రేణులు

1. హిమాలయ శ్రేణులలో ఉత్తరాన ఉన్న పర్వత శ్రేణి హిమాద్రి.
2. అవిచ్ఛిన్నమైన ఈ శ్రేణిలో ఎత్తైన శిఖరాలున్నాయి.
3. హిమాద్రి శ్రేణి సగటు ఎత్తు 6100 మీటర్లు.
4. ఈ శ్రేణి మంచుతో కప్పబడి, హిమానీ నదాలకు నిలయంగా ఉంటుంది.

**6. హిమాచల్ శ్రేణి (నిమ్న హిమాలయాలు) గురించి వ్రాయుము. (AS1)**

1. హిమాద్రికి దక్షిణంగా ఉన్న మధ్య పర్వత శ్రేణిని హిమాచల్ అంటారు.
2. ఈ శ్రేణిలో ముఖ్యమైన పిర్ పంజాల్, మహాభారత పర్వత శ్రేణులు కలవు.
3. ప్రసిద్ధ కాశ్మీరు, కులు, కాంగ్రా లోయలు ఈ శ్రేణిలోనే కలవు.
4. సిమ్లా, ముస్సోరి, నైనితాల్, రాణిఖేట్ వంటి వేసవి విడిదులు ఇందులో కలవు.
5. ఈ శ్రేణి సతత హరిత అరణ్యాలకు ప్రఖ్యాతి గాంచినది.

**7. శివాలిక్ శ్రేణుల ప్రధాన లక్షణాలేవి? (AS1)**

1. హిమాలయాలలోని అత్యంత దక్షిణంగా గల శ్రేణిని శివాలిక్ అంటారు.
2. వీటినే బాహ్య హిమాలయాలు అని కూడా అంటారు.
3. ఈ శ్రేణికి వేరు వేరు ప్రాంతాలలో వేరు వేరు పేర్లు కలవు.
4. జమ్ములో జమ్ము కొండలని, అరుణాచల ప్రదేశ్ లో మిష్మికొండలని, అస్సాంలో కచర్ కొండలని పిలుస్తారు.

**8. థార్ ఎడారి గురించి వ్రాయండి. (AS1)**

1. ఆరావళి పర్వతాల వర్షచ్ఛాయా ప్రాంతంలో థార్ ఎడారి ఉంది.
2. ఇక్కడ తక్కువ సాంవత్సరిక వర్షపాతం నమోదవుతుంది.
3. ఈ ప్రాంతం తక్కువ చెట్లతో శుష్క వాతావరణాన్ని కలిగి ఉంటుంది.
4. థార్ ఎడారి ప్రాంతంలో ఉన్న ఒకే ఒక్క నది లూనీనది.

భారతదేశం భౌతిక స్వరూపాలు వీడియో

**9. భారతదేశంలో విశాల ఉత్తర మైదానాలు ఎలా ఏర్పడ్డాయి? (AS1)**

1. మూడు హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్రా నదులు వాటి ఉపనదుల వల్ల విశాల ఉత్తర మైదానాలు ఏర్పడ్డాయి.
2. కోట్ల సంవత్సరాల క్రితం ఇది తక్కువ లోతు ఉండేది.
3. హిమాలయ నదులు తెచ్చిన ఒండ్రు మట్టి వల్ల ఇది క్రమేపీ ఏర్పడింది.
4. ఇది భారత దేశంలో విశాల ఉత్తర మైదానం ఏర్పాటుకు దారితీసింది.




**10. తీర మైదానాల గురించి వ్రాయుము. (AS1)**

1. ద్వీపకల్ప పీఠభూమి పశ్చిమాన అరేబియా మహాసముద్రం వెంట, తూర్పున బంగాళా ఖాతం వెంట సన్నటి తీర ప్రాంత మైదానాలున్నాయి.
2. పడమటి తీర మైదానం రాణ్ ఆఫ్ కచ్ నుండి కన్యాకుమారి వరకూ ఉంది.
3. తూర్పు తీరమైదానం ఒడిషాలోని మహానది నుండి తమిళనాడులోని కావేరి డెల్టా వరకూ విస్తరించి ఉంది.
4. తూర్పు తీర మైదానం కంటే పశ్చిమ తీర మైదానం వెడల్పు తక్కువ.




**11. భారతదేశ దీవుల గురించి వ్రాయండి. (AS1)**

1. భారతదేశంలో రెండు ద్వీప సమూహాలు ఉన్నాయి.
2. బంగాళాఖాతంలోని అండమాన్, నికోబార్ దీవులు మరియు అరేబియా సముద్రంలోని లక్షదీవులు.
3. అండమాన్ నికోబార్ దీవులలో నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.
4. ప్రవాళ భిత్తికల నుండి ఏర్పడిన లక్షదీవుల భౌగోళిక విస్తీర్ణం 32 చ.కి.మీ.

**12. గంగా సింధూ నదీ మైదానంలో జన సాంద్రత ఎక్కువ. కారణాలు తెలుపండి.** AS 1

1. గంగా - సింధూ మైదానంలో సారవంతమైన ఒండలి నేలలు కలవు.
2. ఈ నేలల కారణంగా పంటలు పుష్కలంగా పండుతాయి.
3. మైదాన ప్రాంతంలో ప్రవహించే జీవనదులు ఆహార మరియు వాణిజ్య పంటలకు మేలు చేస్తున్నాయి.
4. మానవుల జీవనానికి అనుకూలమైన అన్ని రకాల పరిస్థితులు ఇక్కడ ఇమిడి ఉన్నాయి.
5. గృహ నిర్మాణం, నేలలు సారవంతంగా ఉండటం, ఉపాధి అవకాశాలు ఎక్కువగా లభించడం వలన ఈ ప్రాంతంలో జనసాంద్రత ఎక్కువ.




**13. "వ్యవసాయ సంపదపై హిమాలయాల ప్రభావం చాలా ఎక్కువగా ఉంది." వ్యాపారం మరియు ఆహార లభ్యత అనే అంశాలను దృష్టిలో ఉంచుకొని దీనిని ఏవిధంగా సమర్థిస్తావు? AS6**

1. హిమలయ నదులు తీసుకువచ్చిన ఒండ్రుమట్టితో విశాలమైన సారవంతమైన నదీ మైదానాలు ఏర్పడ్డాయి.
2. ఈ నేలలలో ఆహార, వాణిజ్య పంటలు, పండ్ల తోటలు విస్తారంగా కలవు.
3. ప్రజలందరికీ ఆహారాన్ని అందిస్తున్నాయి.
4. పండ్లు, కలప, సుగంధద్రవ్యాల ఎగుమతుల ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నాయి.




**14. భారతదేశంలోని కోట్లాది మంది ప్రజలకు ఇక్కడ ప్రవహిస్తున్న నదులు జీవనాధారములైనవి." - వ్యాఖ్యానించుము. AS2**

1. భారతదేశంలో ప్రవహించే నదులు సారవంతమైన డెల్టాలను ఏర్పరచాయి. ఉదా: గంగా-సింధూ, కృష్ణా, గోదావరి డెల్టాలు.
2. ఈ నదుల వలన వివిధ రకాల పంటలకు సాగునీరు లభిస్తుంది.
3. భారతదేశంలో ఈ నదీ తీరాలలోనే వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక స్థలాలు ఉన్నాయి.
4. అంతర నదీ జలమార్గాల ద్వారా రాష్ట్రాల మధ్య సరుకు రవాణా జరుగుతున్నది.
5. వివిధ ప్రదేశాలను, సంస్కృతులను కలపడానికి నదులే ముఖద్వారాలు.






# 4 మార్కుల ప్రశ్నలు

**1. భారతదేశంలో ప్రధాన భౌగోళిక స్వరూపాలను గురించి వివరించండి. (AS1)**

**i. హిమాలయాలు:**

1. హిమాలయా పర్వతాలు భారతదేశానికి ఉత్తర సరిహద్దున 2400 కి.మీ. పొడవున విస్తరించి ఉన్నాయి.
2. ఇందులో 3 సమాంతర శ్రేణులుగా హిమాద్రి, హిమాచల్, శివాలిక్ లు కలవు.

**ii. గంగా - సింధూ మైదానం:**

1. గంగా, సింధూ, బ్రహ్మపుత్రా నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది.
2. సారవంతమైన ఒండ్రుమట్టి మైదానం వ్యవసాయ యోగ్యంగా ఉంది.

**iii. ద్వీపకల్ప పీఠభూమి:**

1. భారతదేశ పీఠభూమికి మూడువైపులా సముద్రాలు ఉన్నాయి. కాబట్టి ద్వీపకల్ప పీఠభూమి అని అంటారు.
2. ద్వీపకల్ప పీఠభూమిని రెండు భాగాలుగా విభజిస్తారు. అవి 1. మాల్వా పీఠభూమి 2. దక్కన్ పీఠభూమి.

**iv. తీరప్రాంత మైదానాలు:**

1. పశ్చిమ కనుమలకు, అరేబియా సముద్రానికి మధ్య పశ్చిమ తీర మైదానం ఉంది.
2. తూర్పు కనుమలకు, బంగాళాఖాతానికి మధ్య తూర్పు తీరమైదానం ఉంది.
3. ఈ రెండు మైదానాలను స్థానికంగా వివిధ పేర్లతో పిలుస్తారు. ఉదా: ఆంధ్రప్రదేశ్ – సర్కారు తీరం, కేరళ – మలబార్ తీరం.

**v. థార్ ఎడారి:**

1. ఆరావళి పర్వతాల వర్షచ్ఛాయా ప్రాంతంలో థార్ఎడారి ఉంది.
2. ఈ ప్రాంతంలో ప్రవహించే ఒకే నది 'లూని' నది.

**vi. దీవులు:**

1. అగ్ని పర్వత ఉద్భూత దీవులైన అండమాన్ నికోబార్ దీవులు బంగాళాఖాతంలో ఉన్నాయి..
2. అరేబియా సముద్రంలో ఉన్న లక్షదీవులు ప్రవాళ భిత్తికల (కోరల్ రీఫ్స్) నుండి ఏర్పడ్డాయి.

**2. భారత పీఠభూమి / దక్కన్ పీఠభూమి గురించి రాయండి. (AS1)**

1. భారత దేశ పీఠభూమి పురాతన స్ఫటికాకార, కఠినమైన అగ్నిశిలలు, రూపాంతర శిలలతో ఏర్పడ్డాయి.
2. ఈ పీఠభూమి తూర్పు వైపుకు కొద్దిగా వాలు కలిగి ఉంది.
3. అగ్ని పర్వత ప్రక్రియల వల్ల ఏర్పడిన నల్లరేగడి నేలలతో ఇది ఏర్పడింది.
4. నర్మదానదికి దక్షిణాన ఉన్న త్రిభుజాకార ప్రాంతమే దక్కన్ పీఠభూమి.
5. సాత్పురా పర్వతాలు దక్కన్ పీఠభూమికి ఉత్తర సరిహద్దుగా ఉన్నాయి.
6. మహదేవ్, కైమూర్, మైకాల్ శ్రేణులు ఈ పీఠభూమి తూర్పు సరిహద్దులు.
7. దక్కన్ పీఠభూమికి పశ్చిమ కనుమలు పశ్చిమ సరిహద్దుగా, తూర్పు కనుమలు తూర్పు సరిహద్దుగా ఉన్నాయి.
8. నీలగిరులు దక్షిణ సరిహద్దుగా ఉన్నాయి.

**3. తూర్పు, పశ్చిమ కనుమలు గురించి వ్రాయుము. (AS1)**

1. తూర్పు కనుమలు మహానది నుండి నీలగిరుల వరకు గల విచ్చిన్న శ్రేణులు.
2. తూర్పు కనుమలలో ఎత్తైన శిఖరం చింతపల్లిలో గల అరోయ కొండ.
3. నల్లమల కొండలు, వెలి కొండలు, పాల కొండలు, మరియు శేషాచలం కొండలు తూర్పు కనుమలలో భాగాలు.
4. పశ్చిమ కనుమలు పడమటి తీరానికి సమాంతరంగా గల అవిచ్చిన్న శ్రేణులు.
5. పశ్చిమ కనుమలు తూర్పు కనుమల కంటే ఎత్తైనవి.
6. గుడలూరు వద్ద పశ్చిమ కనుమలు నీలగిరి పర్వతాలను కలుస్తాయి.
7. పశ్చిమ కనుమలలో పుట్టిన గోదావరి, కృష్ణా నదులు పీఠభూమి గుండా ప్రవహిస్తూ బంగాళాఖాతంలో కలుస్తాయి.
















భారతదేశం భౌతిక స్వరూపాలు ప్రాజెక్టు పని

Abbreviations PART 1
PAPER 1 TELUGU MEDIUM AND ENGLISH MEDIUM

**4. క్రింది పేరాను చదివి హిమాలయాల ప్రభావం భారతదేశ శీతోష్ణస్థితిపై ఉన్నదా? లేదా? వ్యాఖ్యానించండి. AS2**

*"హిమాలయాల వల్ల శీతోష్ణస్థితి అనేక విధాలుగా ప్రభావితం అవుతుంది. ఇవి భారతదేశ ఉత్తర సరిహద్దులో రక్షణ కవచాలుగా ఉండి తీవ్ర చలికాలంలో మధ్య ఆసియా నుండి వచ్చే చల్లటి గాలులను అడ్డుకుంటాయి. వేసవిలో వర్షాలకు, పశ్చిమ కనుమలు దాటిన తరువాత ప్రాంతంలో ఋతుపవన తరహా శీతోష్ణస్థితికి హిమాలయాలే కారణం. అవే లేకపోతే ఉత్తరప్రాంతం పొడిగా ఉండేది. హిమాలయ నదులు కొండల నుంచి కిందకి తెచ్చే ఒండ్రు మట్టి వల్ల మైదాన ప్రాంతాలు చాలా సారవంతంగా మారాయి."* **(లేదా)**

**"హిమాలయాలు ప్రస్తుతం ఉన్న స్థానంలో లేకపోతే భారత ఉపఖండ శీతోష్ణస్థితులలో చాలా మార్పులు ఉండేవి". – ఈ వాక్యాన్ని సమర్థిస్తూ సమాధానాన్ని రాయండి.** (AS2)

1. భారతదేశానికి ఉత్తరాన గల ఉన్న హిమాలయాలు భారత శీతోష్ణస్థితిని ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి.
2. సముద్రాల నుండి వీచే పవనాలను అడ్డుకొని భారతదేశంలో ఋతుపవన శీతోష్ణస్థితికి, వర్షపాతానికి కారణమవుతున్నాయి.
3. మధ్య ఆసియా నుండి వీచే అతి శీతలపవనాలను అడ్డుకుంటున్నాయి.
4. అతి శీతల పవనాలు ఉత్తర మైదానాలలో ప్రవేశిస్తే అక్కడి వాతావరణం జీవనానికి అనుకూలంగా ఉండేది కాదు.
5. జీవనదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్రా నదులకు ఇది జన్మస్థానము.
6. హిమాలయ నదులు లేకుంటే ఉత్తర మైదానాల అభివృద్ధి సాధ్యం కాదు.
7. వ్యవసాయం, పంటలు పండేవి కాదు.
8. హిమాలయాలు ప్రస్తుతం ఉన్న స్థానంలో లేకుంటే భారత ఉపఖండం ఉష్ణ ఎడారిగా మారి ఉండేది.




భారత దేశం భౌగోళిక స్వరూపాలు PPT

**5. భారతీయ వ్యవసాయాన్ని హిమాలయాలు ఎలా ప్రభావితం చేస్తున్నాయి?(AS1)**

1. నైరుతి ఋతుపవనాలను అడ్డగించి వర్షాలు పడేలా చేస్తున్నాయి.
2. ఇక్కడి జీవనదులు వ్యవసాయానికి అవసరమైన నీటిని అందిస్తున్నాయి.
3. హిమాలయ నదుల వల్ల ఏర్పడిన మైదానాలు ఎంతో సారవంతమైనవి.
4. ఇవి భారతదేశ వ్యవసాయ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.
5. హిమాలయ పర్వత వాలులు వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నాయి.
6. పర్వత వాలులలో ప్రముఖంగా పండించే పంట తేయాకు.
7. ఆపిల్, ద్రాక్ష, మల్బరీ వంటి పండ్లు, బాదం, వాల్ నట్ వంటి గింజలు పండును.
8. హిమాలయ నదులపై నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయిన విద్యుచ్ఛక్తి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతుంది.




పర్వత అభిముఖం

**6. భారతదేశంలో మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు – దీనికి కారణాలు ఏమిటి? AS1**

1. పీఠభూమి యొక్క ఉపరితలం ఎగుడు దిగుడుగా ఉంటుంది.
2. మైదానంతో పోలిస్తే పీఠభూమి ప్రాంతం పొడిగా ఉంటుంది.
3. పీఠభూమి ప్రాంతంలో ఉన్న నదులు జీవ నదులు కావు.
4. మైదానంతో పోల్చితే పీఠభూమి నేలలు అంతగా సారవంతమైనవి కావు.
5. పీఠభూమిలో సాగునీరు కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడాలి.
6. ఇక్కడ వ్యవసాయానికి అనుకూలమైన పరిస్థితులు ఉండవు.
7. దీని కారణంగా పంటలు అంతగా పండవు.
8. అందువలన పీఠభూమిలో తరుచుగా కరువులు సంభవిస్తాయి.
9. పై కారణాల వలన భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా, పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు అని చెప్పవచ్చు.



మేఘాలయలోని మాక్ డోక్ డింపెప్ లోయ

**7. తూర్పు, పశ్చిమ తీర మైదానాల మధ్య పోలికలు, తేడాలు ఏమిటి? AS 1**

**పోలికలు :**

1. పశ్చిమ, తూర్పు తీర మైదానాలు ఉత్తరం నుండి దక్షిణానికి విస్తరించాయి.
2. ఈ రెండు మైదానాలు సమృద్ధిగా వర్షపాతాన్ని పొందుతున్నాయి.
3. రెండు తీర మైదానాలు సముద్రానికి మరియు పర్వత శ్రేణుల మధ్య కలవు.
4. తీర మైదానాలు రెండూ కూడా సారవంతమైన నేలను కలిగి ఉన్నాయి.



సిక్కింలోని లోతైన, ఏటవాలు లోయలు

**తేడాలు :**

1. తూర్పు తీర మైదానం నది డెల్టాలు (గోదావరి, కృష్ణా) కలిగి ఉండగా, పశ్చిమ తీర మైదానంలో ఎటువంటి డెల్టాలు లేవు కానీ జలపాతాలు కలవు.
2. పశ్చిమ తీర మైదానము కంటే తూర్పు తీర మైదానం వెడల్పుగా ఉంటుంది.
3. తూర్పు తీర మైదానము కొల్లేరు, చిల్కా, పులికాట్ వంటి సరస్సులను కలిగి ఉండగా, పశ్చిమ తీర మైదానం లాగూన్లు, వెనుక జలాలు కలిగి ఉన్నది.
4. పశ్చిమ తీర మైదానంతో పోల్చినప్పుడు తూర్పు తీర మైదానంలో మెరుగైన నీటి పారుదల సౌకర్యాలు ఉన్నాయి.



హిమాలయల్లోని సోపాన వ్యవసాయం

**8. హిమాలయ ప్రాంత భౌగోళిక పరిస్థితులతో ద్వీపకల్ప పీఠభూమిని పోల్చండి.** (AS1)

| హిమాలయ ప్రాంతం | ద్వీపకల్ప పీఠభూమి ప్రాంతం |
|---|---|
| 1. ఇవి అతి తరుణ ముడుత పర్వతాలు<br>2. సంపీడన బలాల వల్ల ముడతలు పడి ఇవి ఏర్పడ్డాయి.<br>3. దీని వైశాల్యం 5 ల.చ.కి.మీ.<br>4. ఇవి గంగా, బ్రహ్మపుత్రా, సింధూ వంటి జీవనదులకు పుట్టినిల్లు.<br>5. ఎవరెస్ట్, K2, కాంచన గంగ, అన్నపూర్ణ వంటి ఎత్తైన పర్వత శిఖరాలు కలవు.<br>6. హిమాలయాలలో 'U' ఆకారపు లోయలు ఉన్నాయి. | 1. దేశంలో అతి పెద్ద నైసర్గిక స్వరూపం.<br>2. ఈ ప్రాంతం ఒకప్పుడు గోండ్వానా భూమిలో భాగంగా ఉండేది.<br>3. దీని విస్తీర్ణం 16 లక్షల చ.కి.మీ.<br>4. గోదావరి, కృష్ణా వంటి వర్షాధార నదులకు జన్మస్థలము.<br>5. అనైముడి, దొడబెట్ట, ఆరోయ కొండ అను శిఖరాలు కలవు.<br>6. ఈ పీఠభూమి క్రమరహిత త్రిభుజాకారంలో ఉంది. |



హిమాలయల్లో వివిధ ఎత్తులలోని వృక్షజాతులు

**9. గంగా సింధూ మైదానం ద్వీపకల్ప పీఠభూమికి ఏవిధంగా భిన్నమైనది? (AS1)**

జ. క్రింది అంశాలల్లో గంగా సింధూ మైదానం ద్వీపకల్ప పీఠభూమికి భిన్నమైనది.

| గంగా-సింధు మైదానం | ద్వీపకల్ప పీఠభూమి |
|---|---|
| 1. హిమాలయాలకు దక్షిణాన ఉంది.<br>2. తూర్పు నుండి పడమరకు విస్తరించి ఉంది.<br>3. హిమాలయాల నదుల ప్రవాహంతో తెచ్చిన ఒత్తడి నేలల వల్ల ఏర్పడింది<br>4. జీవనదులైన గంగా, సింధూ నదులు, వాటి ఉపనదులతో ఏర్పడినది<br>5. ఇక్కడ సారవంతమైన ఒండ్రు నేలలున్నాయి. | 1. గంగా-సింధూ మైదానానికి దక్షిణాన ఉంది.<br>2. త్రిభుజాకారంగా ఉంది<br>3. పురాతన స్ఫటికాకార శిలలు, కఠిన అగ్ని, రూపాంతర శిలలతో ఏర్పడింది<br>4. ఇక్కడ వర్షాధార నదులైన గోదావరి, కృష్ణా నదులున్నాయి.<br>5. ఇక్కడ నల్లరేగడి భూములు, పెద్ద మొత్తంలో లోహ, అలోహ ఖనిజాలు ఉన్నాయి. |



హిమాలయల్లోని మాక్ డోక్ డింపెప్ లోయ

**10. "శీతోష్ణస్థితులలో వైవిధ్యతలకు భౌగోళికంగా భారతదేశ ఉనికి కారణమవుతోంది." — ఈ వాక్యంతో నీవు ఏకీభవిస్తావా? (AS 2)**

1. అవును నేను వాక్యంతో ఏకీభవిస్తాను.
2. భారతదేశం ఉత్తరార్ధ గోళంలో ఉంది.
3. తూర్పు, పడమర మరియు దక్షిణంగా సముద్రాలు మరియు ఉత్తరంగా హిమాలయాలు కలవు.
4. హిమాలయ పర్వతాల వల్ల భారతదేశ శీతోష్ణస్థితి తీవ్రంగా ప్రభావితమౌతున్నది.
5. సముద్రాల నుండి వచ్చే పవనాలను హిమాలయాలు అడ్డుకొని ఋతుపవన వర్షానికి కారణమవుతున్నాయి.
6. హిందూ మహాసముద్రం వల్లనే ఋతుపవనాలు వీస్తున్నాయి.
7. హిమాలయ పర్వతాలు లేకుంటే భారతదేశంలో ఋతుపవనాల ప్రభావం ఉండేది కాదు.
8. పైవిధంగా భారతదేశం ఉన్న స్థితి శీతోష్ణస్థితులలో ఎన్నో వైవిధ్యతలకు కారణమవుతోంది



# యూనిట్ - 2
# అభివృద్ధి భావనలు

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు

**1. HDI ని విస్తరింపుము. (AS1)** A. మానవాభివృద్ధి సూచిక.

**2. UNDP ని విస్తరింపుము. (AS1)** A. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం.

**3. IMR ని విస్తరింపుము. (AS1)** A. శిశు మరణాల రేటు.

**4. PDS ని విస్తరింపుము. (AS1)** A. ప్రజా పంపిణీ వ్యవస్థ

**5. IBRD ని విస్తరింపుము. (AS1)** A. అంతర్జాతీయ పునఃనిర్మాణ అభివృద్ధి బ్యాంకు

**6. అక్షరాస్యతా శాతాన్ని నిర్వచింపుము? (AS1)**

A. ఏడు సంవత్సరాలు, అంతకు మించిన వయస్సు వారిలోని అక్షరాస్యతను తెలియజేయునది అక్షరాస్యతా శాతం.

**7. నికర హాజరు శాతం అనగానేమి? (AS1)**

A. 6–7 సంవత్సరాల వయస్సు పిల్లల్లో బడికి హాజరవుతున్న పిల్లల శాతం.

**8. శిశు మరణాలరేటు అనగానేమి. (AS1)**

A. సజీవంగా పుట్టిన ప్రతి వెయ్యి మంది పిల్లల్లో ఒక సంవత్సరం పూర్తి అయ్యేసరికి ఎంత మంది చనిపోతున్నారో తెలియచేసే సంఖ్య.

**9. సగటు ఆయుః ప్రమాణం అనగానేమి? (AS1)**

A. జన్మించిన నాటి నుండి ఒక వ్యక్తి సగటు జీవిత కాలాన్ని సూచిస్తుంది.

**10. మానవాభివృద్ధి అనగానేమి? (AS1)**

A. సరాసరి జీవితకాలం, అక్షరాస్యత, తలసరి ఆదాయాలను పరిగణనలోకి తీసుకుని లెక్కించే అభివృద్ధిని మానవాభివృద్ధి అంటారు.

**12. "ప్రజల అభివృద్ధి లక్ష్యాలు వేరువేరుగా ఉంటాయి." ఎందుకు? (AS1)**

1. వ్యక్తుల జీవన పరిస్థితులు వేరు వేరుగా ఉంటాయి.
2. కనుక వారి అభివృద్ధి లక్ష్యాలు కూడా వేరుగానే ఉంటాయి.

**13. క్రింది వాక్యాన్ని సవరించి వ్రాయుము. (AS3)**

**"2013 మానవాభివృద్ధి సూచిక 167 దేశాలకు ర్యాంకులు ఇవ్వగా భారతదేశం 163 వ ర్యాంకులోనూ, నేపాల్ 57 ర్యాంకులోనూ ఉన్నాయి.**

A. 2013 మానవాభివృద్ధి సూచిక 177 దేశాలకు ర్యాంకులు ఇవ్వగా భారతదేశం 136వ ర్యాంకులోనూ, నేపాల్ 157 ర్యాంకులోనూ ఉన్నాయి.

**14. సగటున బడిలో గడిపిన కాలం అనగానేమి? (AS1)**

A. 25 సంవత్సరాలు దాటిన వాళ్ళు సగటున బడిలో గడిపిన సంవత్సరాలు.

**15. విద్య, వైద్య ప్రామాణికాలు ఏమి సూచిస్తాయి? (AS1)**

A. విద్య, వైద్య ప్రామాణికాలు అభివృద్ధిని సూచిస్తాయి.

**16. పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు అనగానేమి? (AS1)**

A. ప్రస్తుతం బడిలో పిల్లలు చేరుతున్న దాన్ని బట్టి బడి ఈడు పిల్లలు బడిలో ఎన్ని సంవత్సరాలు ఉంటారన్న అంచనా.

**17. ప్రజా సదుపాయాలు అనగానేమి? (AS1)**

1. ప్రజా సంక్షేమానికై ప్రభుత్వం కల్పించే వస్తువులు లేదా సేవలను ప్రజా సౌకర్యాలు అంటారు.
2. ఉదాహరణకు విద్యాలయాలు, ఆసుపత్రులు, ఉద్యానవనాలు.

**18. పోలికకు సగటును ఉపయోగించే మూడు ఉదాహరణలను పేర్కొనండి. (AS1)**

1. ఆయుఃప్రమాణము
2. ఉత్పత్తి రేటు
3. తలసరి ఆదాయం
4. శిశు మరణాల రేటు

**19. 2012 ప్రపంచ అభివృద్ధి నివేదిక ఏ ఆదాయ స్థాయి వారిని మధ్య ఆదాయ దేశాలుగా వర్గీకరించింది? (AS4)**

A. 1036 నుండి 12599 డాలర్ల తలసరి ఆదాయం గల దేశాలను మధ్య ఆదాయ దేశాలుగా వర్గీకరించారు.

**20. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మాణాన్ని వ్యతిరేకంగా ఎందుకు ఉద్యమించారు? (AS4)**

1. భద్రత, రక్షణ, జీవనోపాధి మరియు రేడియోధార్మిక ప్రభావం నుండి తీరాన్ని, దేశాన్ని రక్షించుకోవాలనే అంశాలపై వ్యతిరేకించారు.

**21. లింగ వివక్షత రూపుమాపడానికి రెండు నినాదాలు రాయండి.**

A. 1. స్త్రీలను గౌరవించడం మన సాంప్రదాయం, వారిని గౌరవిద్దాం.

2. అవనిలో సగం ఆడవారు – కాపాడుకుందాం.

కూడంకుళం అణు విద్యుత్ కేంద్రం





కూడంకుళం అణు విద్యుత్ కేంద్రానికి వ్యతిరేక నిరసనలు







అభివృద్ధి భావనలు
ప్రాజెక్టు పని PDF

## 2 మార్కుల ప్రశ్నలు

**1. వర్షాధార రైతుల అభివృద్ధి లక్ష్యాలు ఏమిటి? (AS1)**

1. సమయానుకూలంగా మంచి వర్షాలు కురవడం.
2. మంచి పంట దిగుబడి రావడం.
3. తమ పంటకు కనీస మద్దతు ధర లభించడం.
4. మంచి లాభాలను పొందడం.

**2. భూమి ఉన్న కుటుంబంలోని గ్రామీణ మహిళ అభివృద్ధి లక్ష్యాలు ఎలా ఉంటాయి? (AS1)**

1. ఆమె భూమిలో మంచి పంటలు పండడం.
2. ఆమె పిల్లలకు నాణ్యమైన విద్య, ఉద్యోగ అవకాశాలు రావడం.
3. మరింత వ్యవసాయ భూమిని కొనుగోలు చేయడం.
4. పాడి పరిశ్రమ ద్వారా మరింత ఆదాయం పొందడం.

**3. పట్టణ ప్రాంతాలలో నిరుద్యోగ యువత అభివృద్ధి లక్ష్యాలు ఎలా ఉంటాయి? (AS1)**

1. మంచి ఉద్యోగం సంపాదించడం.
2. మెరుగైన జీతాన్ని పొందడం.
3. సొంత ఇంటిని నిర్మించుకోవడం.
4. మంచి ఆదాయంతో సుఖకరమైన జీవనాన్ని అనుభవించడం.

**4. హిమాచల్ ప్రదేశ్ లో మెరుగైన అక్షరాస్యతను సాధించడానికి గల కారణాలేవి?**

1. హిమాచల్ ప్రభుత్వం మరియు ప్రజలు విద్య పట్ల ఎక్కువ ఆసక్తి చూపడం.
2. పాఠశాలలు అదనంగా ఏర్పరచి ఉచిత విద్యను అందించడం.
3. విద్యకోసం తల్లిదండ్రులకు నామమాత్రపు ఖర్చు అయ్యేలా చూడడం.
4. పాఠశాలలో ఉపాధ్యాయులు, తరగతి గదులు, మరుగుదొడ్లు, త్రాగునీరు వంటి సదుపాయాల కల్పించడం.
5. ప్రభుత్వం ప్రతీ విద్యార్థికీ చదువుపై ఎక్కువ మొత్తం ఖర్చు చేయడం.

**5. పట్టణ ప్రాంతంలో ధనిక అబ్బాయి అభివృద్ధి లక్ష్యాలు ఎలా ఉంటాయి? (AS1)**

1. మంచి కారు కొనుగోలు చేయడం.
2. అందమైన అమ్మాయిని వివాహమాడడం.
3. విదేశాలలో స్థిరపడడం.
4. వారాంతపు పార్టీలు జరుపుకోవడం.

**6. తీర ప్రాంతంలో చేపలు పట్టే వ్యక్తి అభివృద్ధి లక్ష్యాలు ఏమై ఉంటాయి? (AS1)**

1. చేపలు ఎక్కువ లభించి ఎక్కువగా డబ్బు సంపాదించడం.
2. తుఫానులు, సునామీల వంటి విపత్తుల నుండి రక్షణ.
3. పడవలు రిపేర్లు కాకుండడం.
4. ప్రభుత్వం ద్వారా సహాయాన్ని పొందడం.

**7. తలసరి ఆదాయం అనగానేమి? (AS1)**

1. మొత్తం జాతీయ ఆదాయాన్ని జనాభాతో భాగించగా వచ్చేది.
2. తలసరి ఆదాయాన్నే సగటు ఆదాయం అని కూడా అంటారు.
3. దేశాల మధ్య అభివృద్ధిని పోల్చడానికి ఇది ఉపయోగపడుతుంది.

**8. భూమిలేని గ్రామీణ కార్మికుల అభివృద్ధి లక్ష్యాలు ఏమై ఉంటాయి? (AS1)**

1. మరిన్ని రోజుల పని, మెరుగైన కూలీ లభించడం.
2. స్థానిక పాఠశాల తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించగలగడం.
3. సామాజిక వివక్షత లేకపోవడం.
4. గ్రామంలో నాయకులు కాగలగడం.

**9. అభివృద్ధికి సగటు ఆదాయం ముఖ్య ప్రామాణికమని ఎందుకంటారు? వివరించండి. (AS1)**

1. ప్రపంచ బ్యాంకు తలసరి ఆదాయం ప్రామాణికంగా దేశాలను తక్కువ లేదా ఎక్కువ ఆదాయ దేశాలుగా విభజిస్తుంది.
2. సగటు ఆదాయం పోల్చడానికి తప్ప ప్రజల మధ్య వాస్తవ ఆదాయ పంపిణీ తెలుపదు
3. అయితే సగటు ఆదాయం ఆ దేశ ప్రజల కొనుగోలు శక్తిని తెలియచేస్తుంది.
4. కావున, సగటు ఆదాయాన్ని అభివృద్ధికి ముఖ్యమైన ప్రామాణికం అనవచ్చు.



అమెరికా కరెన్సీ - డాలర్లు

ధనికులుగానీ, పేదలుగానీ లేని దేశం


మేము కుర్చీలు చేశాం, మే మే ఉపయోగిస్తాం


ఆదాయం


శిశుమరణాల రేటు



అక్షరాస్యతా రేటు

కూడంకులం డాక్యుమెంటరీ వీడియో

**10. మానవాభివృద్ధి నివేదిక అనగానేమి? (AS1)**

1. దేశాలను విద్య, వైద్యం, తలసరి ఆదాయం మొదలగు ప్రామాణికాలతో వర్గీకరిస్తూ తయారు చేసిన నివేదికను మానవాభివృద్ధి నివేదిక అంటారు.
2. మానవాభివృద్ధి నివేదికను ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP) తయారుచేస్తుంది.

**11. ఆడవాళ్లు ఇంటి బయట పని చెయ్యటానికీ, లింగ వివక్షతకూ మధ్య గల సంబంధం ఏమిటి?**

1. ఉద్యోగినులు ఆర్థిక స్వావలంభన, ఆత్మ విశ్వాసం కలిగిఉంటారు.
2. గృహాలలో తీసుకునే నిర్ణయాలలో వీరి భాగస్వామ్యం ఉంటుంది.
3. పిల్లల పుట్టుక, విద్య, ఆరోగ్యం వంటి నిర్ణయాలను ఆడవాళ్ళు తీసుకోగలరు.
4. లింగ వివక్ష లేకుంటే మహిళా సాధికారత సాధ్యమవుతుంది.
5. ఆడవాళ్లు ఇంటి బయట పనిచేస్తే లింగ వివక్షత తగ్గే అవకాశం కలదు.

**12. హిమాచల్ ప్రదేశ్ తలసరి ఆదాయం తక్కువ ఉన్నప్పటికీ పంజాబ్ కంటే మానవాభివృద్ధి సూచికలో ముందుండటం అన్న వాస్తవం నేపథ్యంలో ఆదాయం యొక్క ప్రాముఖ్యత గురించి ఎటువంటి నిర్ధారణలు చేయవచ్చు?AS1**

1. తలసరిఆదాయం మానవాభివృద్ధిని సరిగా ప్రతిబింబించలేదు.
2. ఒక వ్యక్తి సంతోషంగా జీవించడానికి ధనం మాత్రమే చాలదు.
3. హిమాచల్ ప్రదేశ్ తలసరి ఆదాయం పంజాబ్ కంటే తక్కువ.
4. అయినా హిమాచల్ ప్రదేశ్ మానవాభివృద్ధి మెరుగ్గా ఉంది.
5. అక్షరాస్యత, ఆరోగ్య సదుపాయాలు, హాజరు శాతం, శిశు మరణ రేటు విషయంలో హిమాచల్ ప్రదేశ్ మెరుగైన స్థానంలో ఉంది.

**13. "అవ్యవస్థీకృత రంగంలో మహిళలు వేతనాల విషయంలో వివక్షతను ఎదుర్కొంటున్నారు" వ్యాఖ్యానించండి. (AS2)**

1. పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాలలోనూ సమానంగా పనిచేయగలశక్తి కలిగి ఉన్నారు.
2. కానీ కొన్ని పనులలో స్త్రీలకు, పురుషులతో సమానంగా వేతనాలు చెల్లించడం లేదు. ఉదా: వ్యవసాయ మరియు భవన నిర్మాణ పనులు.
3. మహిళలు వేతనాల చెల్లింపు విషయంలో వివక్షతకు గురవుచున్నారు.
4. ఇది మంచి పద్ధతి కాదు. దీనిని ఖండించాల్సిన అవసరం కలదు.

**14. ప్రభుత్వానికి, అణు విద్యుత్ కేంద్ర ప్రాంతాలలో నివసించే ప్రజలకు మధ్యగల వివాదాలేవి? AS4**

1. భారత ప్రభుత్వం తమిళనాడులోని కుడంకుళంలో అణు విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.
2. పెరుగుతున్న జనాభాకు విద్యుత్ అవసరాలను తీర్చడం దీని లక్ష్యం.
3. కుడంకుళం ప్రజలు వారి భద్రత, రక్షణ, జీవనోపాదుల పరిరక్షణ కోసం ఉద్యమించారు.
4. తీర ప్రాంత పరిరక్షణ, రేడియోధార్మికత, వినాశకర ప్రమాదం నుండి రక్షణ కొరకు కుడంకుళం అణు విద్యుత్ కేంద్ర స్థాపనకు వ్యతిరేకంగా నిరసన ఉద్యమాలు చెలరేగాయి

**15. తలసరి ఆదాయ ప్రామాణికాన్ని ఉపయోగించి ప్రపంచ దేశాలను ఏవిధంగా వర్గీకరిస్తావు? (AS4)**

జ. దేశాలను వర్గీకరించడానికి ప్రపంచ బ్యాంకు తన ప్రపంచ అభివృద్ధి నివేదికలో తలసరి ఆదాయం ప్రామాణికాన్ని ఉపయోగించింది. దీని ప్రకారం ప్రపంచ దేశాలను మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి

1. **అధిక ఆదాయ దేశాలు:** 12,600 డాలర్లకంటే ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలు.
2. **అభివృద్ధి చెందుతున్న దేశాలు:** తలసరి ఆదాయం 1,035 నుండి 12,600 డాలర్లకు మధ్యన ఉన్న దేశాలు
3. **తక్కువ ఆదాయ దేశాలు:** తలసరి ఆదాయం 1,035 డాలర్ల కంటే తక్కువ ఉన్న దేశాలు.



ప్రజా సదుపాయాలు



విద్య, ఆరోగ్య సూచికలు



మానవాభివృద్ధి సూచిక

IMPORTANT QUESTIONS PDF 1

PRINCIPLES OF VALUATION JUNE 2016

# 4 మార్కుల ప్రశ్నలు

**1. వివిధ దేశాలను వర్గీకరించటంలో ప్రపంచ బ్యాంకు ఉపయోగించే ప్రామాణికాలు ఏమిటి? పై ప్రామాణికాలలో ఏమైనా పరిమితులు ఉంటే వాటిని పేర్కొనండి. AS1**

1. దేశాలను వర్గీకరించటంలో ప్రపంచ బ్యాంకు ఉపయోగించిన ముఖ్యమైన ప్రామాణికం తలసరి ఆదాయం.
2. కానీ తలసరి ఆదాయం ప్రజల మధ్య గల ఆదాయ అంతరాలను, వాస్తవ అభివృద్ధిని తెలియజేయదు.
3. మానవాభివృద్ధి సూచికను మంచి ప్రమాణంగా పరిగణించవచ్చు.
4. ఇది తలసరి ఆదాయంతో పాటు అనేక అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటుంది.
5. అవి శిశు మరణాల రేటు, అక్షరాస్యతా శాతం, నికర హాజరు శాతం, ఆయుః ప్రమాణం, విద్య, ఆరోగ్య సదుపాయాలు, ఉపాధిరేటు, ప్రజల కొనుగోలు శక్తి మొదలైనవి.
6. పైన పేర్కొన్న అంశాలన్నీ ప్రపంచ బ్యాంకు ఉపయోగించే ప్రామాణికాలకు పరిమితులే. మానవాభివృద్ధి సూచికే సరైన వర్గీకరణ సూచిక.



సగటు ఆయుః ప్రమాణం

**2. విద్యాహక్కు చట్టం 2009 (RTE) యొక్క ప్రాధాన్యత ఏమి? (AS1)**

1. ఈ చట్టం ప్రకారం 6-14 సంవత్సరాలలోపు పిల్లలందరికీ విద్యాహక్కు కల్పించింది.
2. ఇందుకోసం ప్రభుత్వం పాఠశాలలను నెలకొల్పి, ఉచిత నిర్బంధ విద్యను అందించాలి.
3. పాఠశాలలో ప్రవేశ పరీక్షలు, ఫీజులు ఉండరాదు.
4. ప్రైవేటు పాఠశాలలు కూడా 25% విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలి.
5. పాఠశాలల్లో గుణాత్మక విద్యను అందించాలి.
6. పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులను మాత్రమే నియమించాలి.
7. పాఠశాలల్లో తరగతి గదులు, త్రాగునీరు, ఆటస్థలం, మూత్రశాలలు ఏర్పాటుచేయాలి.



విద్యా సౌకర్యాలు

**3. అబ్బాయిలతో పోలిస్తే, అమ్మాయిల చదువుకు తల్లిదండ్రులు తక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఎందువలన? AS4**

1. తరతరాలుగా సమాజంలో బాలికలకు భద్రత లేకపోవడం.
2. ఆడపిల్లల బాధ్యత పెనుభారంగా మారడం.
3. బాల్య వివాహాలకు దారితీయడం.
4. అందువల్ల బాలికావిద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వలేదు.
5. దేశంలోని సంప్రదాయాలు, కట్టుబాట్లు బాలికా విద్యను ప్రోత్సహించలేదు.
6. గ్రామాలలో ఆడపిల్లలకు చిన్న వయసులోనే ఇంటి బాధ్యత అప్పగిస్తారు.
7. బాలురు వంశాభివృద్ధికి తోడ్పడతారని తల్లితండ్రుల నమ్మకం.
8. వివాహ వ్యవస్థను అనుసరించి కొంచెం వయసు రాగానే అమ్మాయిలకు వివాహంచేస్తే భాధ్యత తీరిపోతుందని భావించడం.
7. అయితే ప్రస్తుతం మారుతున్న పరిస్థితులను బట్టి అమ్మాయిల చదువుకు కూడా తల్లి దండ్రుల ప్రాధాన్యతనిస్తున్నారు.


శిశు మరణాల రేటు

**4. అభివృద్ధి చెందిన దేశంగా మారటానికి మీకు గల ఆలోచన ప్రకారం భారతదేశం ఏం చెయ్యాలో, లేదా ఏం సాధించాలో తెలపండి. AS1**

1. జనాభా నియంత్రించాలి.
2. సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి.
3. అవినీతి నిర్మూలించి, పారదర్శక పాలన చేపట్టాలి.
4. ఉద్యోగితను పెంచాలి.
5. ధరల స్థాయిని నియంత్రించాలి.
6. వ్యవసాయం మరియు పరిశ్రమలను అభివృద్ధి చేయాలి.
7. శాస్త్ర, సాంకేతిక రంగాలలో స్వయం సమృద్ధి సాధించాలి.
8. నిర్మాణాత్మక పెట్టుబడులు పెట్టి భవిష్యత్తుకు బాటలు వేయాలి.
9. అవస్థాపన సౌకర్యాలు అభివృద్ధి చేయాలి.



ప్రజా సదుపాయాలు

# యూనిట్ - 3
# ఉత్పత్తి - ఉపాధి

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు



ఆర్థిక కార్యకలాపాలు - మూడు రంగాలు

**1. ఆర్థిక కార్యకలాపాలను వర్గీకరించుము. (AS1)**

జ. అర్థిక కార్యకలాపాలను మూడు విధాలుగా వర్గీకరించవచ్చు. అవి:

1. వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు (వ్యవసాయం).
2. యంత్రాలు, పరికరాలు ఉపయోగించి వస్తూత్పత్తి చేయడం (పరిశ్రమలు).
3. ప్రజలకు అవసరమైన సేవలు అందించే కార్యకలాపాలు (సేవలు).

**2. ప్రాథమిక రంగం అనగానేమి? (AS1)**

జ. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ వృత్తులు, మత్స్య పరిశ్రమ, అడవులు, గనులకు సంబంధించిన పనులను ప్రాథమిక రంగం లేదా వ్యవసాయ రంగం అని అంటారు.


ప్రాథమిక రంగం - వ్యవసాయం

**3. ద్వితీయ రంగం అనగానేమి? (AS1)**

జ. యంత్రాలు, పరికరాలు ఉపయోగించి వస్తువులు ఉత్పత్తి చేయడాన్ని ద్వితీయ రంగం లేదా పారిశ్రామిక రంగం అంటారు.

**4. సేవారంగం అనగానేమి? (AS1)**

జ. వస్తువులను నేరుగా తయారు చేయకుండా వస్తువుల ఉత్పత్తికి మరియు ప్రజలకు అవసరమైన సేవలు అందించే రంగమే సేవారంగం.

**5. సేవలు ఎన్ని రకములు? (AS1)**

జ. సేవలు మూడు రకములు. అవి

1. ప్రజా, సామాజిక, వ్యక్తిగత సేవలు.
2. ఆర్థిక, భీమా, స్థిరాస్తి సేవలు.
3. వ్యాపారం, హోటళ్ళు, రవాణా, ప్రసారాలు.


ప్రాథమిక రంగం - చేపలు పట్టడం

**6. ఆర్థిక, భీమా, స్థిరాస్థి సేవలకు ఉదాహరణలిమ్ము. (AS1)**

జ. బ్యాంకులు, పోస్టాఫీసులు, ఆర్థిక కంపెనీలు, భీమా సంస్థలు, భవన విక్రయ కంపెనీలు మరియు దళారుల సేవలు మొదలైనవి.

**7. ఉపాధి బదిలీ అనగానేమి? (AS1)**

జ. మెరుగైన వేతనం కొరకు ఒక రంగంలో ఉద్యోగం చేస్తున్నవారు వేరొక రంగంలో ఉద్యోగానికి వెళ్ళడాన్ని ఉపాధి బదిలీ అంటారు

**8. మాధ్యమిక వస్తువులు అనగానేమి? (AS1)**

జ. ప్రత్యక్ష వినియోగానికి కాక వస్తువుల తయారీలో ఉపయోగపడే వాటిని మాధ్యమిక వస్తువులు అంటారు.


అంత్య వస్తువులు – ఇడ్లీ, దోశె

**9. అంత్య వస్తువులు అనగానేమి? (AS1)**

జ. వినియోగానికి సిద్ధంగా గల వస్తువులను అంత్య వస్తువులు అంటారు.
ఉదా: పేస్టు, సోపు, ఇడ్లీ, దోశ, పెన్ను, పుస్తకము.

**10. ఆర్థిక సంవత్సరము లేదా విత్త సంవత్సరము అనగానేమి? (AS1)**

జ. ఏప్రిల్ 1 నుండి మార్చి 31 వరకూ గల కాలాన్ని ఆర్థిక (విత్త) సంవత్సరం అంటారు.


స్థూల దేశీయోత్పత్తి

**11. ప్రచ్ఛన్న నిరుద్యోగం అనగానేమి? (AS1)**

1. అందరూ పనిచేస్తున్నట్లు ఉన్నప్పటికీ, ఎవ్వరికీ తమ పూర్తి సామర్థ్యానికి తగినట్లుగా పని ఉండదు. దీనినే ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటారు
2. ఈ రకమైన అల్ప ఉపాధి ఎవరికీ కనపడదు.
3. దీనినే అల్ప ఉపాధి అని కూడా అంటారు.

**12. వ్యవస్థీకృత రంగం అనగానేమి? (AS1)**

జ. ఒక నిర్వచనీయమైన పద్ధతిలో ఉత్పత్తి, ఉపాధి కల్పనలున్న రంగాన్ని వ్యవస్థీకృత రంగం అంటారు. అనగా నిర్దిష్ట పనిగంటలు, వేతనం, స్థిర ఉపాధి గల రంగం.
ఉదా: ప్రభుత్వ రంగం, IT కంపెనీలు.

**13. అవ్యవస్థీకృత రంగం అనగానేమి? (AS1)**

జ. ఒక నిర్వచనీయమైన పద్ధతిలో ఉత్పత్తి, ఉపాధి కల్పనలు లేని రంగం. అనగా నిర్దిష్ట పనిగంటలు, స్థిర వేతనం, ఉద్యోగ భద్రత లేని రంగం.
ఉదా: కుటీర పరిశ్రమలు, చేతి వృత్తులవారు, దినసరి కూలీలు.

# పాఠం – 4
# భారతదేశ శీతోష్ణస్థితి

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు



IPCC సమావేశం

**1. వాతావరణం అనగానేమి? (AS-1)**

జ. ఒక ప్రాంతంలో, ఒక నిర్దిష్ట సమయంలోని వాతావరణ పరిస్థితులను 'వాతావరణం' (వెదర్) అంటారు.

**2. శీతోష్ణస్థితి అనగానేమి? (AS-1)**

1. ఒక విశాల ప్రాంతంలో కొన్ని సంవత్సరాలపాటు కనపరిచే వాతావరణ పరిస్థితులను 'శీతోష్ణస్థితి' (క్లైమేట్) అంటారు.
2. ముప్పై సంవత్సరాల పరిస్థితులను ఆ ప్రాంత శీతోష్ణస్థితి తెలుపుతుంది.

**3. వాతావరణంలోని అంశాలేవి? (AS-1)**

జ. వాతావరణంలో అంశాలు: ఉష్ణోగ్రత, వాతావరణ పీడనం, గాలి వేగం, గాలిలో తేమ, వర్షపాతం.

**4. క్లైమటోగ్రాఫ్ లు అనగానేమి? (AS-1)**

జ. ఒక ప్రాంతంలోని ఉష్ణోగ్రత, వర్షపాత విస్తరణను చూపే గ్రాఫును క్లైమటో గ్రాఫ్ అంటారు.

**5. శీతోష్ణస్థితిని ప్రభావితంచేసే అంశాలేవి? (AS-1)**

జ. శీతోష్ణస్థితిని క్రింది అంశాలు ప్రభావితం చేస్తాయి. అవి. అక్షాంశము, భూమికి–నీటికి గల సంబంధం, భౌగోళిక స్వరూపం, ఉపరితల గాలి ప్రసరణ.



భూమి వేడెక్కడం

**6. భూగోళం వేడెక్కడం అనగానేమి? (AS-4)**

జ. భూ వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్, క్లోరోఫ్లోరో కార్బన్లు, ఇతర కాలుష్యకారక వాయువులు పెరగడం వలన భూగోళ ఉష్ణోగ్రతను క్రమంగా పెరగడాన్ని భూగోళం వేడెక్కడం అంటారు.

**7. హరిత గృహ ప్రభావం అనగానేమి? (AS-1)**

జ. భూమికి చేరుకునే సౌరశక్తి అంతా తిరిగి రోదసీలోకి వికిరణం చెందకుండా వాతావరణం కొంత శక్తిని పట్టి ఉంచడమే 'హరిత గృహ ప్రభావం'.



జెట్ ప్రవాహాలు

**8. AGW ను విస్తరించుము. (AS-1)**

జ. మానవ కారణంగా భూగోళం వేడెక్కడం.
Anthropogenic Global Warming.

**9. IPCC ను విస్తరించుము. (AS-1)**

1. శీతోష్ణస్థితి మార్పులపై ప్రపంచ దేశాల మధ్య అంతర ప్రభుత్వ సంఘం
2. IPCC సమావేశం పోలండ్ లో వార్సా నందు 2013లో జరిగింది.

**10. జెట్ ప్రవాహము (జెట్ స్ట్రీమ్) లు అనగానేమి? (AS-1)**

జ. భూ ఉపరితలంపై సుమారు 12,000 మీటర్ల ఎత్తులో సన్నటి మేఖలలుగా గంటకు 110 నుండి 184 కి.మీ. వేగంతో గాలులు ప్రవహిస్తాయి. వీటిని జెట్ ప్రవాహములు అంటారు .




**11. సూర్యపుటం అనగానేమి? (AS-1)**

1. సూర్యుని నుండి భూమి గ్రహించే సౌరశక్తిని సూర్యపుటం అంటారు.

**12. పశ్చిమ విక్షోభాలు అనగానేమి? (AS-1)**

1. మధ్యధరా సముద్రం నుండి ఉత్తర భారత దేశానికి వచ్చే వచ్చే తుఫానులను, వాయు గుండాలను పశ్చిమ విక్షోభాలు అంటారు.
2. ఇవి రబీ లోని గోధుమ పంటకు అనుకూలం.

**13. హరిత గృహ వాయువులేవి? (AS-1 )**

జ. 1. మీథేన్ 2. కార్బన్ డైఆక్సైడ్.

**14. అటవీ నిర్మూలన లేదా అడవుల నరికివేత అనగానేమి? (AS-1)**

A. 1. పెద్ద ఎత్తున అటవీ ప్రాంతాన్ని నరికివేసి వనాన్ని నిర్మూలించడాన్ని అటవీ నిర్మూలన అంటారు.

**15. వ్యాపార పవనాలు అనగానేమి? (AS-1)**

జ. ఉత్తరార్ధ గోళంలో ఉప అయనరేఖా అధిక పీడనం వల్ల శాశ్వత పవనాలు ఏర్పడతాయి. ఇవి భూమధ్యరేఖ వద్ద ఉండే అల్ప పీడన ప్రాంతం వైపు పశ్చిమంగా పయనిస్తాయి. వీటిని వ్యాపార పవనాలు అంటారు.

భారతదేశ శీతోష్ణస్థితి వీడియో

**16. ఆంధ్ర ప్రదేశ్ లో జనవరి నెల సరాసరి ఉష్ణోగ్రత విస్తరణ ఎంత? (AS-4)**

జ. ఆంధ్రప్రదేశ్ లో జనవరి నెల సరాసరి ఉష్ణోగ్రత విస్తరణ $21^{0}C$ నుండి $26^{0}C$.

# భారత దేశ నదులు, నీటి వనరులు

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు

**1. గంగా నది ఏ రెండు నదుల కలయిక వల్ల ఏర్పడుతుంది? (AS1)**
జ. భగీరథి, అలకనంద రెండు నదుల కలయిక వల్ల ఏర్పడుతుంది.

**2. భగీరథి, అలకనంద నదులు ఎక్కడ కలిసి గంగా నదిగా ఏర్పడుతుంది? (AS1)**
జ. దేవప్రయాగ వద్ద కలిసి గంగానదిగా మారతుంది.

**3. టిబెట్ లో బ్రహ్మపుత్రా నదిని ఏ పేరుతో పిలుస్తారు? (AS1)**
జ. త్సాంగ్ పో.

**4. ద్వీపకల్ప నదులలో పెద్దది ఏది? (AS1)**
జ. గోదావరి.

**5. గోదావరి నది ఏక్కడ జన్మిస్తుంది? (AS1)**
జ. మహారాష్ట్రలోని నాసికా త్రయంబకం.

**6. కృష్ణా నదికి ఉపనదులలో పెద్దది ఏది? (AS1)**
జ. తుంగభద్ర నది.

**7. ఖుద్రేముఖ్ లో లభ్యమయ్యే ఖనిజం ఏది? (AS1)**
జ. ముడి ఇనుము

**8. సొండూరులో లభ్యమయ్యే ఖనిజం ఏది? (AS1)**
జ. మాంగనీసు

**9. తుంగభద్రా ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం తగ్గడానికి కారణాలేవి? (AS1)**
1. ప్రాజెక్టు నందు పూడిక చేరడం. 2. అటవీ నిర్మూలన. 3. గనుల త్రవ్వకం.

**10. భారతదేశ నదీ వ్యవస్థ ఎన్ని భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందెను? (AS1)**
జ. భారతదేశ నదీ జల వ్యవస్థ మూడు భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి : 1. హిమాలయాలు. 2. ద్వీపకల్ప పీఠభూమి. 3. గంగా–సింధూ మైదానము.

**11. హిమాలయ నదులకు ఉదాహరణ ఇమ్ము. (AS1)**
జ. 1. సింధూ నది. 2. గంగా నది. 3. బ్రహ్మపుత్రా నది.

**12. 'భాష్పోత్సేకం' అనగానేమి? (AS1)**
1. మొక్కలు నీటిని నీటిఆవిరి రూపంలో బయటకు పంపించడమే భాష్పోత్సేకం.

**13. నీటి సంరక్షణ పై రెండు నినాదాలు వ్రాయుము. (AS-6)**
1. నీటిని నువ్వు కాపాడితే – అది నిన్ను కాపాడుతుంది.
2. నీటిని సంరక్షించు – భవిష్యత్తుకు భద్రత పెంచు..

**14. 'భూగర్భ జలం' అనగానేమి. (AS1)**
జ. భూ ఉపరితలం క్రిందిభాగంలో లభ్యమయ్యే నీరే 'భూగర్భ జలం'.

**15. 'భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత'. భూగర్భ జలమట్టాలు తగ్గకుండా ఉండటానికి, భూగర్భ జల సంరక్షణకు నీవు సూచించే సూచనలేవి? (AS6)**
1. కాలువలకు బదులుగా పైప్ లైన్లను వినియోగించాలి.
2. డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులు పాటించాలి.
3. ఇంకుడు గుంతలు తవ్వి, భూగర్భ జలమట్టాలు పెరిగేలా చూడాలి.

**16. హిమాలయ నదులకు, ద్వీపకల్ప నదులకు వ్యత్యాసమేమి? (AS-1)**
జ. హిమాలయ నదులు జీవనదులు. ద్వీపకల్ప నదులు వర్షాధారమైనవి.

**17. కరువు అనగానేమి. (AS1)**
జ. ఒక ప్రాంతంలో సామాన్య వర్షపాతంలో 75% కన్నా తక్కువ వర్షపాతం సంభవించే పరిస్థితిని కరువు అంటారు

**18. 'అంతర్వేది / దో ఆబ్ / Doab' అనగానేమి? (AS-1)**
జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్నే 'అంతర్వేది' అంటారు.

**19. హిమాలయ నదులను జీవనదులుగా ఎందుకు పిలుస్తాము? (AS-1)**
A. హిమాలయ నదులు సంవత్సరం పొడవునా ప్రవహిస్తాయి. కనుక వీటిని జీవనదులుగా పిలుస్తాము

**20. వర్షపాతం అనగానేమి? (AS-1)**
A. వాతావరణంలోని నీటి ఆవిరి నీరు, మంచు, పొగమంచు రూపంలో భూమి ఉపరితలాన్ని చేరడాన్ని వర్షపాతం అంటారు.



గంగా నది



గంగా నది



భారతదేశంలోని నదులు



సింధూ నది


గంగా నది


గంగా నది

# పాఠం - 6
# ప్రజలు

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు

**1. ఎన్ని సంవత్సరాలకు ఒకసారి జనగణన నిర్వహిస్తారు? (AS1)**
జ. పది సంవత్సరాలు.

**2. జనగణన సమాచారాన్ని ఎవరు సేకరించి భద్రపరుస్తారు? (AS1)**
జ. రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమీషన్ ఆఫ్ ఇండియా.

**3. భారతదేశంలో మొదటి జనగణన ఎప్పుడు నిర్వహించారు? (AS1)**
జ. 1872.

**4. మొదటి సంపూర్ణ జనగణన ఎప్పుడు నిర్వహించారు? (AS1)**
జ. 1881.

**5. 2011 లెక్కల ప్రకారం భారత జనాభా ఎంత? (AS4) / (AS1)**
జ. 2011 లెక్కల ప్రకారం భారత జనాభా 121 కోట్లు. (1210 మిలియన్లు).

**6. దేశ జనాభాను ఎన్ని వర్గాలుగా విభజిస్తారు? (AS1)**
జ. దేశ జనాభాను ప్రధానంగా మూడు వర్గాలుగా విభజిస్తారు.
1. పిల్లలు - (0-15 సం॥లు)
2. పనిచేసే వయస్సు - (15-59 సం॥లు)
3. వృద్ధులు - (59 సం॥లు కంటే ఎక్కువ)

**7. పనిచేసే వయస్సు గల జనాభా ప్రాముఖ్యత ఏమిటి? (AS6)**
1. 15-59 సం॥ల మధ్య వయసు గల జనాభాను పనిచేసే వయస్సు అంటారు
2. సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది.
3. పిల్లలు, వృద్ధులు వీరిపై ఆధారపడి ఉంటారు.

**8. లింగ నిష్పత్తి అనగానేమి? (AS1)**
1. జనాభాలో ప్రతి వెయ్యి మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియచేసేది లింగ నిష్పత్తి.
2. భారతదేశంలో లింగనిష్పత్తి 2011 జన గణన ప్రకారం 943
3. ఆంధ్ర ప్రదేశ్ లో లింగ నిష్పత్తి – 1000 : 993.

**9. అక్షరాస్యులు అనగా ఎవరు?? (AS1)**
1. ఏడు సంవత్సరాల వయసు పైన ఉండి, ఏ భాషలోనైనా అర్థవంతంగా చదవగలిగి, రాయగలిగితే వారిని అక్షరాస్యులు అంటారు.
2. జనాభాలో ఈ శాతాన్ని అక్షరాస్యతా శాతం అంటారు.

**10. అక్షరాస్యతా శాతం అనగానేమి? (AS1)**
జ. దేశ జనాభాలో ప్రతీ వంద మందిలో ఎంతమంది అక్షరాస్యులు కలరో తెలిపేదే అక్షరాస్యతా శాతం.

**11. జనాభా నిరంతరం మారుతూ ఉంటుంది. ఎందుకు? (AS1)**
జ. జననాలు, మరణాలు, వలసలు అనే మూడు ప్రక్రియల వల్ల జనాభా నిరంతరం మారుతూ ఉంటుంది.

**12. జననాల రేటు, మరణాల రేటు అనగానేమి? (AS1)**
1. ఒక సంవత్సర కాలంలో ప్రతి వెయ్యి మంది జనాభాకు ఎంత మంది సజీవ పిల్లలు పుట్టారో తెలిపేదే జననాల రేటు. 1992 లో భారత జనన రేటు 29.
2. ఒక సంవత్సర కాలంలో ప్రతి వెయ్యి మంది జనాభాకుఎంత మంది మరణించారో తెలిపేదే మరణ రేటు. 1992 లో భారత మరణ రేటు 10.

**13. జన సాంద్రత అనగానేమి? (AS1)**
1. ఒక చదరపు కిలోమీటరు విస్తీర్ణంలో నివసించే జనాభాను జనసాంద్రత అంటారు. 2011 లో భారత జనసాంద్రత 382.

**14. భ్రూణ హత్య అనగానేమి? (AS1)**
జ. శిశువు తల్లి గర్భం నుండి బయటకు రాకుండానే అంతం చేయడాన్ని భ్రూణ హత్య అంటారు.

**15. జనాభా నియంత్రణపై రెండు నినాదాలు వ్రాయుము. (AS6)**
1. చిన్న కుటుంబం - చింతలు లేని కుటుంబం.
2. ఒక్కరు ముద్దు - ఆపై వద్దు.


పిల్లలు – (0–15 సం॥లు)


పనిచేసే వయస్సు – (15–59 సం॥లు)


వృద్ధులు – (59 సం॥లు కంటే ఎక్కువ)





జనసాంద్రత

# పాఠం - 7
# ప్రజలు - నివాస ప్రాంతాలు

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు

**1. నివాస ప్రాంతం అంటే ఏమిటి? (AS1)**

1. ఒక ప్రదేశంలో మన నివాస స్థలాన్ని, మన జీవితాలను ఏర్పరచుకున్న పద్ధతినే నివాస ప్రాంతం అంటారు.
2. ఇది మనం నివసించే, పనిచేసే భౌగోళిక ప్రదేశం.

**2. ఝగ్గీ జోప్డి అనగానేమి? (AS1)**

జ. చట్టబద్ధమైన నివాసాలుగా గుర్తించని గుడిసెలు.

**3. DDA.ను విస్తరించుము (AS1)**

A. ఢిల్లీ డెవలెప్ మెంట్ అథారిటీ.

**4. సేవా కార్యకలాపాలకు ఉదాహరణ ఇమ్ము. (AS1)**

జ. ఆర్థిక, బీమా, స్థిరాస్థి, రవాణా, సమాచార ప్రసారాలు.

**5. మహా నగరాలు అనగానేమి? (AS1)**

జ. కోటి జనాభాకు మించిన నగరాలు. ఉదా: ముంబై, ఢిల్లీ, కోల్ కతా.

**6. మెట్రో పాలిటన్ నగరాలు అనగానేమి? (AS1)**

జ. పది లక్షల కంటే ఎక్కువ, కోటి కంటే తక్కువ జనాభా ఉన్న నగరాలు. ఉదా: చెన్నై, హైదరాబాద్, అహ్మదాబాద్.

**7. పట్టణీకరణ అనగానేమి? (AS1)**

జ. పట్టణ జనాభా పెరగడమే పట్టణీకరణ.

**8. 2011 జన గణన ప్రకారం భారతదేశ అక్షరాస్యత ఎంత? (AS4)**

జ. 74.04%

**9. ఎటువంటి ప్రదేశాలు నివాస ప్రాంతాలుగా మారతాయి? (AS1)**

జ. ప్రదేశము, పరిస్థితి, ఆ ప్రదేశం యొక్క చరిత్ర అనుకూలంగా ఉన్న ప్రదేశాలు నివాస ప్రాంతాలుగా మారతాయి.

**10. ప్రదేశం అనగానేమి?(AS1)**

జ. ప్రదేశం ఒక ప్రాంత లక్షణాలను తెలియజేస్తుంది. మిట్ట పల్లాలు, సముద్ర మట్టం నుండి ఎత్తు, నీటి అంశాలు, నేల రకాలు, భద్రత, ప్రకృతి శక్తుల నుంచి రక్షణ మొ.వి

**11. పరిస్థితి అనగానేమి? (AS1)**

జ. పరిస్థితి ఇతర ప్రదేశాలతో ఉన్న సంబంధాలను తెలియజేస్తుంది.

**12. పరిస్థితి లక్షణాలు ఏవి? (AS1)**

1. రైలు, రోడ్డు మార్గాలు అభివృద్ధి చెంది ఉండటం.
2. పరిశ్రమలు, నిర్మాణాలు నిర్మించబడి ఉండటం.
3. వర్తక వ్యాపారాలు అభివృద్ధి చెంది ఉండటం.



ప్రణాళికా రహిత నివాస ప్రాంతం

Delhi Development Authority



విశాఖపట్నం



ప్రతాప్ ఘడ్ కోట

# యూనిట్ - 8
# ప్రజలు - వలసలు

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు

**1. వలస వెళ్ళిన వారు అనగా ఎవరు? (AS1)**

1. వలస వెళ్ళిన వారు అనగా ఒక వ్యక్తి తన స్వస్థలాన్ని వదిలి ఆరు నెలలు లేదా అంతకు మించి ఎక్కువ కాలం పాటు వేరే ప్రదేశంలో ఉండటం.
2. భారత జనగణన ప్రకారం ప్రతీ నాల్గవ భారతీయుడూ వలస వెళ్ళినవారే.

**2. ఒక వ్యక్తిని వలసవెళ్ళిన వ్యక్తిగా గుర్తించడానికి గల రెండు ప్రామాణికాలేవి?** (AS1)1.

1. "ఒక వ్యక్తి పుట్టిన ప్రదేశం."
2. "ఇంతకు ముందు నివాసం ఉన్న స్థలం."

**3. మహిళలలో వలసకు ప్రధాన కారణం ఏమిటి? (AS1)**

జ. మహిళలలో "వివాహం" వలసకు కారణాలు

**4. 'కోప్' అనగానేమి? (AS1)**

1. మహారాష్ట్రకు వలస వచ్చే చెరకు కూలీల తాత్కాలిక నివాసం.
2. ఇది శంఖు ఆకారపు గుడిసె.

**5. భారతీయులు విదేశాలకు వెళ్ళి పనిచేయడాన్ని ఏ చట్టం పర్యవేక్షిస్తుంది?(AS1)**

జ. వలసల చట్టం, 1983.

**6. ప్రవాసం రావడం / వలస రావడం అనగానేమి? (AS1)**

జ. ఇతర దేశాల నుండి స్థిర నివాసం కోసం రావడం

**7. ప్రవాసం వెళ్ళడం అనగానేమి? (AS1)**

జ. సొంత దేశాన్ని వదిలి ఇతర దేశాలలో స్థిర నివాసం కోసం వెళ్ళడం.

**8. అంతర్గత వలస అనగానేమి (AS1)**

జ. ఒక దేశంలో ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలస వెళ్ళడం

**9. అంతర్జాతీయ వలస అనగానేమి? (AS1)**

1. ఒక దేశం నుండి మరొక దేశానికి వలస వెళ్లడం
2. వలసదారులకు వీసా, పాస్ పోర్టు దీనికి అవసరము.

**10. క్రింది వాక్యాన్ని సవరించి వ్రాయుము. (AS3)**

***"మగవాళ్ళలో వలస వెళ్ళడానికి వివాహం ప్రధాన కారణం కాగా, ఆడవాళ్ళలో ఉపాధి లేదా ఉపాధి కోసం అన్వేషణ ప్రధాన కారణం."***

*జ. ఆడవాళ్ళలో వలస వెళ్ళడానికి వివాహం ప్రధాన కారణం కాగా, మగవాళ్ళలో ఉపాధి లేదా ఉపాధి కోసం అన్వేషణ ప్రధాన కారణం."*

**11. వలస అనగానేమి? (AS1)**

జ. ప్రజలు విద్య, ఉపాధి, వర్తకం నిమిత్తం నూతన ప్రదేశానికి తరలిపోవడం.

**12. సరిహద్దు రేఖ అనగానేమి? (AS1)**

జ. ఒక దేశ పరిధిని నిర్ణయించు రేఖను సరిహద్దు రేఖ అంటారు.

**13. U.A.E. ని విస్తరించుము. (AS-1)**

జ. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ / United Arab Emirates.

**14. భారత అంతర్జాతీయ వలసలను నియంత్రించు చట్టం ఏది? (AS-1)**

జ. భారత వలసల చట్టం, 1983.

**15. రెమిట్టెన్సెస్ అనగానేమి? (AS-1)**

జ. వలస వెళ్ళిన వారు తమ బంధువులకు బ్యాంకులో చేసే డిపాజిట్ ను రెమిట్టెన్సెస్ అంటారు..

PRINCIPLES OF VALUATION MARCH 2016 | PRINCIPLES OF VALUATION MARCH 2017 | PRINCIPLES OF VALUATION MARCH 2019


అమెరికా మెక్సికో సరిహద్దు


ఉత్తర దక్షిణ కొరియాల సరిహద్దు

భారత బంగ్లాదేశ్ దేశాల సరిహద్దు



ఇమిగ్రేషన్


అంతర్జాతీయ సరిహద్దు



పశ్చిమ ఆసియా దేశాలు

# యూనిట్ - 9

# రాంపురం : గ్రామ ఆర్థిక వ్యవస్థ

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు

**1. వ్యవసాయేతర కార్యకలాపమనగానేమి. ఉదాహరణ ఇమ్ము. (AS1)**

జ. పాల ఉత్పత్తి, చిన్న తరహా పరిశ్రమలు మొదలగు వ్యవసాయేతర కార్యకలాపాలకు భూమిని వినియోగించడాన్ని వ్యవసాయేతర కార్యకలాపాలు అంటారు

**2. వ్యవసాయ కార్యకలాపంలో ప్రధానమైన ఉత్పత్తి కారకం ఏది? (AS1)**

జ. భూమి అన్నింటికంటే ప్రధానమైన ఉత్పత్తి కారకం.

**3. భూమిని కొలవడంలో ప్రామాణికమైన కొలమానం ఏది? (AS1)**

1. భూమిని కొలవడంలో ప్రామాణిక కొలమానం హెక్టారు.
2. పదివేల చదరపు మీటర్లు ఒక హెక్టారుకు సమానం.

**4. ఉత్పత్తి కారకాలు ఏవి? (AS1)**

1. భూమి, శ్రమ, మూలధనం, వ్యవస్థాపనను ఉత్పత్తి కారకాలు అంటారు.
2. వీటిని ఉత్పత్తికి తోడ్పడే కారకాలు అంటారు.

**5. మూలధనానికి ఉదాహరణ ఇమ్ము. (AS1)**

జ. యంత్రాలు, యంత్ర పరికరాలు, భవనాలు, ముడి సరుకులు మొ॥వి.

**6. శ్రమ అనగానేమి? (AS1)**

1. ఉత్పత్తిలో అందించే భౌతిక, మానసిక సేవలను శ్రమ అంటారు.
2. ఉదా: ఇంజనీరు, మేనేజరు, అకౌంటెంట్. సూపర్ వైజరు, మెషీన్ ఆపరేటర్, సేల్స్ రిప్రజెంటేటివ్, దినసరి కార్మికులు.

**7. స్థిర పెట్టుబడి అనగానేమి? (AS1)**

జ. వస్తువుల ఉత్పత్తిలో అనేక సంవత్సరాల పాటూ ఉపయోగపడే భవనాలు, యంత్ర పరికరాలను స్థిర పెట్టుబడి లేదా భౌతిక పెట్టుబడి అంటారు.

**8. నిర్వహణా పెట్టుబడి అనగానేమి. (AS1)**

జ. ఉత్పత్తిలో భాగంగా ముడిసరుకులు, ద్రవ్యాన్ని కలిగి ఉండటాన్ని నిర్వహణ పెట్టుబడి అంటారు.

**9. ఆధునిక వ్యవసాయం అనగానేమి? (AS1)**

1. ఉత్పత్తిలో ఆధునిక పద్ధతులు అనుసరించడం.
2. అధిక దిగుబడినిచ్చే విత్తనాలను వినియోగించడం.

**10. MNREGA ను విస్తరింపుము. (AS1)**

జ. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం.

**11. పర్షియన్ వీల్ అనగానేమి? (AS1)**

జ. నీటిని బావుల నుండి తోడటానికి వినియోగించే చక్రం వంటి పరికరం.

**12. HYV ను విస్తరింపుము. (AS-1)**

జ. అధిక దిగుబడినిచ్చే విత్తనాలు / High yielding varieties.

**13. ఒప్పంద కూలీలు అనగా ఎవరు? (AS1)**

జ. ఒక నిర్దిష్ట కాలానికి, నిర్దిష్టమైన వేతనానికి యజమాని దగ్గర పనిచేయడానికి ఒప్పందంచేసుకున్న కార్మికులను ఒప్పంద కార్మికులు అంటారు. వీరు పనిచేయడానికి వెళ్ళే ప్రదేశానికి ప్రయాణ ఖర్చులను యజమాని భరిస్తాడు.

**14. బహుళపంటల సాగు అనగానేమి? (AS1)**

జ. భూమిలో ఒకటి కంటే ఎక్కువ పంటలు సాగు చేయడాన్ని బహుళపంటల సాగు అంటారు.

**15. వ్యవసాయ కార్యకలాపాలు అనగానేమి? (AS1)**

1. వ్యవసాయ భూములలో పంటలు పండించడానికి చేసే శ్రమ.
2. ఉదా: దున్నడం, విత్తడం, కలుపు తీయడం, కోత, పోత, నూర్పిడి మొ॥వి.

**16. వ్యవసాయ మిగులు ఉత్పత్తి అనగానేమి? (AS1)**

జ. స్వీయ అవసరాలు తీరిన తరువాత రైతు వద్ద మిగిలిన పంట ఉత్పత్తులు.

**17. భూసారం తగ్గడానికి కారణాలేవి? (AS1)**

జ. రసాయనాలు, పురుగుమందులను అధికంగా ఇష్టానుసారం వాడటం.



ఉత్పత్తి కారకాలు


స్థిర పెట్టుబడి


నిర్వహణా పెట్టుబడి



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం

# యూనిట్ - 10
# ప్రపంచీకరణ

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు

**1. విదేశీ వాణిజ్యం అనగానేమి? (AS1)**

1. వివిధ దేశాల మధ్య వాణిజ్య కార్యకలాపాల నిర్వహణను విదేశీ వాణిజ్యం అంటారు.

**2. ప్రపంచీకరణ అనగానేమి? (AS1)**

1. దేశాలను సమైక్య పరిచే వేగవంతమైన ప్రక్రియే ప్రపంచీకరణ.
2. 20వ శతాబ్దం చివరిలో జరిగిన ముఖ్య పరిణామాలలో ప్రపంచీకరణ ఒకటి.

**3. అరబ్ వసంతం అనగానేమి? (AS1)**

1. ట్యునీషియా, ఈజిప్టు వంటి దేశాలలో తమ నియంతలను తొలగించడానికి విప్లవాలు చోటు చేసుకున్నాయి.
2. ప్రసార మాధ్యమాలలో దీనిని "అరబ్ వసంతం"గా పేర్కొన్నారు.

**4. ఒప్పంద కార్మికులు అనగా ఎవరు?**

1. ఒక నిర్దిష్ట కాలానికి, నిర్దిష్టమైన కూలీకి యజమాని దగ్గర పనిచేయడానికి ఒప్పందం చేసుకున్న కార్మికులను ఒప్పంద కార్మికులు అంటారు. వీరు పనిచేయడానికి వెళ్ళే నూతన ప్రాంతం లేదా దేశానికి ప్రయాణానికయ్యే ఖర్చును యజమాని భరిస్తాడు.
2. భారత ఒప్పంద కార్మికులు కరేబియన్ దీవులు, మారిషస్, ఫిజి, మలయా, సిలోన్ లకు వలస వెళ్ళారు.

**5. MNC ని విస్తరింపుము. (AS1)**

జ. బహుళజాతి సంస్థలు - Multi-National Corporations.

**6. IMF ను విస్తరింపుము. (AS1)**

జ. అంతర్జాతీయ ద్రవ్య నిధి - International Monitory Fund.

**7. వాణిజ్య అవరోధాలు అనగానేమి? (AS1)**

1. ఎగుమతులు దిగుమతులపై పన్నులు విధించడమే వాణిజ్య అవరాధాలు.
2. ఇటువంటి వాణిజ్య అవరోధాలను స్వాతంత్ర్యం తరువాత భారత ప్రభుత్వం విదేశీ వస్తువుల మీద విధించింది.

**8. అంతర్జాతీయ వాణిజ్యంపై అవరోధాలు ఎప్పుడు తొలగించబడ్డాయి? (AS1)**

జ. 1991 తరువాత.

**9. శ్రమ ప్రవాహం అనగానేమి? (AS1)**

జ. ఉపాధిని వెతుక్కుంటూ కార్మికులు వలస వెళ్ళడమే శ్రమ ప్రవాహం.

**10. విదేశీ పెట్టుబడి అనగానేమి? (AS1)**

జ. బహుళ జాతి సంస్థలు వేర్వేరు దేశాలలో ఆస్తుల కొనుగోలుకు, వ్యాపార నిర్వహణకు ఖర్చు చేసే ధనం.

**11. ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ఎందుకు ప్రయత్నిస్తాయి?**

1. ఆర్థిక కార్యకలాపాలు అధికంగా జరుగుటకు విదేశీ పెట్టుబడి తోడ్పడుతుంది.
2. ఉద్యోగిత, ఉపాధి పెరగడానికి ఇది తోడ్పడుతుంది.

**12. విదేశీ వాణిజ్యం వలన లభాలేవి. (AS1)**

1. స్వదేశీ ఉత్పత్తి దార్లకు దేశం బయట విస్తృత అవకాశాలను కల్పిస్తుంది.
2. వివిధ దేశాల మార్కెట్లను సంధానం చేస్తుంది.
3. ఉద్యోగితా స్థాయిని పెరుగుతుంది.
4. ఆదాయ స్థాయి పెరుగుతుంది.

**13. టెలీ కమ్యూనికేషన్ సదుపాయాలకు ఉదాహరణ ఇమ్ము. (AS1)**

జ. కంప్యూటర్లు, ఇంటర్నెట్, టెలీగ్రాఫ్, మొబైల్ ఫోన్లు, ఈ మెయిల్ మొదలైనవి.

**14. భారతదేశ బహుళ జాతి సంస్థలకు ఉదాహరణ ఇమ్ము. (AS1)**

జ. టాటా మోటార్స్ (ఆటోమొబైల్స్), ఇన్ఫోసిస్ (ఐ.టి) రాన్ బాక్సీ (ఔషదాలు), సుందరం ఫాస్ట్ నర్స్ (నట్లులు, బోల్టులు) .

**15. WTO ను విస్తరింపుము. (AS1)**

జ. World Trade Organisation / ప్రపంచ వాణిజ్య సంస్థ.

**16. గతంలో దూరదేశాలను కలపడానికి ఏది ప్రధాన మార్గంగా ఉండేది?**

జ. గతంలో దూరదేశాలను కలపడానికి వాణిజ్యం ప్రధాన మార్గంగా ఉండేది.



పాఠశాలకు వెళ్ళడం



పాఠశాల ప్రవేశద్వారము



తరగతి గదిలో చైనా విద్యార్థులు




నల్లబల్ల వద్ద ఉపాధ్యాయుడు

# యూనిట్ - 11
# ఆహార భద్రత

lesson related videos

Global Food Security
Sustainable, healthy food for all
ఆహార భద్రత

## 1 మార్కు ప్రశ్నలు

**1. బెంగాల్ కరువు గురించి వ్రాయుము? (AS1)**

1. 1943-45లో బెంగాల్ కరువు సంభవించింది.
2. బెంగాల్, అస్సాం మరియు ఒడిసాలో దాదాపు 5 మిలియన్ల మంది ప్రజలు కరువు వలన చనిపోయారు.

**2. ఆహార భద్రత అనగానేమి? (AS1)**

జ. అధిక మొత్తంలో ఆహార పదార్థాలను రైతులు పండించగల పరిస్థితులు, నిరుపేదలకు కూడా ఆహారాన్ని అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టడం.

**3. ప్రభుత్వం ఏ పద్ధతులద్వారా ఆహార భద్రత కల్పిస్తోంది? (AS1)**

1. రేషన్ షాపులు
2. మధ్యాహ్న భోజన పథకం
3. అంగన్ వాడీలు.

**4. భారతదేశంలో వరి, గోధుమ పండించు పద్ధతులవల్ల జరిగిన పరిణామాలేవి?**

1. వరి, గోధుమ పండిస్తున్న విధానం వల్ల నేల క్షీణతకు గురైనది. (AS4)
2. భూగర్భ జల వనరులు అంతరించి పోతున్నాయి.

**5. తలసరి సగటు ఆహార ధాన్యాల అందుబాటుని ఎలా లెక్కగడతారు.**

జ. ఒక సంవత్సరంలో ఆహార ధాన్యాల అందుబాటు = ఒక సంవత్సర కాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి (ఉత్పత్తి – విత్తనం, దాణా, వృధా) + నికర దిగుమతులు (దిగుమతులు – ఎగుమతులు) – ప్రభుత్వ నిల్వలలో తేడా (సంవత్సరం ముగిసే నాటికి ఉన్న నిల్వలు – సంవత్సరం ఆరంభం నాటికి ఉన్న నిల్వలు)

**6. సగటున ప్రతి వ్యక్తికి, ప్రతిరోజూ లభ్యతలో ఉన్న ఆహార ధాన్యాలను ఎలా లెక్కిస్తాము? (AS1)**

జ. సగటున ప్రతి వ్యక్తికి, ప్రతి రోజూ లభ్యతలో ఉన్న ఆహార ధాన్యాలు = (సంవత్సరానికి లభ్యతలో ఉన్న ఆహార ధాన్యాలు÷ జనాభా)/ 365.

**7. శక్తిని కొలిచే ప్రామాణికం ఏమిటి? (AS1)**

జ. కేలరీలు.

**8. ఒక రోజులో ఎన్ని కేలరీల శక్తిని ఇచ్చే ఆహారాన్ని తీసుకోవాలి? (AS1)**

జ. పట్టణ ప్రాంతాలలో 2100 కాలరీలు, గ్రామీణ ప్రాంతాలలో 2400 కాలరీల శక్తినిచ్చే ఆహారం తీసుకోవాలి.

**9. అంత్యోదయ కార్డుదారులు నెలకు ఎన్ని కేజీల ఆహారధాన్యాలను పోందుతారు?**

జ. కుటుంబానికి 35 కేజీలు పొందుతారు. (AS1)

**10. ఆహార ధాన్యాల సేకరణ, నిర్వహణ ఎవరు చేస్తారు? (AS1)**

జ. భారత ఆహార సంస్థ.

**11. FCI ను విస్తరింపుము. (AS1)**

జ. భారత ఆహార సంస్థ / Food Corporation of India.

**12. బఫర్ స్టాక్ అనగానేమి? (AS1)**

జ. భారత ఆహార సంస్థ పెద్ద మొత్తంలో ఆహార ధాన్యాలను సేకరించి, నిల్వ ఉంచుతుంది. దీనినే బఫర్ స్టాక్ అంటారు.

**13. ICDS ను విస్తరించుము. (AS1)**

జ. సమగ్ర శిశు అభివృద్ధి పథకం/ Integrated Child Development Scheme.

**14. మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేయమని ఎవరు సూచించారు? (AS6)**

జ. భారత సుప్రీంకోర్టు.

**15. ప్రపంచంలో పాఠశాల విద్యార్థులకు ఆహారాన్ని అందించే అతి పెద్ద కార్యక్రమం ఏది? (AS1)**

జ. మధ్యాహ్న భోజన పథకం.

**16. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడ ఉంది? (AS1)**

జ. హైదరాబాద్.

**17. NIN ను విస్తరించుము. (AS1)**

జ. National Institute of Nutrition/ జాతీయ పోషకాహార సంస్థ.



బెంగాల్ కరువు కాలంలో ఆహార ధాన్యాలు రవాణా చేస్తున్న రైలు నుంచి కొంత ధాన్యం తీసుకోవడానికి ప్రయత్నిస్తున్న పిల్లలు



బెంగాల్ కరువు కాలంలో నేల మీద పడిన గింజలను ఊడ్చుకుంటున్న మహిళ



అంగన్ వాడీ కేంద్రం

भारतीय खाद्य निगम
FOOD CORPORATION OF INDIA
భారత ఆహార సంస్థ

# యూనిట్ - 12
# సమానత – సుస్థిర అభివృద్ధి

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు

**1. ముఖ్యమైన పర్యావరణ సమస్యలేమిటి?**

జ. అడవులను నరికివేత, నేలకోత, భూగర్భ జలాలు తగ్గిపోవడం, కాలుష్యం పెరగడం, పచ్చికబయళ్ళమీద ఒత్తిడి, శిలాజ ఇంధనాల మీద ఆధారపడడం, పారిశ్రామిక వ్యర్థాలు, వ్యవసాయంలో రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగం, శీతోష్ణస్థితి మార్పు మొ.వి.

**2. 'పర్యావరణ వనరుల సరఫరా విధి' అనగానేమి? (AS1)**

జ. సహజ వనరులను అందించటంలో పర్యావరణ సామర్థ్యాన్ని' పర్యావరణ వనరుల సరఫరా విధి' అంటారు.

**3. 'శుద్ధి చేసే విధి' అనగానేమి? (AS1)**

జ. కాలుష్యాన్ని పర్యావరణం గ్రహించి ప్రమాద రహితంగా మార్చే శక్తిని 'శుద్ధిచేసే విధి' తెలియజేస్తుంది.

**4. "భారతదేశంలోని 59% జిల్లాల్లో చేతిపంపులలోని నీళ్ళు తాగటానికి పనికిరావు." ఎందుకు? (AS1)**

A. పరిశ్రమలు, వ్యవసాయం నుంచి వచ్చే రసాయనిక వ్యర్థాలు భూగర్భ జలాలను కలుషితం చేయడం వల్ల భూగర్భ జలాలు కలుషితమైనాయి.

**5. 'సుస్థిర అభివృద్ధి' అనగానేమి? (AS1)**

A. సుస్థిర అభివృద్ధి అంటే భవిష్యత్తు తరాలు తమ అవసరాలని తీర్చుకునే సామర్థ్యాన్ని దెబ్బ తీయకుండా ప్రస్తుత తరాల అవసరాలను తీర్చుకోవడం.

**6. 'సైలెంట్ స్ప్రింగ్' పుస్తకాన్ని వ్రాసినదెవరు? (AS1)**

1. 1962లో రాచెల్ కార్సన్ సైలెంట్ స్ప్రింగ్ పుస్తకాన్ని వ్రాసారు.
2. డిడిటి వాడకం వల్ల మనుషులపై పడే ప్రభావాన్ని ఇది తెలుపుతుంది.

**7. 'నర్మదా బచావో ఆందోళన' యొక్క ముఖ్య లక్ష్యమేమి?(AS-1)**

A. సర్దార్ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకించడం.

**8. 'చిప్కో ఉద్యమం' అనగానేమి? (AS1)**

1. పర్యావరణ ఉద్యమమైన చిప్కో ఉద్యమం 1970లలో ఉత్తరాఖండ్ లోని గర్వాల్ హిమాలయాలలో ప్రారంభమయింది.
2. 'చిప్కో' అనగా 'హత్తుకోవడం: గ్రామస్థులు చెట్లను హత్తుకున్నారు.

**9. జీవించే హక్కును ఇచ్చిన రాజ్యాంగ అధికరణ ఏది? (AS1)**

A. ఆర్టికల్ 21.

**10. ప్రత్యామ్నాయ ప్రజా పంపిణీ వ్యవస్థను ఎక్కడ నడిపారు? (AS1)**

A. తెలంగాణాలోని జహీరాబాద్.

**11. పర్యావరణ పరిరక్షణకు రెండు నినాదాలు వ్రాయండి. (AS6)**

1. 'మీరు పర్యావరణాన్ని రక్షిస్తే మీ భవిష్యత్తును రక్షించుకున్నట్లే.'
2. "మనకు నివసించడానికి ఆధారం ఒక్క భూమే. దీనిని కాపాడండి".

**12. పర్యావరణం అనగానేమి? (AS1)**

A. మానవులు, జంతువులు, పక్షులు మరియు వృక్షాలు నివసిస్తున్న సహజ పరిసరాలను పర్యావరణం అని అంటారు.

**13. వనరు అనగానేమి'. (AS1)**

A. మన అవసరాలను సంతృప్తి పరచడానికి ఉపయోగించే వస్తువు.

**14. 'ప్రజల హక్కు' అనగానేమి? (AS1)**

A. ఏదైనా కలిగిఉండటానికి, చేయడానికి ఉండే చట్టబద్ధమైన నిబంధన.

**15. సమానత అనగానేమి? (AS1)**

A. లభించే వనరులను అందరూ, అన్ని తరాలవారు సమానంగా ఉపయోగించుకునేలా చూడడం.

**16. సుస్థిర అభివృద్ధి యొక్క ప్రాధాన్యత ఏమిటి? (AS1)**

1. భావితరాలకు వనరులను అందిస్తూ నేటి తరం అభివృద్ధిని అందుకోవడమే సుస్థిర అభివృద్ధి అంటారు.
2. ఇది భూమిపై ఉన్న పరిమిత వనరులను దృష్టిలో ఉంచుకొంటుంది.
3. భవిష్యత్తు తరాల అవసరాలకు సహజ వనరులను కాపాడుతుంది.



శుద్ధి చేసే విధి


పర్షియన్ వీల్


రాచెల్ కార్సన్ (సైలెంట్ స్ప్రింగ్ రచయిత)


ఎండో సల్ఫాన్ ప్రభావం

# పాఠం - 13
# ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం(1900-1950)- భాగం-1

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు

**1. పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం అనగానేమి? (AS1)**

A. పరిశ్రమలు, వర్తకం మరియు మూలధనాన్ని లాభార్జనకోసం ప్రైవేటు వ్యక్తులు నియంత్రించే ఆర్థిక మరియు సామాజిక వ్యవస్థ.

**2. దురహంకార పూరిత జాతీయ వాదం అనగానేమి? (AS1)**

A. ప్రపంచంలోని ఏ ఇతర దేశమూ తమ దేశం కంటే గొప్పది కాదనే గాఢమైన నమ్మకాన్ని కలిగి ఉండటం.

**3. సైనిక వాదం అనగానేమి? (AS1)**

A. దేశ భద్రత, సమస్యల పరిష్కారానికి యుద్ధమే సరైన విధానమని నమ్మడం.

**4. ఫాసిజం అనగానేమి? (AS1)**

A. ఇటలీలో 20వ శతాబ్దంలో వెలుగులోకి వచ్చిన తీవ్ర అధికార జాతీయవాదాన్ని ఫాసిజం అంటారు. దీనిని ముస్సోలిని స్థాపించారు.

**5. సామ్రాజ్యవాదం అనగానేమి? (AS1)**

A. వలస రాజ్య విస్తరణలో ఏర్పడిన శత్రుత్వమే సామ్రాజ్యవాదం.

**6. జాతీయ రాజ్యం అనగానేమి? (AS-1)**

A. ఒకే ప్రభుత్వ పాలన క్రింద ఉంటూ నియమిత భౌగోళిక సరిహద్దులు గల ప్రజలు నివసించే ప్రాంతాన్ని జాతీయ రాజ్యం అంటారు

**7. రహస్య ఒప్పందాలకు కారణమేమి? (AS1)**

A. అభద్రతా భావం, ఒక దేశంపై ఇంకొక దేశానికి నమ్మకం లేకపోవడం.

**8. మిత్రదేశాల కూటమిని ఎవరు, ఎప్పుడు ఏర్పరిచారు? (AS-1)**

A. 1907లో రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్ లు మిత్ర దేశాల కూటమిగా ఏర్పడ్డాయి.



అంతర్జాతీయ మహిళల ఓటు హక్కు ఉద్యమ సంస్థ లోగో – 1914.




యునైటెడ్ కింగ్ డమ్

## పాఠం - 14

# ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం(1900-1950)- భాగం-2

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు

**1. రష్యాలో భూస్వాములకు, రైతులకు మధ్య ఘర్షణలు తలెత్తడానికి కారణమేమి?**
A. భూమిపై నియంత్రణ కోసం. (AS1)

**2. "తీవ్ర ఆర్థిక మాంధ్యము" అనే పదానికి అర్థమేమి?**
1. ప్రపంచ వ్యాప్తంగా గిరాకీ తగ్గి ధరలు పడిపోయాయి.
2. గిరాకీ తగ్గడంతో కర్మాగారాలు మూతపడ్డాయి.
3. దానితో ప్రజల కొనుగోలు శక్తి తగ్గి, ఆర్థిక పరిస్థితి మరింత క్షీణించింది.
4. దీనినే తీవ్ర ఆర్థిక మాంధ్యం అని అంటారు.
5. ఇది 1929 నుండి 1939 వరకు కొనసాగింది.

**3. సోవియట్లు అనగాఏమి? (AS1)**
A. రష్యాలో సామాన్య ప్రజలు యుద్ధంలో ఓటమి, ఆర్థిక కొరతల వల్ల విసిగిపోయి సోవియట్లుగా పిలువబడే సంఘాలుగా ఏర్పడ్డారు.

**4. జర్మనీలో ద్రవ్యోల్బణానికి కారణమేమి? (AS1)**
A. జర్మనీ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభం నుండి బయట పడుటకు పెద్ద ఎత్తున కరెన్సీ నోట్లను ముద్రించడం.

**5. బ్రిటీషు మహిళలు ఓటుహక్కును ఎప్పుడు పొందారు? (AS1)**
A. 1918

**6. ఐక్యరాజ్యసమితి ఏర్పడిన తేదీ ఏది? (AS1)**
A. 1945, అక్టోబరు 24

**7. ఆష్విట్జ్ అనగానేమి? (AS1)**
A. ప్రజలను సామూహికంగా హతమార్చడానికి హిట్లర్ ప్రభుత్వం ఏర్పరచిన హత్యాకేంద్రం.

**8. జపాన్ పార్లమెంటును ఏమంటారు? (AS1)**
A. డైట్.

**9. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఆవిర్భవించిన అగ్ర రాజ్యాలేవి? (AS1)**
A. అమెరికా మరియు రష్యా.

**10. మార్షల్ ప్రణాళిక అనగానేమి? (AS1)**
A. రెండవ ప్రపంచ యుద్ధంలో ఆర్థికంగా నష్టపోయిన దేశాలకు ఆర్థిక సాయాన్ని అందించుటకు అమెరికా ఏర్పరిచిన ప్రణాళిక.

**11. సోషలిజం అనగానేమి? (AS1)**
A. ఉత్పత్తి, పంపిణీ మరియు ధర నిర్ణయం ప్రభుత్వ నియంత్రణలో ఉండే వ్యవస్థ.

**12. కమ్యూనిజం అనగానేమి? (AS1)**
A. వ్యక్తిగత ఆస్థి ఉండకూడదనే భావజాలమే కమ్యూనిజం.

**13. 'విప్లవం' అనగానేమి? (AS1)**
A. ప్రజల జీవనం, ఉపాధి పరిస్థితులలో వచ్చే ఒక అకస్మిక సంపూర్ణ మార్పు.

**14. అధికార కేంద్రీకరణ అనగానేమి? (AS1)**
A. పాలనలో అన్ని విభాగాలపై ఒకే వ్యక్తి లేదా ఒకే వ్యవస్థకు నియంత్రణాధికారం ఉండటం.

**15. బోల్షివిక్ అనగానేమి? (AS1)**
A. 1917లో రష్యాలో ప్రభుత్వాన్ని ఏర్పరిచిన పార్టీ.

**16. భూముల ఏకీకరణ అనగానేమి? (AS1)**
A. రష్యాలో ఉమ్మడి వ్యవసాయం కోసం వ్యవసాయ భూములను ఏకీకరణ చేయడం.

**17. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో రష్యా చక్రవర్తి ఎవరు? (AS1)**
A. జార్ నికోలస్ II.

**18. రష్యాలో కొమ్మింటర్న్ ఏర్పడిన సంవత్సరం? (AS1)**
A. 1919.

**19. సిద్ధాంత బోధన అనగానేమి? (AS1)**
A. ప్రజలకు నాయకుల భావనలు, వైఖరులు, ఊహాత్మక ఉద్దేశ్యాలు బోధించడం.


1917 రెడ్ స్క్వేర్ లో కవాతు చేస్తున్న బోల్షివిక్ లు


గ్యాస్ చాంబర్


కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న లెనిన్


రష్యా కరెన్సీ రూబుల్

# యూనిట్ - 15

# వలసపాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు

**1. ఆధునిక చైనా నిర్మాత ఎవరు? (AS1)**

జ. సన్ -యెట్-సేన్

**2. ఆధునిక చైనా కొరకు మూడు సిద్ధాంతాలను ప్రతిపాదించినది ఎవరు ? (AS1)**

జ. సన్ -యెట్-సేన్ కార్యక్రమాన్ని మూడు సిద్ధాంతాలు అంటారు. (సన్ - మిన్ -చుయి)

**3. "సన్" అనగానేమి? (AS1)**

జ. జాతీయతావాదం - అంటే ఇతర విదేశీ సామ్రాజ్యవాద శక్తులను పారద్రోలడం.

**4. "మిన్" అనగానేమి? (AS1)**

జ. ప్రజాస్వామ్యం - అంటే ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం.

**5. "చుయి" అనగానేమి? (AS1)**

జ. సామ్యవాదం - అంటే పరిశ్రమలపై నియంత్రణ, భూమిలేని రైతాంగానికి భూమిని పంచటానికి భూసంస్కరణలు.

**6. చైనా ఐక్యత, సుస్థిరత సాధించుటకు ఏర్పడిన రెండు పార్టీలేవి? (AS1)**

జ. గుయోమిండాంగ్, చైనా కమ్యూనిస్ట్ పార్టీ.

**7. గుయోమిండాంగ్ రాజకీయ సిద్ధాంతాలకి ఎవరి భావనలు ఆధారమయ్యాయి? (AS1)**

జ. సన్ -యెట్-సేన్

**8. సన్ - యెట్ - సేన్ గుర్తించిన నాలుగు ప్రధాన అవసరాలేవి? (AS1)**

జ. కూడు, గుడ్డ, ఇల్లు, రవాణా.

**9. యుద్ధ ప్రభువులకు వ్యతిరేకంగా సైనిక చర్యకు పూనుకున్నదెవరు? (AS1)**

జ. చియాంగ్ -కై -షేక్

**10. మహిళలు నాలుగు సుగుణాలపై శ్రద్ధ పెట్టాలని చెప్పినదెవరు? అవి ఏవి? (AS 1)**

జ. చియాంగ్-కై-షేక్. అవి 4 సుగుణాలు : పాతివ్రత్యం, రూపం, మాట, పని.

**11. వియత్నాం ప్రజాస్వామ్య గణతంత్రం ఏర్పాటు చేసినది ఎవరు? (AS1)**

జ. 1945లో ఏర్పడిన ప్రజాస్వామ్య గణ తంత్రాన్ని ఏర్పాటు చేసి హోచిమిన్ దానికి అధ్యక్షుడు అయ్యారు.

**12. ఏజెంట్ ఆరంజ్ అనగానేమి? (AS1)**

జ. ఇది చెట్లు, మొక్కలను చంపేసి భూమిని చాలా సంవత్సరాలపాటు బీడుగా మార్చే విషం.

**13. నైజీరియాలోని ముఖ్యమైన తెగలేవి? (AS1)**

జ. ఉత్తర నైజీరియాలోని హౌసా పులాని, ఆగ్నేయ నైజీరియాలోని ఈబో, నైరుతి భాగంలోని యొరుబా తెగలు ముఖ్యమైనవి.

**14. నైజీరియాలో వలసపాలన ఏర్పాటు చేసిన దేశమేది? (AS1)**

జ. నైజీరియాను 1861 లో బ్రిటన్ వలస రాజ్యంగా మార్చుకుంది.

**15. నైజీరియా యువ ఉద్యమాన్ని స్థాపించినది ఎవరు? (AS1)**

జ. ఎన్ నంది అజికివే 1936 లో స్థాపించారు.

**16. చైనా లో "లాంగ్ మార్చ్" గూర్చి వ్రాయండి. (AS1)**

1. మావో జెడాంగ్ 1934-35లో లాంగ్ మార్చ్ గా ప్రఖ్యాతి గాంచిన 6000 మైళ్ళ కష్ట భూయిష్టమైన ప్రయాణాన్ని షాంక్సీ కి ప్రారంభించారు.
2. చియాంగ్ కై షేక్ కి వ్యతిరేకంగా రైతులను కూడగట్టారు.

**17. ఆఫ్రికన్ల ఐక్యతకు కృషి చేసిన ఘనా స్వాతంత్ర్య సమరయోధుడెవరు? (AS1)**

జ. క్వామెన్ క్రుమా.

**18. నైజీరియా స్వాతంత్ర్యం ఎప్పుడు పొందింది? (AS1)**

జ. అక్టోబర్ 1, 1963.

**19. నైజీరియాలో పేరుపొందిన మానవ హక్కుల కార్యకర్త మరియు పర్యావరణవాది ఎవరు? (AS1)**

జ. కెన్ సారో వివా.

**20. చైనాలోని ముఖ్య రాజకీయ పార్టీలేవి? (AS1)**

1. గుయోమిండాంగ్ (జాతీయ ప్రజా పార్టీ, దీనినే KMT అని కూడా పిలుస్తారు).
2. చైనా కమ్యూనిస్ట్ పార్టీ (CCP).



చైనాలో మే నాలుగు ఉద్యమంలో విద్యార్థుల ప్రదర్శన



1944 లో యానాన్ లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మావో



"యుద్ధ ప్రభువులు"



సన్-యట్-సెన్ మరణం

# యూనిట్ - 16
# భారతదేశ జాతీయోద్యమం
# దేశ విభజన, స్వాతంత్ర్యం : 1939-1947

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు

**1. 1935 ప్రభుత్వ చట్టం అంటే ఏమిటి? (AS1)**
  1. బ్రిటిష్ పార్లమెంట్ 1935 లో భారత ప్రభుత్వ చట్టం చేసింది.
  2. దీని ప్రకారం రాష్ట్రాలలో ఎన్నికలు నిర్వహించబడినవి.

**2. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటన్ ప్రధాన మంత్రి ఎవరు? (AS1)**
  జ. చర్చిల్ (కన్సర్వేటివ్ పార్టీ)

**3. బ్రిటన్ లో ఏ పార్టీ భారతీయుల పట్ల సానుకూలతతో వ్యవహరించేది? (AS1)**
  జ. లేబర్ పార్టీ.

**4. బ్రిటీష్ వారు అనుసరించిన విధానమేది? (AS1)**
  జ. విభజించు-పాలించు.

**5. ముస్లిం లీగ్ ఎప్పుడు స్థాపించబడింది? (AS1)**
  జ. 1906.

**6. RSS ను విస్తరింపుము. (AS1)**
  జ. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్.

**7. సారే జహాసే అచ్ఛా రచయిత ఎవరు? (AS 1)**
  జ. మహమ్మద్ ఇక్బాల్.

**8. పాకిస్తాన్ అనే పేరు ఎలా వచ్చింది? (AS 1)**
  జ. పాకిస్తాన్ అనే పేరు పంజాబ్, ఆఫ్ఘనిస్తాన్, కాశ్మీర్, సింద్ మరియు బెలూచిస్తాన్ నుండి వచ్చింది.

**9. 'జాతిపిత' అని ఎవరిని పిలుస్తారు? (AS1)**
  జ. మహాత్మా గాంధీ.

**10. విభజించు-పాలించు అనగానేమి? (AS1)**
  జ. రెండు వర్గాల మధ్య వైరుధ్యాలను ప్రోత్సహించడం, వారిరువురూ కలిసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఏకం కాకుండా ఉండేలా చూడడం.

**11. రాజ భరణములు అనగానేమి ? (AS1)**
  జ. సంస్థానాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఆయా రాచరిక కుటుంబాలకు వ్యక్తిగత ఖర్చులకు మంజూరు చేసిన పెన్షన్లను రాచరిక భరణములు అంటారు.

**12. యూదులు,ఇతర సమూహాల పట్ల జర్మనీ దారుణంగా వ్యవహరించిన నేపథ్యం లో జర్మనీకి గాని, జపానుకి గాని మద్దతు ఇవ్వడం నైతికంగా సరైనదేనా? (AS1)**
  1. సరి కాదు. జర్మనీని కానీ జపాన్ ని కానీ సమర్థించడం సరికాదు.
  2. జర్మనీ దారుణమైన హత్యాకాండ, మారణ హోమానికి పాల్పడింది.

**13. విభజన అనంతరం సామూహిక వలసల పట్ల నాయకులు ఎలా స్పందించారు? (AS1)**
  1. కాంగ్రెస్ 'అల్ప సంఖ్యాక వర్గాల హక్కులు' పై ఒక తీర్మానం చేసింది.
  2. పాకిస్తాన్ అభిప్రాయం ఎలా ఉన్నప్పటికీ భారతదేశం ప్రజాస్వామ్య లౌకిక రాజ్యంగా ఉంటుందని నొక్కి చెప్పింది.

**14. 'డొమినియన్ ప్రతిపత్తి' అంటే ఏమిటి? (AS1)**
  జ. బ్రిటిష్ ప్రభుత్వ నియంత్రణలో ఉంటూనే స్వయంగా పరిపాలించుకునే అధికారాన్ని పొందడం.

**15. 'ప్రత్యేక నియోజకవర్గాలు' అనే పదాన్ని నిర్వచింపుము. (AS1)**
  జ. కొన్ని స్థానాలనుండి ఒక ప్రత్యేకమైన వర్గం మాత్రమే పోటీ చేసే అవకాశం కల్పించడం.

**16. 'సంస్థానములు' అనే పదాన్ని నిర్వచింపుము. (AS1)**
  జ. స్థానిక భారతీయ రాజుల పాలనలో ఉన్న ప్రాంతాలు .

**17. 'కాందిశీకులు' అనే పదాన్ని నిర్వచింపుము. (AS1)**
  జ. బలవంతంగా మన దేశం లోనికి వచ్చిన శరణార్థులు.


మహాత్మా గాంధీ అంతిమ యాత్ర


సర్దార్ వల్లభాయ్ పటేల్


నిజాం లొంగుబాటు


కాందిశీకులు- 1947

# యూనిట్ - 17
# స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు


భారత రాజ్యాంగ ప్రతిని చేతితో వ్రాసిన ప్రేమ్ బిహారీ నారాయణ్ రైజాడ

**1. సమాఖ్య వాదం ఏ రాజ్యాంగం నుండి తీసుకొనబడింది?**
జ. అమెరికా రాజ్యాంగం.

**2. ముఖ్యమైన రాజ్యాంగ రూపాలు ఏవి?**
జ. 1. సమాఖ్య రాజ్యాంగము. 2. ఏక కేంద్ర రాజ్యాంగము.

**3. కేంద్ర ప్రభుత్వానికి ఎక్కువ అధికారాలు ఉండే విధానమేది?**
జ. ఏక కేంద్ర రాజ్యాంగములో కేంద్రానికి ఎక్కువ అధికారాలు ఉంటాయి.

**4. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాలను నిర్దుష్టంగా విభజించే విధానమేది?**
జ. సమాఖ్య వాదము.

**5. 'సమాఖ్య వాదము' ను నిర్వచింపుము.**
జ. కేంద్ర, రాష్ట్రాలలో ద్వంద్వ ప్రభుత్వాలు ఉండే పద్ధతిని సమాఖ్య అంటారు.

**6. ఏక కేంద్ర విధాన ముఖ్య లక్షణాలేవి?**
1. కేంద్ర ప్రభుత్వానికి అత్యున్నత అధికారము.
2. ద్వంద్వ ప్రభుత్వ విధానం ఉండకపోవడం.


సరోజినీ నాయుడు

**7. ఏ దేశ రాజ్యాంగం 'లింగం' అనే పదాన్ని వాడింది ?**
జ. నేపాల్ రాజ్యాంగం.

**8. ఏ దేశ రాజ్యాంగం 'శాంతి కాముకత' ని కోరుకుంది?**
జ. జపాన్ రాజ్యాంగము.

**9. నేపాల్ లో మధ్యంతర రాజ్యాంగం ఎప్పుడు ఏర్పాటు చేయబడింది?**
జ. 2007.

**10. జపాన్ రాజ్యాంగం ఎప్పుడు అమలు లోకి వచ్చింది?**
జ. 1946.

**11. నేపాల్ లో మొదటిసారి ఎన్నికలు ఎప్పుడు జరిగాయి?**
జ. రాజా మహేంద్ర రూపొందించిన కొత్త రాజ్యాంగం ప్రకారము 1959 లో తొలిసారి నేపాల్ లో ఎన్నికలు జరిగాయి.


విజయలక్ష్మీ పండిట్

**12. భారత దేశ అధిపతిని ఏమని పిలుస్తారు?**
జ. భారత దేశ అధిపతిని అధ్యక్షుడు అని పిలుస్తారు. ఈ పదం అమెరికా రాజ్యాంగం నుండి గ్రహించారు.

**13. భారత రాజ్యాంగ నిర్మాతలలో ప్రముఖులెవరు?**
జ. 1. రాజేంద్ర ప్రసాద్ 2. అంబేద్కర్
3. నెహ్రూ 4. సరోజినీ నాయుడు
5. అబుల్ కలాం ఆజాద్ 6. రాజగోపాలాచారి .
7. దుర్గాబాయి


రాజగోపాలాచారి

**14. రాజ్యాంగ సభను సార్వత్రిక ఓటుహక్కుతో ఎన్నుకుని ఉంటే రాజ్యాంగాన్ని రూపొందించడంలో అది ఎటువంటి ప్రభావాన్ని చూపించి ఉండేది?**
1. మరింత ప్రజాస్వామికంగా ఉండేది.
2. మరింత అనుసరణీయంగా ఉండేది.
3. కానీ తయారు చేయడానికి ఇంకా చాలా సమయం పట్టేది.

**15. భారత రాజ్యాంగ మౌలిక అంశములేవి?**
1. ప్రభుత్వ విధానము. 4. సమాఖ్య విధానము
2. అధికృత రాజ్యాంగము. 5. సార్వభౌమత్వం
3. న్యాయము, సంక్షేమము కొరకు ప్రత్యేక ఏర్పాట్లు.

**16. రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియ గురించి తెలపండి.**
జ. రాజ్యాంగాన్ని రూపొందించే ప్రక్రియ చర్చలు, వాదోపవాదాలు, అభిప్రాయ భేదాలను పరిష్కరించడం, పరస్పర విరుద్ధ భావాలు ఉన్న వాళ్ళందరికీ ఆమోదయోగ్యమయ్యే చట్టాలను రూపొందించడం– అనే పద్ధతిలో జరుగుతుంది.


కె.ఎం. మున్షీ

**17. రాజ్యాంగం యొక్క ఏ మౌలిక అంశాలను ప్రవేశిక సూచిస్తుంది?**
జ. సర్వ సత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగం.

యూనిట్ - 18

# స్వతంత్ర భారతదేశం
# (మొదటి ముప్పై సంవత్సరాలు - 1947-1977)

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు



నందమూరి తారక రామారావు



ఎం.జి. రామచంద్రన్ ( తమిళనాడు)



తొలి ఎన్నికలు 1952



1950లలో జవహర్ లాల్ నెహ్రూ రోడ్డుకు శంకుస్థాపన

**1. "ప్రజాస్వామ్య ఎన్నికలలో భారతీయ అనుభవం" పుస్తక రచయిత ఎవరు?**
A. మార్గరెట్ డబ్ల్యు. ఫిషర్, జోన్ వి. బొండ్యురాంట్. (AS1)

**2. భారతదేశ తొలి ప్రధాని ఎవరు? (AS1)**
A. జవహర్ లాల్ నెహ్రూ.

**3. తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రంకోసం ప్రాణ త్యాగం చేసినది ఎవరు?**
A. 58 రోజుల పాటూ నిరాహారదీక్ష చేసి శ్రీ పొట్టి శ్రీరాములు గారు 1952 అక్టోబరులో ప్రాణ త్యాగం చేసారు. (AS1)

**4. రాష్ట్రాల పునర్వవస్థీకరణ గూర్చి వ్రాయుము. (AS1)**
1. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు 1953 ఆగస్టులో రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ సంఘాన్ని వేశారు.
2. దీనిలో ఫజల్ అలీ, KM ఫణిక్కర్, హృదయనాథ్ కుంజ్రూ సభ్యులు.
3. 1956లో పార్లమెంటు రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టాన్ని ఆమోదించింది.
4. దీని ఆధారంగా 14 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలు ఏర్పడ్డాయి.

**5. భారతదేశం ఎన్ని యుద్ధాలను ఎదుర్కోవలసి వచ్చింది? (AS1)**
1. భారతదేశం పాకిస్తాన్ నుండి 1948, 1965, 1971లలో మరియు 1999లో కార్గిల్ యుద్ధాన్ని ఎదుర్కోవలసి వచ్చింది.
2. చైనాతో 1962లో యుద్ధాన్ని ఎదుర్కోవలసి వచ్చింది.

**6. అధికార భాషా చట్టం ఎప్పుడు చేయబడింది? (AS1)**
A. 1963.

**7. హరిత విప్లవ ఎప్పుడు ప్రవేశపెట్టబడింది? (AS1)**
A. 1964-67 సం॥ల మధ్య.

**8. హర్యానా, పంజాబ్‌ల ఉమ్మడి రాజధాని ఏది? (AS1)**
A. చండీఘర్.

**9. 1971లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణమైన నినాదమేది? (AS6)**
A. "గరీబీ హటావో".

**10. ఇందిరా గాంధీ ప్రవేశ పెట్టిన సంస్కరణలేవి? (AS1)**
1. బ్యాంకుల జాతీయీకరణ.
2. రాజాభరణాల రద్దు.

**11. లోక్ సభకు ఇందిరాగాంధీ ఎన్నికను అలహాబాద్ కోర్టు ఎందుకు రద్దు చేసింది.**
A. 1971 ఎన్నికలలో ప్రజాప్రతినిధుల చట్టంలోని కొన్ని అంశాలను అతిక్రమించిందంటూ ఇందిరాగాంధీ ఎన్నికను అలహాబాద్ కోర్టు రద్దు చేసింది. (AS1)

**12. అత్యవసర పరిస్థితి అనగానేమి? (AS-1)**
1. అంతరంగిక భద్రతా కారణాలు, ఆర్థిక కారణాలు దృష్ట్యా పాలనను రాష్ట్రపతి చేతుల్లోనికి తీసుకోవడమే అత్యవసర పరిస్థితి.
2. 1975 భారతదేశంలో అత్యవసర పరిస్థితి విధించబడింది.

**13. ప్రస్తుతం భారత దేశంలో గల రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సంఖ్య ఎంత?**
A. భారతదేశంలో ప్రస్తుతం 29 రాష్ట్రాలు మరియు7 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి. (AS1)

**14. సార్వత్రిక వయోజన ఓటుహక్కు అనగానేమి? (AS1)**
A. ఎటువంటి వివక్ష చూపకుండా వయోజనులైన అందరికీ ఓటుహక్కును కల్పించడం.

**15. నెహ్రూ ప్రవేశపెట్టిన భూసంస్కరణలేవి? (AS1)**
1. జమిందారీ విధానం రద్దు.
2. కౌలు సంస్కరణలు.
3. భూపరిమితి విధించడం.

**16. DMK ను విస్తరింపుము. (AS1)**
A. ద్రవిడ మున్నేట్ర కజగం.

పాఠం - 19

# రాజకీయ ధోరణుల ఆవిర్భావం:1977-2000

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు

**1. తెలుగుదేశం పార్టీని స్థాపించినది ఎవరు? (AS1)**
A. నందమూరి తారక రామారావు(NTR)

**2. సంకీర్ణ ప్రభుత్వాలు అనగానేమి? (AS1)**
A. ఏ పార్టీకీ మెజారిటీ రానపుడు కొన్ని రాజకీయ పార్టీలు కలిసి ఒక కూటమిగా ప్రభుత్వాన్ని ఏర్పరిస్తే దానిని సంకీర్ణ ప్రభుత్వం అంటారు.

**3. క్రింది సంఘటనలను కాలక్రమంలో అమర్చండి. (AS3)**
**బాబ్రీ మసీదు విధ్వంసం, అత్యవసర పరిస్థితి ముగింపు, రాజీవ్ గాంధీ హత్య, తెలుగుదేశం పార్టీ స్థాపన**
1. 1977 – అత్యవసర పరిస్థితి ముగింపు
2. 1982 – తెలుగుదేశం పార్టీ స్థాపన
3. 1991 – రాజీవ్ గాంధీ హత్య
4. 1992 – బాబ్రీ మసీదు విధ్వంసం .

**4. BLD ని విస్తరింపుము. (AS1)**
A. భారతీయ లోక్ దళ్.

**5. CPI (M) ని విస్తరింపుము. (AS1)**
A. భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్).

**6. DMK ని విస్తరింపుము. (AS1)**
A. ద్రవిడ మున్నేట్ర కజగం.

**7. SAD ని విస్తరింపుము. (AS1)**
A. శిరోమణి అకాలిదళ్.

**8. AASU ని విస్తరింపుము. (AS1)**
A. ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్

**9. పేదలకోసం NT రామారావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏవి? (AS1)**
1. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం
2. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం.

**10. ఆంధ్రుల ఆత్మ గౌరవం కోసం NTR పోరాడిన విధానాన్ని వ్రాయండి. (AS1)**
1. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విముఖతతో ఉన్న రోజులవి.
2. తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని (TDP) స్థాపించారు.
3. ప్రజలతో మమేకమై ఆత్మ విశ్వాసాన్ని నింపాడు.
4. 1983 లో NTR దిగ్విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసాడు.

**11. విధాన పక్షపాతం అంటే ఏమిటి? (AS1)**
A. విధాన పక్షపాతం అనగా ఏదో ఒక భాగస్వామి మద్దతు ఉపసంహరించుకుంటుందన్న భయంతో తీవ్ర మార్పులను తెచ్చే విధానాలను అమలు చెయ్యడానికి సంకీర్ణ ప్రభుత్వం భయపడటం.

**12. భర్త నుండి విడాకులు పొందిన భార్యలకు భరణం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన సంవత్సరం? (AS1)**
A. 1986.

**13. అసోంలో అత్యధికంగా మాట్లాడే భాషలేవి? (AS1)**
A. అస్సామీ, బెంగాలీ

**14. భాక్రానంగల్ ప్రాజెక్టు నుండి అత్యధిక నీటిని పొందే రాష్ట్రమేది? (AS1)**
A. పంజాబ్.

**15. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలివ్వడం కోసం రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండు చేసిన పార్టీ ఏది? (AS1)**
A. అకాలీదళ్.

**16. భారతదేశంలో మొదటి సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహించినదెవరు? (AS1)**
A. VP. సింగ్ (జనతాదళ్)

**17. భారతీయ రైతులపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్న పార్టీ ఏది? (AS1)**
A. భారతీయ లోక్ దళ్.

**18. వెనుకబడిన కులాల అభివృద్ధికై దృష్టి పెట్టిన పార్టీ ఏది? (AS1)**
A. జనతాదళ్.


ఆపరేషన్ బర్గా


అయోధ్యలో బాబ్రీ మసీదు


వి.పి. సింగ్ జనతాదళ్



భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ


సి.పి.ఎమ్


జనసంఘ్

# యూనిట్ - 20
# ప్రపంచ యుద్ధాల తర్వాత ప్రపంచం, భారతదేశం

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు

**1. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత జరిగిన ముఖ్య పరిణామాలేవి? (AS1)**
1. ఐక్యరాజ్యసమితి స్థాపన.
2. ప్రచ్ఛన్న యుద్ధం.
3. వలసలకు విముక్తి.

**2. ఐక్యరాజ్య సమితి చార్టరును రూపొందించిన దేశాలేవి? (AS1)**
A. బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, రష్యా, చైనా.

**3. ఐక్యరాజ్య సమితి స్థాపక సభ్యదేశాలెన్ని? (AS1)**
A. ఐక్యరాజ్య సమితి స్థాపక సభ్యదేశాలు : 54, ప్రస్తుతం సభ్య దేశాలు : 193.

**4. అంతర్జాతీయ న్యాయస్థానం ఎక్కడ ఉంది? (AS1)**
A. ది హేగ్.

**5. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది? (AS1)**
A. జెనీవా.

**6. UNESCO ను విస్తరింపుము. (AS1)**
A. ఐక్య రాజ్యసమితి విద్యా, సాంకేతిక, సాంస్కృతిక సంస్థ.

**7. UNICEF ను విస్తరింపుము. (AS1)**
A. ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి (న్యూయార్క్).

**8. భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశాలేవి? (AS1)**
A. చైనా, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, రష్యా, మరియు అమెరికా.

**9. 'వీటో అధికారం'' అనగానేమి? (AS1)**
1. భద్రతామండలి తీర్మానాన్ని వ్యతిరేకించే అధికారం.
2. ఈ అధికారం భద్రతామండలిలో శాశ్వత సభ్యులకు మాత్రమే ఉంది.

**10. WHO ను విస్తరింపుము. (AS1)**
A. ప్రపంచ ఆరోగ్య సంస్థ.

**11. మూడవ ప్రపంచం అనగానేమి? (AS1)**
1. వలస పాలన నుండి విముక్తి పొందిన ఆసియా, ఆఫ్రికాలోని దేశాలు.
2. ఉదా: వియత్నాం, కొరియా, అంగోలా, ఆఫ్ఘనిస్థాన్ మొ॥వి.

**12. NATO ను విస్తరింపుము. (AS1)**
A. ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ. (NATO-1949) అమెరికా ఏర్పరిచింది.

**13. వార్సా సంధి అనగానేమి? (AS1)**
A. కమ్యూనిస్టు దేశాలతో రష్యా ఏర్పరిచిన సంధి.

**14. గ్లాస్ నోస్త్, పెరిస్త్రోయికా సంస్కరణలను ప్రవేశపెట్టినది ఎవరు? (AS1)**
1. గ్లాస్ నోస్త్, పెరిస్త్రోయికా సంస్కరణలు ప్రవేశ పెట్టడంతో గోర్బచేవ్ రష్యా రాజకీయ చిత్రాన్ని మార్చివేశాడు. .

**15. పరోక్ష యుద్ధాలు అనగానేమి. (AS1)**
A. అగ్ర రాజ్యం తాను ప్రత్యక్షంగా పాల్గొనకుండా చేసే యుద్ధం.

**16. ద్విధృవ ప్రపంచం అనగానేమి? (AS1)**
A. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అమెరికా, రష్యాల నాయకత్వంలో ప్రపంచ దేశాలు విభిన్న భావజాలాలతో రెండు వర్గాలుగా విడిపోయింది. ఈ పరిస్థితిని ద్విధృవ ప్రపంచం అంటారు.

**17. ఏక ధృవ ప్రపంచం అనగానేమి? (AS1)**
A. రష్యా పతనంతో అమెరికా మాత్రమే అగ్ర రాజ్యంగా అవతరించింది. ఈ స్థితిని ఏక ధృవ ప్రపంచం అంటారు.

**18. వలస పాలిత దేశాల విముక్తి అనగానేమి? (AS1)**
1. వలస ప్రాంతాలను వదిలిపెట్టి ఆ ప్రాంతాలకు స్వాతంత్ర్యం ఇవ్వడం.
2. ఉదా: బ్రిటన్ నుండి భారతదేశం స్వాతంత్ర్యం పొందటం.

**19. శిలువ వేయడం అనగానేమి? (AS1)**
A. మేకులతో చేతులు కాళ్ళను శిలువకు కట్టి చంపడం.

**20. పంచశీల అనగానేమి? (AS1)**
A. శాంతి యుత సహజీవనం కోసం చైనా, భారతదేశం చేసుకున్న అయిదు సూత్రాల ఒప్పందం.


ఐక్యరాజ్య సమితి ప్రస్తుత ప్రధాన కార్యదర్శి - అంటోనియో గుటెరస్


యుథాంట్


బాన్ కీ మూన్


జూన్ 1954: పంచశీల ఒప్పందం చేసుకున్న నెహ్రూ, చౌ ఎన్ లై


ఫిడెల్ కాస్ట్రో

పాఠం 21

# సమకాలీన సామాజిక ఉద్యమాలు

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు

**1. అమెరికా పౌర హక్కుల ఉద్యమం ముఖ్య ఉద్దేశ్యమేమి? (AS1)**

A. నల్లజాతి అమెరికన్లను సమానంగా చూడటం.

**2. "పౌర నిరాకరణ" అనగానేమి? (AS1)**

A. వివక్షతో కూడుకున్న చట్టాలను శాంతియుతంగా ఉల్లంఘించడం..

**3. "నాకొక కల ఉంది.." అనే చారిత్రక ప్రసంగం చేసినవారెవరు? (AS1)**

A. మార్టిన్ లూథర్ కింగ్.

**4. SALT ను విస్తరింపుము? (AS1)**

A. వ్యూహాత్మక ఆయుధాల పరిమితి చర్చలు.

**5. SSP ను విస్తరింపుము. (AS1)**

A. సర్దార్ సరోవర్ ప్రాజెక్టు.

**6. NBA ను విస్తరింపుము. (AS1)**

A. నర్మదా బచావో ఆందోళన్.

**7. నర్మదా బచావో ఆందోళన్ నాయకురాలెవరు? (AS1)**

A. మేధా పాట్కర్.

**8. సారా వ్యతిరేక ఉద్యమాన్ని ఎవరు, ఎక్క డ ప్రారంభించారు? (AS1)**

A. 1992లో ఆంధ్ర ప్రదేశ్‌లో దూబగుంటలో రోశమ్మ ప్రారంభించింది.

**9. సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం, 1958 రద్దు చేయడానికి అవకాశాలను పరిశీలించమని నియమించబడిన కమిటీ ఏది? (AS1)**

A. జీవన్ రెడ్డి కమిటీ.

**10. START ను విస్తరింపుము. (AS1)**

A. వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం.

**11. "మానవ హక్కులు" భావనను నిర్వచింపుము (AS1)**

A. పౌరులకు రాజకీయంగా, సామాజికంగా స్వేచ్ఛను, సమానత్వాన్ని కల్పించబడిన హక్కులు.

**12. ఆయుధీకరణ అనగానేమి? (AS1)**

A. యుద్ధాలకు ఆయుధాలను సమకూర్చుకోవడం.

**13. పునరావాసం అనగానేమి? (AS1)**

A. అభివృద్ధి కారణంగా నిర్వాసితులైన ప్రజలకు వేరే ప్రాంతాలలో నివాస సౌకర్యాలు ఏర్పాటు చేయడం.

**14. నష్ట పరిహారం అనగానేమి(AS1)**

A. అభివృద్ధి కారణంగా నిర్వాసితులైన ప్రజలకు తగినంత, గౌరవప్రదమైన నష్టపరిహారం చెల్లించడం

**15. సారా వ్యతిరేకత అనగానేమి. (AS1)**

A. సారా త్రాగే వ్యసనాన్ని రూపుమాపటం.

**16. అమెరికా పౌర హక్కుల ఉద్యమంలో మహిళల పాత్ర ఏమిటి? (AS-1)**

A. మానవ హక్కులు, సమన్యాయం కోసం అమెరికాలో మహిళలు అమెరికా పౌర హక్కుల ఉద్యమంలో చక్కని పాత్ర పోషించారు.

**17. నయా ఉదారవాద విధానం అనగానేమి? (AS-1)**

A. పెట్టుబడిదారీ విధానాలలో వచ్చిన స్వేచ్ఛాయుత మార్కెట్ విధానాలను నయా ఉదారవాద విధానం అంటారు.

**18. సారా వ్యసనాన్ని వ్యతిరేకిస్తూ రెండు నినాదాలు వ్రాయండి? (AS-1)**

1. కల్లు మానండి – కళ్ళు తెరవండి.
2. సారా మానండి – కుటుంబాన్ని కాపాడండి.

**19. అమెరికాలో నల్ల జాతీయులు సిటీ బస్సులు బహిష్కరణ వలన ఏమి జరిగింది? (AS-1)**

1. చట్టాలు నల్లజాతి ప్రజలకు అనుకూలంగా చేయబడ్డాయి.
2. వారు సమాజంలో సమానంగా చూడబడ్డారు.



ఎలిజబెత్ ఎక్ఫోర్డ్ అన్న నల్ల జాతి అమ్మాయి 1957 సెప్టెంబరు 4న లిటిల్ రాక్ స్కూల్‌లో ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్న చిత్రం.



ఆంద్రే సఖరోవ్





భోపాల్ గ్యాస్ దుర్ఘటన సంస్మరణ



మాల్కం ఎక్స్

# పాఠం - 22
# పౌరులు, ప్రభుత్వాలు (సమాచార హక్కు చట్టం, న్యాయసేవా ప్రాధికార సంస్థ)

lesson related videos

## 1 మార్కు ప్రశ్నలు

**1. RTI ను విస్తరింపుము. (AS1)**
A. సమాచార హక్కు చట్టం. (Right To Information Act)

**2. PWD ను విస్తరింపుము. (AS1)**
A. ప్రజా పనుల విభాగం. (Public Works Department)

**3. సమాచార హక్కు చట్టం ఎప్పుడు ఆమోదించబడింది. (AS1)**
A. 2005.

**4. సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం కోరేవారు చెల్లించాల్సిన రుసుము ఎంత? (AS1)**
A. 5 నుండి 10 రూపాయలు

**5. NALSA ను విస్తరింపుము. (AS1)**
A. జాతీయ న్యాయ సేవా ప్రాధికార సంస్థ (National Legal Services Authority).

**6. సమాచారం అనగానేమి? (AS1)**
A. రికార్డులు, డాక్యుమెంట్లు, మెమోలు, ఈ-మెయిల్స్, అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్క్యులర్‌లు, ఆదేశాలు, లాగ్ పుస్తకాలు, ఒప్పందాలు, నివేదికలు, పత్రాలు, నమూనాలు, మోడల్స్ రూపాలలో ఉన్న మెటీరియల్‌ను సమాచారం అంటారు.

**7. పారదర్శకత అనగానేమి? (AS1)**
A. పరిపాలనలో దాపరికం లేక పోవడం.

**8. బాల నేరస్థుల రక్షణ గృహం (జువనైల్ హోం) అనగానేమి? (AS1)**
A. నేరం చేసిన బాలలను ఉంచు రక్షణ గృహం.

**9. CIO ను విస్తరింపుము. (AS1)**
A. ముఖ్య సమాచార అధికారి / Chief Information Officer.

**10. PIO ను విస్తరింపుము. (AS1)**
A. పౌర సమాచార అధికారి / Public Information Officer.

**11. SCIO ను విస్తరింపుము. (AS1)**
A. రాష్ట్ర ప్రధాన సమాచార అధికారి / State Chief Information Officer.

**12. SIO ను విస్తరింపుము. (AS1)**
A. రాష్ట్ర సమాచార అధికారి / State Public Information Officer.

**13. SPIC ను విస్తరింపుము. (AS1)**
A. రాష్ట్ర పౌర సమాచార అధికారి / State Public Information Commissioner.

**14. అడిగిన సమాచారాన్ని ఏ భాషలో ఇవ్వాలి? (AS1)**
A. రాష్ట్ర అధికార భాష లేదా ఇంగ్లీషు లేదా హిందీలో ఇవ్వాలి.

**15. కేంద్ర, రాష్ట్ర సమాచార కార్యాలయాలకు ఎందుకు స్వతంత్ర్య ప్రతిపత్తి ఇవ్వబడింది? (AS1)**
A. పాలనలో పారదర్శకత, నిష్పాక్షికత కోసం స్వతంత్ర ప్రతిపత్తి ఇవ్వబడింది.

**16. 'అప్పీలేట్ అథారిటీ' అనగా నేమి? (AS1)**
A. క్రింది కోర్టు ఇచ్చిన తీర్పు సంతృప్తి కరం కానప్పుడు తీర్పును మార్చవలసిందిగా పై కోర్టుకు నివేదించడం. (లేదా) పౌర సమాచార అధికారి తగిన సమయంలో సంతృప్తికర సమాధానం ఇవ్వనప్పుడు అతని పై అధికారికి నివేదించడం.

**17. రికార్డు అనగానేమి? (AS1)**
A. వ్రాతపూర్వకముగా ఉన్న సమాచారాన్ని రికార్డు అంటారు.

**18. పౌర అధికారి అనగా ఎవరు? (AS1)**
A. ప్రభుత్వంలో విధులు నిర్వర్తిస్తున్న ఎవరైనా అధికారి.

**19. సమాచార హక్కు చట్టం ప్రాథమిక హక్కేనా? (AS-1)**
A. కాదు. ఈ చట్టం భారత పార్లమెంటు కల్పించిన చట్టబద్ధమైన హక్కు.

**20. ఈ ప్రభుత్వ అధికారైనా సమాచారం ఇవ్వనప్పుడు వారిని ఎవరు శిక్షిస్తారు?**
A. రాష్ట్ర పౌర సమాచార కమీషనరు. (AS1)

सूचना का अधिकार
RIGHT TO INFORMATION

సమాచార హక్కు చట్టం గుర్తు



గట్టు శ్వేత




సమాచారహక్కు చట్టం ర్యాలీ

KAKATIYA UNIVERSITY

కాకతీయ విశ్వవిద్యాలయం

न्याय सब के लिए
ACCESS TO JUSTICE FOR ALL

జాతీయ న్యాయ సేవా ప్రాధికార సంస్థ

**21. సమాచార హక్కు చట్టంలో ఎవరు మార్పులు చేయగలరు? (AS-1)**

A. భారత పార్లమెంటు.

**22. జవాబుదారీతనం అనగానేమి? (AS1)**

A. ప్రజలకు భాధ్యత వహించడం.

**23. లోక్‌అదాలత్ అనగానేమి? (AS1)**

A. భారతదేశంలో తగాదాల పరిష్కారానికి ఏర్పరిచిన ప్రత్యామ్నాయ విధానమే లోక్‌అదాలత్.

**24. గృహ హింస అనగానేమి? (AS1)**

A. కుటుంబంలో ఒక వ్యక్తి మరొక వ్యక్తి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం, తిట్టడం, కొట్టడం, హింసించడం. ఉదా: భర్త భార్యను కొట్టడం.




పౌర శిక్షా స్మృతి

**25. సివిల్ కేసులు అనగానేమి? (AS1)**

A. ఆస్థి తగాదాలు, వివాహం, విడాకులు వంటి వివాదాలను సివిల్ కేసులు అంటారు..

**26. మీరు లోక్ అదాలత్‌ను సమర్థిస్తారా? ఎందుకు? (AS1/AS4)**

1. అవును, నేను లోక్ అదాలత్‌ను సమర్థిస్తాను.
2. ఇది భారతదేశంలో ప్రత్యామ్నాయ తగాదాల పరిష్కార విధానం.
3. లోక్ అదాలత్ అనగా “ప్రజల కోర్టు”.

**27. సీనియర్ మరియు జూనియర్ అధికార్ల మధ్య సంభాషణ సమాచారం క్రిందకు వస్తుందా? (AS1)**

A. రాదు. మౌఖిక విషయాలు సమాచారం క్రిందికి రాదు.

## 2 మార్కుల ప్రశ్నలు




**1. లోక్ అదాలత్ లక్ష్యం ఏమి? (AS1)**

1. దీర్ఘకాలం కోర్టులలో ఉన్న కేసులను తక్కువ కాలంలో, ఎటువంటి ఖర్చు లేకుండా లోక్ అదాలత్ పరిష్కరిస్తుంది.
2. లోక్ అదాలత్ ద్వారా అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో శాశ్వతంగా వివాదాలను పరిష్కరించుకోవచ్చు.

**2. గ్రామ పెద్దలు వివాదాలను పరిష్కరించే విధానాలేవి? (AS1)**




1. గ్రామ పెద్దలు పురాతన విధానాలను అనుసరించి వివాదాలను పరిష్కరిస్తారు.
2. వారు స్నేహపూర్వక వాతావరణంలో శాంతియుతంగా పరిష్కరిస్తారు.
3. ఇది సమయాన్ని ఆదా చేసే పద్ధతి.
4. దీనికి ఖర్చు ఉండదు.
5. వారు అంతకు ముందు ఇచ్చిన తీర్పులను అనుసరిస్తారు.

**3. కోర్టులు వివాదాలను పరిష్కరించే విధానాలేవి?**




1. ఆధునిక న్యాయ పద్ధతుల ప్రకారం కోర్టులు వివాదాలను పరిష్కరిస్తాయి.
2. ఇవి క్రమబద్ధమైన పద్ధతిని వివాదాల పరిష్కారంలో అనుసరిస్తాయి.
3. దీనికి అధిక సమయం వెచ్చించాలి.
4. ఇది ఖర్చుతో కూడుకున్నది.
5. భారత శిక్షాస్మృతిని అనుసరించి తీర్పులు ఇవ్వబడతాయి.

**4. ఏ విధమైన సమాచారం ప్రజలకు అందుబాటులో ఉండదు? (AS1/AS4) (Or) సమాచార హక్కుకు గల పరిమితులేమిటి'' చర్చించండి. (AS-4)**




1. భారతదేశ సమగ్రత, ఐక్యతను ప్రభావితం చేసే సమాచారం.
2. పార్లమెంటు / రాష్ట్ర శాసనసభల హక్కులకు భంగం కలిగించే సమాచారం.
3. గోప్యంగా ఉంచాల్సిన విదేశీ ప్రభుత్వాల నుంచి అందిన సమాచారం.
4. ఒక వ్యక్తి జీవితానికి లేదా భౌతిక భద్రతకు భంగం కలిగించే సమాచారం.
5. కేబినెట్ పత్రాలు.

**5. లోక్ అదాలత్‌ల ప్రాముఖ్యత ఏమిటి? (OR) (AS1)**
**ప్రస్తుతం లోక్ అదాలత్ పని తీరు గురించి వ్రాయుము. (AS1/AS4)**

1. 2002 లో లోక్ అదాలత్‌లను (ప్రజాన్యాయ పీఠాలను) ఏర్పాటు చేసారు.
2. న్యాయ కోవిదులు, అధికారుల సమక్షంలో వివాదాలు పరిష్కరిస్తారు.
3. వాది, ప్రతివాదులతో సుహృద్భావ వాతావరణంలో న్యాయ విచారణ చేస్తారు.
4. వాది, ప్రతివాదుల పరస్పర అంగీకారంతో తగాదాలను పరిష్కరించుకోవచ్చు.
5. త్వరితగతిన న్యాయం పొందడానికి లోక్ అదాలత్ ఒక మంచి మార్గం.
6. తగాదాల పరిష్కారానికి భారత్‌లో అనాదిగా అమలులో ఉన్న విధానమిది.
7. అపరిష్కృతంగా ఉన్న కేసులను లోక్ అదాలత్ ముందుకు తీసుకెళ్లవచ్చు.
8. ఖర్చు లేకుండా కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ సహాయపడుతుంది.



**6.“సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి ఉన్న అసలైన స్ఫూర్తిని తెలియచేస్తుంది.” దీనిని మీరు ఎలా సమర్ధిస్తారు? (AS2)**

1. అవును. సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి స్ఫూర్తిని నింపుతుంది.

1. ప్రజాస్వామ్యమనగా ప్రజల యొక్క, ప్రజల కొరకు, ప్రజలచేత జరిపే పాలన.
2. కానీ ప్రస్తుతం అది ప్రజలకు దూరంగా, ప్రజలను కొనుగోలు చేసే విధంగా, ప్రజల భాగస్వామ్యం లేకుండా ఉందని ఆరోపిస్తున్నారు.
3. ప్రజాస్వామ్యంలో ప్రజలు స్వేచ్ఛగా హక్కులను అనుభవిస్తూ, ఆనందంగా ఉండాలి.
4. సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రజలకు ప్రభుత్వం భాద్యత వహించాలి.
5. సమాచార హక్కు చట్టం పారదర్శకతకు, జవాబుదారీ తనానికి దారితీసింది.




**7. సమాచార హక్కు చట్టం వల్ల ప్రభుత్వం పనిని మెరుగు పరచడం, పర్యవేక్షించడం ఎలా సాధ్యం అవుతుంది?**

1. ప్రజలు అడిగే సమాచారాన్ని సమకూర్చడానికి అన్ని ప్రభుత్వ శాఖలు తమ కార్యకలాపాలను రికార్డుల రూపంలో భద్రపరుస్తున్నాయి.
2. భద్రపరచిన సమాచారం ఆధారంగా శాఖల యొక్క పనితీరును ప్రభుత్వం అంచనా వేస్తుంది.
3. పని తీరు అంచనా ఆధారంగా శాఖాధిపతులకు సూచనలు ఇవ్వవచ్చు.
4. తద్వారా ప్రభుత్వం తన పనిని మెరుగు పర్చుకుంటుంది.
5. ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెరుగుతుంది.




**8. న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఏవిధంగా న్యాయ సహాయంకోరే ప్రజలకు సహాయపడుతుందని నీవు భావిస్తున్నావు? (AS2)**

1. బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించడానికి 2002లో న్యాయ సేవా పీఠాలను ఏర్పరిచారు.
2. ఆర్ధిక కారణాల వల్ల ఏ పౌరునికి కూడా న్యాయం లభించకుండా ఉండకూడదన్న ఉద్దేశంతో వేటిని ఏర్పాటు చేశారు.
3. దీనిద్వారా న్యాయ వ్యవస్థ సమాన అవకాశాల ప్రాతిపదికన అందరికీ న్యాయాన్ని అందిస్తుంది.
4. ఇది కోర్టుల బయట పారదర్శక పద్ధతిలో అందరికీ ఆమోదయోగ్యంగా వివాదాలను పరిష్కరించడానికి ఏర్పరిచిన ఒక వ్యవస్థ.



న్యాయ సేవా ప్రాధికార సంస్థ

**9. సమాచార హక్కు చట్టం వల్ల ఉపయోగాలేవి? (AS1)**

1. పరిపాలనలో పారదర్శకతకు సమాచార హక్కు చట్టం తోడ్పడుతుంది.
2. ఇది అవినీతిని, అధికారుల దమననీతిని అరికడుతుంది
3. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడటానికి తోడ్పడుతుంది
4. ఇది సమన్యాయ పాలనకు తోడ్పడుతుంది.

**10. ఏ విధంగా ప్రభుత్వ శాఖలు జవాబుదారీగా ఉంటాయి?(AS1)**

1. సమాచార హక్కు చట్టం వల్ల ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనం పెరుగును.
2. ప్రభుత్వ శాఖల పనితీరు మెరుగుపడుతుంది.
3. ప్రజలు కోరిన సమాచారాన్ని తక్షణమే అందించబడుతుంది.
4. ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుంది.



**11. సమాచార హక్కు చట్టం ప్రకారం ఏ సమాచార అధికారి అయినా సమాచారం ఇవ్వకపోతే జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. మీరు దీనితో ఏకీభవిస్తారా?**

1. అవును. దీనితో నేను ఏకీభవిస్తాను.
2. జరిమానా విధించడం వలన అధికారుల్లో జవాబు దారీతనం పెరుగుతుంది.
3. అవినీతి తగ్గే అవకాశం ఉంటుంది.
4. పరిపాలనలో పారదర్శకత పెరిగి, ప్రజలకు మేలు జరుగుతుంది.
5. జరిమానా భయం వల్ల అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తారు.

**12. లోక్ అదాలత్‌లు ఎటువంటి వివాదాలను పరిష్కరిస్తాయి? (AS1)**

1. వైవాహిక విభేదాలు, భరణానికి సంబంధించిన కేసులు.
2. భర్త, అత్తవారి వేధింపులకు సంబంధించిన కేసులు.
3. గృహ హింస కేసులు.
4. అన్ని రకాల సివిల్ కేసులు.
5. భూ వివాదాలు, చట్టరీత్యా రాజీకి అర్హమైన అన్ని రకాల క్రిమినల్ కేసులు.

## 4 మార్కుల ప్రశ్నలు

**1. "సమాచార హక్కు చట్టం సామాన్యుని చేతిలో శక్తి వంతమైన ఆయుధం" — మీ అభిప్రాయాన్ని వ్రాయండి. (AS2/AS4) (లేదా)**
**సమాచార హక్కు చట్టం గురించి వ్రాయండి. (AS1)**

1. 2005లో సమాచార హక్కు చట్టం పార్లమెంటుచే ఆమోదం పొందింది.
2. అక్టోబరు 2005 నుండి ఈ చట్టం అమలులోకి వచ్చింది.
3. పౌరులకు హక్కులను కల్పిస్తున్న రాజ్యాంగంలోని అంశాల ఆధారంగా ఈ చట్టాన్ని రూపొందించారు.
4. ఈ చట్టం ప్రయోజనాలు ప్రజలు పొందాలంటే ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీ తనం, పౌరుల్లో ప్రశ్నించే తత్వం పెరగాలి.
5. 5 నుండి 10 రూపాయల ఫీజును సమాచారం కోసం చెల్లించాలి.
6. సమాచారం అందించడానికి ఈ చట్టం కాల పరిమితి విధించింది.
7. పౌరులు ఏ ప్రభుత్వాధికారి నుండైనా సమాచారం కోరవచ్చు.
8. ప్రభుత్వ శాఖలను ప్రశ్నించే హక్కును ఈ చట్టం కల్పిస్తుంది.
9. ఇది అవినీతిని నిర్మూలించడమే కాక ప్రభుత్వ శాఖలలో జవాబుదారీ తనాన్ని పెంచుతుంది.

**2. . దేశంలోని వివిధ ప్రభుత్వ శాఖల నుంచి ఏ పౌరుడికైనా సమాచారం అందుబాటులో ఉండేలా చెయ్యడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి? (AS4)**

1. అక్టోబరు 2005 నుండి సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చింది.
2. అన్ని ప్రభుత్వ విభాగాలు పౌర సమాచార అధికారిని నియమించాలి.
3. ప్రతీ పౌర సమాచార అధికారి రికార్డులను నిర్వహించాలి.
4. ప్రభుత్వ అధికారి నుండి ఏ పౌరుడైనా సమాచారాన్ని కోరవచ్చు.
5. 30 రోజులలోగా కోరిన సమాచారాన్ని అందించాలి.
6. సమాచారం కోరిన వ్యక్తి అధికారి ఇచ్చిన సమాధానంతో సంతృప్తి చెందక పోతే జిల్లా అధికారులను సంప్రదించవచ్చు.
7. రాష్ట్ర పౌర సమాచార అధికారికి అన్ని విభాగాల పౌర సమాచార అధికారులు లోబడి ఉండాలి.
8. రాష్ట్ర పౌర సమాచార అధికారి కేంద్ర పౌర సమాచార అధికారికి జవాబుదారీగా ఉండాలి.
9. దేశంలో వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఏ పౌరునికైనా సమాచారం అందుబాటులో ఉండేలా చెయ్యడానికి పై చర్యలు తీసుకోవాలి.


స.హ చట్టాన్ని సద్వినియోగం చేసుకోండి

యాకుత్‌పురా, న్యూస్‌లైన్: రాజ్యాంగం ప్రవేశపెట్టిన సమాచార హక్కు చట్టాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని స.హ చట్టాన్ని సద్వినియోగం చేసుకోండి సమాచార హక్కు పోరాట నాయకుడు సి.జె. కరీరా పేర్కొన్నారు. కోవా, పుకార్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మొఘల్‌పురా ఉర్దూఘర్‌లో ప్రిన్సిపాలెస్ అండ్ అప్లికేషన్స్ అనే అంశంపై వర్క్ షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం రాజ్యాంగం ప్రవేశపెట్టిన సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ప్రజలందరు చైతన్య వంతులు కావాలన్నారు. సమాచార హక్కు చట్టంపై కోవా ఆధ్వర్యంలో ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుంచి 1 గంటల వరకు వర్క్‌షాపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవా డైరెక్టర్ డాక్టర్ మాజాద్ హుస్సేన్, కోవా కోశాధికారి నవీద్‌బాసు, రాష్ట్ర కో ఆర్డినేటర్ నసీర్ సిద్ధిఖీ తదితరులు పాల్గొన్నారు.

స.హ. చట్టానికి చెందిన వార్తా పత్రిక క్లిప్పింగ్


RTI movement holds candle protest against corruption

SAMEER SHOWKIN | APRIL 24

Srinagar: The J&K Right to Information Movement (J&KRTI) along with other non-government organizations Sunday held candle-light demonstrations against corruption in the state.

Addressing the rally, J&K RTI president, Dr Muzzafar Bhat urged government to implement Lokayukta type of bill in Kashmir.

Bhat said that the 'Locpal bill' can't be implemented in Kashmir as per article 370. "But we appeal the government to pass the same sort of bill in the state to stop the corruption in the state.

Bhat also said the people of Kashmir should be treated same as the people of India. "We cannot be treated as second class citizens when it comes to combat corruption with serious legislation"

Muzzafar urged for the creation of 'Joint Drafting Committee' that should comprise the best legal minds of J&K and relevant cabinet ministers, a nominee from civil societies and retired justices and other anti-corruption experts.

Muzzafar was flanked by the senior vice president of Awami National Conference Muzzafar Ahmad Shah. Shah has already announced valley wide protests against corruption. Both Shah and Bhat recommended for Lokayukta type legislation.

The activists were demanding that the corrupt people who are sitting in the higher ranks should be punished and detained under PSA.

RTI activist from Dalgate said there is a lot of embezzlement going in the save Dal project. "These officials have made this land a hell. They are all corrupt."

They threatened the authorities to stop the corruption in the state otherwise they have to face serious consequences of it.

They later moved towards Lal Chowk with candles in their hands to protest against corruption in the State.

స.హ. చట్టానికి చెందిన వార్తా పత్రిక క్లిప్పింగ్



బాల నేరస్థుల రక్షణ గృహం




Rti - 24 August 2013 | RTI 2005 -యానిమేషన్ | RTI Application వీడియో | RTI వీడియో Part -1 | RTI వీడియో

## పట నైపుణ్యాలు — (AS- 5)

**i. క్రింది పటాన్ని పరిశీలించి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**




**1. ఆసియా ఖండానికి భారతదేశం ఏ దిక్కులో కలదు?**
జ. దక్షిణ దిక్కులో కలదు.

**2. భారతదేశానికి దక్షిణంగా గల మహా సముద్రం ఏది?**
జ. హిందూమహా సముద్రము.

**3. జీవం లేని ఖండం ఏది?**
జ. అంటార్కిటికా.

**4. దక్షిణ ధృవాన్ని ఆవరించిన భూస్వరూపం పేరేమి?**
జ. అంటార్కిటికా ఖండము.

**5. యూరేషియాలోని ఖండాలు ఏవి?**
జ. యూరప్ మరియు ఆసియా.

**6. అక్షాంశాల ఉపయోగం ఏమిటి?**
1. ప్రదేశాల ఉనికిని తెలుసుకోవచ్చు.
2.శీతోష్ణస్థితిని, పగటి కాలంలో తేడా తెలుసుకోవచ్చు.
3.ప్రదేశాల మధ్య గల దూరాన్ని తెలుసుకోవచ్చు.

**ii. మ్యాపును పరిశీలించి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**




**1. దక్కన్ పీఠభూమి ఉత్తర సరిహద్దు పర్వతాలు ఏవి?**
జ. సాత్పూరా పర్వతాలు.

**2. తూర్పు కనుమలు, పశ్చిమ కనుమలకు మధ్య గల భూ స్వరూపము ఏది?**
జ. దక్కన్ పీఠభూమి.

**3. హైదరాబాద్ ఏ భూ స్వరూపంలో ఉంది?**
జ. దక్కన్ పీఠభూమి.

**4. వింధ్య, సాత్పూరా పర్వతాల మధ్య గల నది ఏది?**
జ. నర్మదా నది.

**5. వివిధ వృక్ష, జీవ జాతులకు పేరొందిన దీవులేవి?**
జ. లక్షదీవులు.

**iii. క్రింది పటాన్ని పరిశీలించి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**




**1. భారతదేశం ఉత్తర దక్షిణాలుగా ఏ అక్షాంశాల మధ్య గలదు?**
జ. భారత దేశం 8° 4' – 37° 6' ఉత్తర అక్షాంశాల మధ్య ఉంది.

**2. భారత్, మయన్మార్ లతో సరిహద్దు గల దేశం?**
జ. బంగ్లాదేశ్

**3. భారత దేశానికి మధ్యగా పోయే అక్షాంశం ఏది?**
జ. కర్కటరేఖ

**4. భారతదేశం తూర్పు పడమరలుగా ఎన్ని కిలోమీటర్లు కలదు?**
జ. 2933 కిలోమీటర్లు

**5. భారతదేశానికి అత్యంత ఉత్తరంగా గల అక్షాంశం ఏది?**
జ. భారత దేశం 37° 6' ఉత్తర అక్షాంశం.

**6. భారతదేశంతో భూసరిహద్దు పంచుకుంటున్న దేశాలెన్ని? అవి ఏవి?**
జ. ఆరు దేశాలు అవి పాకిస్తాన్, చైనా, నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, మ్యాన్ మార్.

**iv. మ్యాపును పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయండి. (MCQ)**




**1. భారతదేశపటములో 'C' చే గుర్తింపబడిన నగరమేది?**
A) కోల్ కతా B) ముంబాయి C) ఢిల్లీ D) జైపూర్

**2. పటంలో 'A' సూచించిన భౌగోళిక స్వరూపం ఏది?**
A) కన్యాకుమారి B) రాణ్ ఆఫ్ కచ్
C) థార్ ఎడారి D) జమ్ము కాశ్మీర్

**3. పటంలో 'D' సూచించు రాష్ట్రం ఏది?**
A) కేరళ B) తమిళనాడు C) తెలంగాణ D) కర్ణాటక

**4. పటంలో 'B' సూచించు దేశం ఏది?**
A) చైనా B) బంగ్లాదేశ్ C) నేపాల్ D) భూటాన్

**జవాబులు:**
1. A, 2. C, 3. B, 4. C.

# యూనిట్ - 2
# అభివృద్ధి భావనలు

## సమాచార నైపుణ్యాలు — (AS- 3)

**i. దిగువ పట్టిక ను పరిశీలించి ప్రశ్నలకు సమాధానము వ్రాయుము: (AS-3)**

| రెండు దేశాలను పోల్చడం | | | | | | |
|---|---|---|---|---|---|---|
| దేశం | 2001సం.లో పౌరుల నెలసరి ఆదాయాలు (రూపాయలలో) | | | | | |
| | I | II | III | IV | V | సగటు |
| దేశం"క' | 9500 | 10500 | 9800 | 10000 | 10200 | 10,000 |
| దేశం "గ' | 500 | 500 | 500 | 500 | 48000 | 10,000 |

**1. ఏ దేశంలో ప్రజల సగటు ఆదాయాలు సమానంగా ఉన్నాయి?**
A. దేశం "క".

**2. ఏ దేశంలో ప్రజలు సంతోషంగా జీవిస్తారు?**
A. దేశం "క".

**3. ఏ దేశంలో ఆదాయ అంతరాలు ఎక్కువగా ఉన్నాయి?**
A. దేశం "గ"

**4. నీవు ఏ దేశంలో నివసించాలనుకుంటావు? ఎందుకు?**
A. దేశం "క". ఎందుకనగా ఈ దేశంలో ఆదాయ అంతరాలు లేవు.



ఆర్థికాభివృద్ధి

**2. దిగువ పట్టికను పరిశీలించి ప్రశ్నలకు సమాధానమిమ్ము: (AS-3)**

| కొన్ని రాష్ట్రాల తలసరి ఆదాయం | |
|---|---|
| రాష్ట్రం | తలసరి ఆదాయం(2012) రూ.లలో |
| పంజాబ్ | 78,000 |
| హిమాచల్ ప్రదేశ | 74,000 |
| బీహార్ | 25,000 |

**1. తలసరి ఆదాయంలో మెరుగైన స్థితిలో ఉన్న రాష్ట్రమేది?**
జ. పంజాబ్.

**2. మానవాభివృద్ధి సూచికలో హిమాచల్ ప్రదేశ్ పంజాబ్ కంటే ఎందుకు మెరుగుగా ఉంది?**
జ. హిమాచల్ ప్రభుత్వం విద్య, బాలికల విద్య, అక్షరాస్యత, మహిళా సాధికరత, వైద్య సదుపాయాలపై అధికంగా దృష్టి పెట్టింది. కనుక హిమాచల్ ప్రదేశ్ పంజాబ్ కంటే మెరుగైన స్థానంలో ఉంది.



ధనికులు, పేదలు ఉన్న దేశం

**3. దిగువ పట్టికను పరిశీలించి ప్రశ్నలకు సమాధానమిమ్ము: (AS-3)**

| 2013లో భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు | | | | | |
|---|---|---|---|---|---|
| దేశం | తలసరి ఆదాయం $ | ఆయుః ప్రమాణం సం.లలో | సగటున బడిలో గడిపిన సం.లు | పాఠశాల విద్యలో ఉండే సం.లు | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| భారతదేశం | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్థాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

**1. మానవాభివృద్ధిలో మెరుగైన స్థానంలో ఉన్న దేశం?**
జ. శ్రీలంక.

**2. మానవాభివృద్ధి నివేదికలో భారతదేశ స్థానం ?**
జ. 136.

**3. మానవాభివృద్ధి ఒకే స్థానంలో గల దేశాలు?**
జ. పాకిస్థాన్, బంగ్లాదేశ్.

**4. ఆయుః ప్రమాణ సూచికలో మెరుగైన స్థానంలో గల దేశమేది ?**
జ. శ్రీలంక.

**5. మానవాభివృద్ధి సూచిక ప్రకారం తక్కువ అభివృద్ధి చెందిన దేశమేది?**
జ. నేపాల్.

4. దిగువ పట్టిక ను పరిశీలించి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము: (AS-3)

| హిమాచల్ ప్రదేశ్ లో ప్రగతి | | | | |
|---|---|---|---|---|
| | హిమాచల ప్రదేశ్ | | భారతదేశం | |
| | 1993 | 2006 | 1993 | 2006 |
| (6 సంవత్సరాలు మించిన) ఆడపిల్లల్లో 5 సం.ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం | 39 | 60 | 28 | 40 |
| (6 సంవత్సరాలు మించిన) మగపిల్లల్లో 5 సం.ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం | 57 | 75 | 51 | 57 |




1. ఆడపిల్లలలో ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం ఎక్కడ ఎక్కువగా ఉంది?
   A. హిమాచల్ ప్రదేశ్ లో .
2. మగపిల్లలలో ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం ఎక్కడ ఎక్కువగా ఉంది?
   A. హిమాచల్ ప్రదేశ్ లో.
3. పై ప్రామాణికాలలో భారతదేశం కంటే హిమాచల్ ప్రదేశ్ ఎందుకు ముందు ఉంది?
   A. హిమాచల్ ప్రదేశ్ ప్రజల పిల్లల విద్యపై అత్యధికప్రాధాన్యత ఇవ్వడం.
   హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం కూడా అత్యధిక మొత్తాన్ని విద్య పై ఖర్చు చేయడం

5. క్రింది పట్టికను పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానమిమ్ము: (AS-3)

| కొన్ని రాష్ట్రాలకు సంబంధించి కొన్ని తులనాత్మక గణాంకాలు | | | |
|---|---|---|---|
| రాష్ట్రం | శిశుమరణాలు వెయ్యికి( 2006) | అక్షరాస్యత శాతం (%) (2011) | నికర హాజరు శాతం(2006) |
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచలప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |



అభివృద్ధి లక్ష్యాలు

1. 2006లో పంజాబ్ లో శిశు మరణాల రేటు ఎంత? జ. 42
2. 2006లో నికర హాజరు శాతంలో మెరుగైన స్థానంలో ఉన్న రాష్ట్రం?
   జ. హిమాచల్ ప్రదేశ్
3. అన్ని రంగాలలో మెరుగైన స్థానంలో రాష్ట్రమేది? జ. హిమాచల్ ప్రదేశ్
4. ఏ రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడి ఉంది? జ. బీహార్.
5. శిశు మరణాల రేటు అత్యధికంగా గల రాష్ట్రం? జ. బీహార్
6. హిమాచల ప్రదేశ్ యొక్క నికర హాజరు శాతం ఎంత? జ. 90.
7. ఏ రాష్ట్రం యొక్క అక్షరాస్యత, తలసరి ఆదాయం తక్కువగా ఉన్నాయి?
   జ. బీహార్
8. పై పట్టికను అనుసరించి ఏ రాష్ట్రం వెనుకబడి ఉంది?
   జ. బీహార్.

## పట నైపుణ్యాలు — (AS- 5)




i. దేశాల అభివృద్ధిని సూచించు పటాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానమిమ్ము:

1. అభివృద్ధి చెందిన దేశాలను రెండిటిని పేర్కొనుము.
   A. యు.ఎస్.ఎ.,ఇంగ్లండ్, ఫ్రాన్స్.
2. మధ్య ఆదాయ దేశాలను రెండింటిని రాయండి?
   A. భారతదేశం, చైనా, వియత్నాం, దక్షిణ ఆఫ్రికా.
3. వెనుక బడిన దేశాలేవి?
   A. పాకిస్థాన్, ఇథియోపియా..
4. రష్యా ఏ వర్గానికి చెందినది?
   A. అభివృద్ధి చెందిన దేశం.

# పాఠం – 4
# భారతదేశ శీతోష్ణస్థితి

## సమాచార నైపుణ్యాలు – (AS- 3)

**I. క్రింది క్లైమటో గ్రాఫ్ ను పరిశీలించి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము. (AS3)**




**i. ఈనెలలో అత్యధిక వర్షపాతం నమోదవుతుంది?**

జ. ఆగస్టు

**ii. ఏ నెలలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదవుతుంది?**

జ. మే.

**iii. ఏ నెలలో తక్కువ ఉష్ణోగ్రత నమోదవుతుంది?**

జ. డిసెంబర్.

**iv. జూన్, అక్టోబరుల మధ్య అత్యధిక వర్షపాతము ఎందుకు నమోదవుతుంది?**

జ. నైరుతి ఋతుపవనాల ఆగమనం వల్ల.

**v. మార్చి, మే నెలల మధ్య ఉష్ణోగ్రత ఎందుకు ఎక్కువ?**

జ. ఆ నెలలో భారతదేశంలో వేసవికాలం కనుక.

**vi. ఉష్ణోగ్రత, వర్షపాతాలలో మార్పుకు కారణమవుతున్న భౌగోళిక లక్షణములను వ్రాయుము.**

1. హైదరాబాదు దక్కను పీఠభూమిలో ఉంది.
2. పశ్చిమ కనుమలు, అరేబియా సముద్రాల మధ్య భూమికి, నీటికి గల సంబంధం.
3. నైరుతీ ఋతుపవనాల గమనం.

**II. క్రింది క్లైమటో గ్రాఫ్ ను పరిశీలించి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము. (AS3)**




**i. పై క్లైమోగ్రాపులో ఇచ్చిన సమాచారమేమి?**

జ. లేహ్ ప్రాంత ఉష్ణోగ్రత, వర్షపాతము.

**ii. క్లైమోగ్రాఫ్ అనగానేమి?**

జ. ఒక ప్రాంతం యొక్క నెలసరి ఉష్ణోగ్రత, వర్షపాతం సరాసరిని చూపు గ్రాపు.

**iii. లేహ్ ఎక్కడ ఉంది?**

జ. జమ్ము కాశ్మీర్ లో ఉంది.

**iv. లేహ్ లో నమోదయిన అత్యధిక ఉష్ణోగ్రత ఎంత?**

జ. 25° C.

**v. ఏ నెలలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయింది?**

A. జూలై , ఆగష్టు.

**vi. జూలై ఆగష్టులలో ఉష్ణోగ్రత ఎందుకు ఎక్కువగా ఉంది?**

జ. జమ్మూ కాశ్మీరుకు నైరుతీ రుతుపవనాలు జూలై నాటికి చేరుకుంటాయి.

**vii. వర్షపాతాన్ని కొలిచే ప్రమాణమేమి?**

జ. మి.మీ/ సెం.మీ.

## పట నైపుణ్యాలు – (AS- 5)

**1. మ్యాపును పరిశీలించి క్రింది ప్రశ్నలకు జవాబిమ్ము.**




**i. నైరుతి ఋతుపవనాలు ఏ రాష్ట్రంలో ముందుగా ప్రవేశిస్తాయి?**

A. కేరళ.

**ii. నైరుతి ఋతుపవనాలు గుజరాత్ కు ఎప్పుడు చేరుకుంటాయి?** A. జూన్ 15.

**iii. పటంలో చూపబడిన ఋతుపవనాలు ఏవి?**

A. నైరుతి ఋతుపవనాలు .

**iv. నైరుతి ఋతుపవనాలు ఎప్పుడు ప్రారంభమవుతాయి?**

A. జూన్ మెదటి లేదా రెండవ వారం.

**2. మ్యాపును పరిశీలించి క్రింది ప్రశ్నలకు జవాబిమ్ము.**




**1. ఏ రాష్ట్రంలో 15°C ఉష్ణోగ్రత నమోదవుతుంది?**

జ. రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, అసోం.

**2. కర్ణాటక, తమిళనాడులలో 20°C ఉష్ణోగ్రతను వృత్తాలలో ఎందుకు సూచించారు?**

జ. నీలగిరి పర్వతాలు ఉండుట వలన.

**3. అరుణాచల ప్రదేశ్ నుండి కాశ్మీరు వరకు 10°C ఉష్ణోగ్రత ఎందుకు నమోదవుతుంది?**

జ. ఈ రాష్ట్రాలు హిమాలయాల్లో ఉన్నాయి కనుక.

**4. ఈ పటం ఏ సమాచారాన్ని తెలుపుతోంది?**

జ. జనవరిలో భారతదేశంలో సగటు ఉష్ణోగ్రతలు.

# పాఠం - 6
# ప్రజలు

## సమాచార నైపుణ్యాలు — (AS- 3)

**I. జనాభా పిరమిడ్ ను పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానము వ్రాయుము. (AS3)**




**1. పై జనాభా పిరమిడ్ నందు పిల్లల శాతం ఎంత?**
A. దాదాపు 30%.

**2. పై పిరమిడ్ లో నీవు ఏమి గమనించావు?**
A. భారత దేశంలో యువకుల జనాభా ఎక్కువ.

**3. ఏ గ్రూపులో అత్యధిక జనసంఖ్య ఉంది?**
A. 0-5 వయసు గ్రూపు.

**II. క్రింది గ్రాపును పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానము వ్రాయుము. (AS3)**




**1. ఏ సంవత్సరంలో లింగ నిష్పత్తి ఎక్కువగా ఉంది?**
జ. 1951 లో.

**2. పై గ్రాఫ్ దేనిని తెలియజేస్తుంది?**
జ. 1951 – 2011 భారతదేశంలో లింగ నిష్పత్తి.

**3. ఏ సంవత్సరంలో తక్కువ లింగ నిష్పత్తి నమోదైంది?**
జ. 1991.

**4. లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?**
జ. జనాభాలో ప్రతీ వెయ్యి మంది పురుషులకూ ఉండే స్త్రీల సంఖ్య ఆధారంగా లెక్కిస్తారు.

**5. మహిళల సంఖ్య 935 ఎన్నిసార్లు దాటింది?**
జ. 3 సార్లు.

**6. లింగ నిష్పత్తి తగ్గడానికి కారణాలేవి?**
జ. మూఢనమ్మకాలు, వరకట్నం, మగపిల్లలు కావలనుకోవడం, సమాజంలో పురుషాధిక్యత. మొ.వి.

**III. క్రింది పోస్టర్లను పరిశీలించి నీ విశ్లేషణ వ్రాయుము.**




1. పై పోస్టర్లు జనాభా పెరుగుదల వల్ల కలిగే అనర్థాలను తెలుపుతున్నాయి.
2. చిన్న కుటుంబమే ఆదర్శ కుటుంబం.
3. పెద్ద కుటుంబం భారం.
4. తక్కువ జనాభాతో చక్కని అభివృద్ధి సాధించగలం.
5. స్త్రీ, పురుష సమానత్వం దిశగా అడుగులు వేయాలి.

**IV. క్రింది గ్రాపును పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానము వ్రాయుము. (AS3)**




**1. ఏ సం||రంలో జనాభా పెరుగుదల తక్కువ నమోదైంది?**
జ. 1921 సంవత్సరంలో.

**2. ఈ సంవత్సరం నుండి జనాభా క్రమంగా పెరిగింది?**
జ. 1921 సంవత్సరం నుండి.

**3. స్వాతంత్ర్యం తరువాత జనాభా పెరుగుదలకు కారణమేమి?**
జ. అభివృద్ధి చెందిన వైద్య సదుపాయాలు, జననాల రేటు పెరుగుదల, మరణాల రేటు తగ్గడం మొ.వి

**4. 1921 ను గొప్ప విభాజక సంవత్సరం అని ఎందుకు అంటారు?**
జ. 1921 కు ముందు 1931 తరువాత జనాభా క్రమంగా పెరిగింది. 1921లో మాత్రమే తగ్గింది.

**5. జనగణన ఎన్ని సార్లు జరిగింది?**
జ. 15 సార్లు.( 1872, 1881 నుండి 2011 వరకు)

**6. స్వాతంత్ర్యానికి పూర్వం, తరువాత భారతదేశ జనాభాలో ఏ మార్పును నీవు గమనించావు?**
జ. స్వాతంత్ర్యానికి పూర్వం జనాభా పెరుగుదల తక్కువ. స్వాతంత్ర్యం తరువాత జనాభా వేగంగా పెరిగింది.

**7. ఎన్ని సంవత్సరాలకొకసారి జనగణన చేయబడుతుంది?**
జ. పది సంవత్సరాల కొకసారి.

# యూనిట్ - 8
# ప్రజలు - వలసలు

## సమాచార నైపుణ్యాలు — (AS- 3)

**i. గ్రాఫును పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము. (AS-3)**




1. **1961-71 మధ్య కాలంలో నగర జనాభా ఎంత మేరకు పెరిగింది.** జ. 31 మిలియన్లు.
2. **1981-91 మధ్య __ % సహజ పెరుగుదల ఉంది?** జ. 62%
3. **1991-2001 మధ్య కాలంలో ___ % వలసల వల్ల పెరుగుదల ఉంది?** జ. 20%.
4. **1981-91 ___ % గ్రామీణ ప్రంతాలను పట్టణ ప్రాంతాలుగా ప్రకటించడం వల్ల పెరిగింది?** జ. 14%.

**ii. దిగువ పట్టికను పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానము ఇమ్ము. (AS-3)**

| పేరు | గత ఆరు నెలలుగా నివాసమున్న ప్రాంతం | జన్మస్థలం |
|---|---|---|
| సింధు | రాజమండ్రి | కాకినాడ |
| గ్రేస్ ఓబియా | హైదరాబాద్ | విజయవాడ |
| అలీ (NRI) | న్యూఢిల్లీ | లండన్ |
| రామయ్య | కర్నూలు | మొగలిదూరి |

1. **సింధు వలస కార్మికురాలా?**
   జ. అవును. ఆమె గత ఆరు నెలలుగా రాజమండ్రిలో నివాసం ఉంది.
2. **వీరిలో అంతర్జాతీయ వలసదారు ఎవరు?**
   జ. అలీ.
3. **రాష్ట్రం లోపల వలసదారు ఎవరు?**
   జ. రామయ్య మరియు సింధు.
4. **జాతీయ వలస దారు ఎవరు?**
   జ. గ్రేస్ ఓబియా.
5. **అంతర్జాతీయ వలసలను నియంత్రించు చట్టం ఏది?**
   జ. భారత వలసల చట్టం, 1983.

**iii. క్రింది 'పై' గ్రాపును బార్ గ్రాఫ్ గా మార్చుము. (AS-3)**




భారతదేశంలో కాలానుగుణ వలస దారుల నేపథ్యం, 2007-08

**Ans. బార్ గ్రాఫ్:**




2007-08 భారతదేశంలో కాలానుగుణ వలసదారుల నేపథ్యం

**'పై' బార్ గ్రాఫ్ పై మీ పరిశీలనను రాయండి.**

1. 2007-08లో SC లలో కాలానుగుణ వలస 19%, ST లలో 23%, ఓబిసిలలో 40% మరియు ఇతరులలో 18%.
2. OBC లలో ఎక్కువ వలస నమోదయింది.
3. ఇతరులలో తక్కువ వలస నమోదయింది.
4. మొత్తం వలసలలో SC, ST ల వలస 42%.
5. ఇది SC, ST లలో వెనుకబాటు తనాన్ని చూపుతుంది.

**ప్రశ్నలు:**

1. **'పై' గ్రాపు ఏమి తెలుపుతుంది?**
   జ. 2007-08 భారతదేశంలో కాలానుగుణ వలస దారుల సామాజిక నేపథ్యాన్ని తెలుపుతుంది.
2. **ఏ సామాజిక వర్గంలో 23% కాలానుగుణ వలస నమోదయింది?**
   జ. ST.

# యూనిట్ - 12
# సమానత - సుస్థిర అభివృద్ధి

## సమాచార నైపుణ్యాలు — (AS- 3)

**i. దిగువ పిరమిడ్ ను పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానము వ్రాయుము.** (AS3)




**భారతదేశంలో వార్షిక ఆదాయం ఆధారంగ కుటుంబాల పంపిణీ(2010 సర్వే)**

**1. నిమ్న వర్గాలు అనగా ఎవరు?.**
A. పేద ప్రజలు.

**2. దిగువ మధ్య తరగతి వారి ఆదాయ పరిమితి ఎంత?.**
A. రూపాయలు 1.5–3.4 లక్షలు

**3. భారతదేశంలో ధనిక కుటుంబాలు ఎన్ని కలవు?**
A. 3 మిలియన్లు

**4. పై పిరమిడ్ నుండి నీవు ఏమి తెలుసుకున్నావు?**
A. ధనికులు తక్కువ సంఖ్యలో ఉన్నారు. కానీ వారి ఆదాయం ఎక్కువ. పేద ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు, వారి ఆదాయం అతి తక్కువ

**ii. బార్ గ్రాఫ్ ను పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానము వ్రాయుము.** (AS3)




**1. పై గ్రాపు గురించి వ్యాఖ్యానించుము.**
A. ధనికులు తక్కువ సంఖ్యలో ఉన్నారు. కానీ వారి సంపద ఎక్కువ.

**2. పై గ్రాఫ్ ఏమి తెలియజేస్తుంది?**
A. భారతదేశంలో శత కోటీశ్వరులకు ఉన్న మొత్తం సంపద (బిలియన్ రూ॥లలో)

**3. 1996 లో భారతదేశంలో బిలియనీర్ల సంఖ్య?**
A. 212 బిలియన్ రూ॥లు.

**4. భారతదేశంలో ఆదాయ సమపంపిణీ జరిగిందా?**
A. లేదు. సంపద సమంగా పంపిణీ కాలేదు. అందువలనే ఎక్కువ మంది ప్రజలు తక్కువ ఆదాయంతో పేదవారుగా ఉన్నారు.

**iii. బార్ గ్రాఫ్ ను పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానము వ్రాయుము.** (AS3)




**1. పై గ్రాపు దేనిని తెలియజేస్తుంది?**
A. బిలియనీర్ల సంఖ్య పెరుగుదలను.

**2. 2011లో భారతదేశంలో బిలియనీర్ల సంఖ్య?**
A. 55.

**3. భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశమని ఎలా చెప్పగలవు?**
A. భారతదేశంలో బిలియనీర్ల సంఖ్య క్రమంగా పెరుగుతున్నది.

నర్మదా బచావో ఆందోళన్ వీడియో

భారతదేశం రాష్ట్రాలు, రాజధానులు తెలుగు PDF

ఎండోసల్ఫాన్ వీడియో

సుస్థిరాభివృద్ధి –పర్యావరణం వీడియో

సమానత - సుస్థిరాభివృద్ధి PPT

నర్మదా బచావో ఆందోళన్ వీడియో

# యూనిట్ - 15
# వలసపాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు

## సమాచార నైపుణ్యాలు — (AS- 3)

i. క్రింది పోస్టరుపై వ్యాఖ్య వ్రాయుము. (AS3)




A. "పాత ప్రపంచాన్ని నిర్మూలిద్దాం. కొత్త ప్రపంచాన్ని నిర్మిద్దాం."

ii. క్రింది చిత్రంపై వ్యాఖ్యానించుము. (AS3)



1. ప్రజలకు, పర్యావరణానికీ ఏజెంట్ ఆరంజ్ హానిచేస్తుంది.
2. దీనిని ఉపయోగించడం క్షమించరాని దుశ్చర్య.

## పట నైపుణ్యాలు — (AS- 5)

i. పటాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానమిమ్ము



పటం 1 : 1914 లో వలస పాలిత ప్రాంతాలు

1. ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని బ్రిటన్ యొక్క ఒక్కొక్క వలసను గుర్తించుము.
   ఆసియా దేశము : ఇండియా, పాకిస్తాన్.
   ఆఫ్రికా దేశము : ఈజిప్ట్, నైజీరియా.
2. ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని హాలండ్ యొక్క ఒక్కొక్క వలసను గుర్తించుము.
   ఆసియా దేశము : ఇండోనేషియా.
   ఆఫ్రికా దేశము: కేప్ టౌన్, అంగోలా.
3. ఆసియా, ఆఫ్రికా ఖండాలలో ఫ్రాన్స్ యొక్క ఒక్కొక్క వలసను గుర్తించుము .
   ఆసియా దేశము : వియత్నాం
   ఆఫ్రికా దేశము : అల్జీరియా
4. ఏ దేశానికీ వలసలు కాని ఒక ఆఫ్రికా దేశాన్నీ,రెండు ఆసియా దేశాలను గుర్తించండి.
   ఆసియా : చైనా, ఆఫ్ఘనిస్తాన్, సౌదీ అరేబియా, ఇరాన్.
   ఆఫ్రికా : ఇథియోపియా, లైబీరియా
5. ఆస్ట్రేలియా ఎవరి వలస పాలనలో ఉంది?
   జ. బ్రిటన్.

ii. పటాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబిమ్ము.



1. పటంలో చూపబడిన దేశాన్ని గుర్తించండి.
   జ. వియత్నాం.
2. ఆ దేశ రాజధాని ఏది ?
   జ. హనోయి.
3. వియత్నాంను ఆక్రమించిన దేశమేది?
   జ. ఫ్రాన్స్.
4. వియత్నాం ఏ ఖండంలో ఉంది?
   జ. ఆసియా.

# యూనిట్ - 17
# స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం

## సమాచార నైపుణ్యాలు – (AS- 3)

**i. పట్టికను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

| క్ర.సం | సం॥రం | ముఖ్య సంఘటనలు |
|---|---|---|
| 1 | 1959 | నేపాల్‌లో మొదటి ఎన్నికలు. |
| 2 | 2007 | నేపాల్‌లో రాజరికం రద్దు. |
| 3 | 1946 | భారత్‌లో రాజ్యాంగ సభ ఏర్పాటు. |
| 4 | 1949 | భారత్‌లో రాజ్యాంగం ఆమోదింప బడడం. |
| భారత రాజ్యాంగ ముసాయిదా ప్రతి : 315 ఆర్టికల్స్, 8 షెడ్యూళ్ళు | | |

**1. నేపాల్‌లో రాజరికం రద్దు చేయబడిన సంవత్సరమేది?**

జ. 2007.

**2. భారత రాజ్యాంగం ఎప్పుడు ఆమోదింపబడింది?**

జ. 1949.

**3. 1959లో నేపాల్‌లో ఏం జరిగింది?**

జ. మొదటిసారి ఎన్నికలు జరిగాయి.

**4. ముసాయిదా కమిటీకి అధ్యక్షుడు ఎవరు?**

జ. డాక్టర్ BR అంబేద్కర్.

**5. రాజ్యాంగ సభ అధ్యక్షుడెవరు?**

జ. డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్.

**ii. క్రింది చిత్రాన్ని పరిశీలించి విశ్లేషించుము. (AS3) (లేదా) చిత్రంలో చూపిన సమానత్వం, న్యాయం అన్న భావనను వివరించండి.**




1. అందరికీ సమన అవకాశాలు అన్న భావన బలహీన వర్గాలకి అంతగా మేలు చేయదు.
2. వారికొరకు ప్రభుత్వం రిజర్వేషన్స్ కల్పించాలి.
3. అందరికీ సమాన న్యాయం అన్న భావన అభివృద్ధికి సోపానం.

**2. మన రాజ్యాంగం SC, ST, BC లకు కల్పించిన ప్రత్యేక సదుపాయలేవి?**

జ. రిజర్వేషన్లు.




**రేఖాచిత్రం 17.1 : 1950 జనవరి 26 న రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుంచి 2012 వరకు దాదాపు 99 సవరణలు చేశారు.**

**iii. పైన ఇవ్వబడిన గ్రాఫ్‌ను చదివి క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. (AS3)**

**1. భారత రాజ్యాంగము ఎప్పుడు ఆమోదింపబడింది?**

జ. నవంబర్ 26, 1949.

**2. రాజ్యాంగ సవరణల అవసరం ఏమిటి?**

జ. సమాజంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా రాజ్యాంగంలో కూడా మార్పులు జరగాలి.

**3. 2013 నాటికి ఎన్ని సవరణలు జరిగాయి?**

జ. 99.

**4. 1951-60 మధ్య ఎన్ని సవరణలు జరిగాయి?**

జ. 7 సవరణలు.

**5. ఏ కాలంలో ఎక్కువ సవరణలు జరిగాయి?**

జ. 1971-1990

**6. ఏ దశాబ్దాలలో సమానమైన సవరణలు జరిగాయి?**

జ. 1971-80 మరియు 1981-90.

**7. భారత రాజ్యాంగాన్ని ఎప్పుడు అమలు చేసారు?**

జ. జనవరి 26, 1950.

# యూనిట్ - 20
# ప్రపంచ యుద్ధాల తర్వాత ప్రపంచం, భారతదేశం

## సమాచార నైపుణ్యాలు — (AS- 3)

**i. గ్రాపును పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానమిమ్ము.**




రేఖాచిత్రం 1 : అమెరికా, రష్యాల అణ్వాయుధ నిల్వలు

**1. 1955-1975 లో ఏ దేశం ఎక్కువ అణ్వాయుధాలు కలిగి ఉంది?**

A. రష్యా.

**2. ఏ దేశాలు ఆయుధాల సేకరణలో పోటీపడ్డాయి?**

A. అమెరికా మరియు రష్యా.

**3. అణ్వాయుధ నిల్వలు ఏ యుద్ధానికి దారితీసాయి?**

A. ప్రచ్ఛన్న యుద్ధం.

**4. అణ్వాయుధాలను నియంత్రించే నినాదాలు రెండు వ్రాయండి.**

1. హింసను ఆపండి - శాంతి నెలకొల్పండి.
2. యుద్ధం వినాశనం - శాంతి అభివృద్ధి కారకం.

**5. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత శక్తి కూటములు ఏర్పడుటకు కారణమేమి?**

A. సిద్ధాంత పరమైన విభేదాలు.

**ii. క్రింది అంశాన్ని చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానము వ్రాయుము.** (AS3)

> కాబట్టి ఐక్యరాజ్య సమితి శాశ్వత శాంతి, మానవ అభివృద్ధి అన్న రెండు ఉద్దేశాలతో ఏర్పడింది. అదే సమయంలో అది దేశాల స్వయంప్రతిపతిని గుర్తించి ప్రపంచ శాంతికి ముప్పు, లేదా తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘన వంటి సందర్భాలలో తప్పించి దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోనని మాట ఇచ్చింది.

**1. ఐక్యరాజ్య సమితి ఆశయాలేవి?**

A. శాశ్వత శాంతి, మానవాభివృద్ధి.

**2. ఐక్యరాజ్య సమితి ఎప్పుడు ఏర్పడింది?**

A. 1945 అక్టోబరు 24.

**3. యుద్ధాన్ని నివారించే రెండు నినాదాలు వ్రాయండి.**

1. యుద్ధమంటే హింస- యుద్ధమంటే విధ్వంసం.
2. యుద్ధానికి స్వస్తి పలకండి- శాంతికి చేయూత నివ్వండి

**4. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ఏర్పడిన శాంతి సంస్థ ఏది?**

A. నానాజాతి సమితి.

**5. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఏర్పడిన శాంతి సంస్థ ఏది?**

A. ఐక్యరాజ్య సమితి.

## పట నైపుణ్యాలు — (AS- 5)

**i. మ్యాపును పరిశీలింది క్రింది ప్రశ్నలకు సమాధానమిమ్ము**




**1. ఈ పటంలో ఏ సమాచారం చూపబడింది?**

A. ప్రచ్ఛన్న యుద్ధంలో సైనిక ఒప్పందాలు.

**2. నాటో వ్యవస్థాపక సభ్య దేశాలేవి?**

A. బ్రిటన్, ఫ్రాన్స్, డెన్మార్క్, నార్వే మొ.వి.

**3. నాటోలో గ్రీస్, టర్కీ ఏ సం॥రం సభ్యత్వం పొందాయి?**

A. 1952.

**4. వార్సా ఒప్పందం ఎప్పుడు జరిగింది?**

A. 1955.

**5. తూర్పు జర్మనీ ఏ కూటమిలో చేరింది?**

A. వార్సా కూటమి (USSR)

**6. వార్సా ఒప్పందం వ్యవస్థాపక దేశాలేవి?**

A. రష్యా, పోలండ్, హంగరీ.

**7. NATO ను విస్తరింపుము.**

A. ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ

**8. ఏ దేశం వార్సా ఒప్పందం నుండి వైదొలిగింది?**

A. 1968లో అల్బేనియా.

**i. మ్యాపును పరిశీలింది క్రింది ప్రశ్నలకు సమాధానమిమ్ము.**




**1. ఈ పటంలో ఏ సమాచారం చూపబడింది?**

A. 1947 నుండి పాలస్తీనా కోల్పోయిన భూభాగం.

**2. పాలస్తీనాను ఆక్రమించిన దేశమేది?**

A. ఇజ్రాయెల్.

**3. పాలస్తీనా వివాదం ఎవరి మధ్య ఏర్పడింది?**

A. యూదులకు, అరబ్బులకు.

**4. 1947లో ఐక్యరాజ్యసమితి ఏర్పరిచిన దేశమేది?**

A. ఇజ్రాయిల్.

**iii. ప్రపంచ పటములో భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశాలను గుర్తించుము.**

A. చైనా, ఫ్రాన్స్, బ్రిటన్. రష్యా, అమెరికా.



# పాఠం - 22

## పౌరులు, ప్రభుత్వాలు (సమాచార హక్కు చట్టం, న్యాయసేవా ప్రాధికార సంస్థ)

## సమాచార నైపుణ్యాలు — (AS- 3)




**i. ప్రక్క చిత్రంలోని సమాచారాన్ని చదివి దిగువ ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము. (AS3)**

**1. ప్రక్క చిత్రం దేనిని తెలియజేస్తుంది?**

A. సమాచార హక్కు చట్టంపై వచ్చిన పత్రికా శీర్షికలు

**2. RTI ను విస్తరింపుము.**

A. సమాచార హక్కు చట్టం.

**3. సమాచారం నిరాకరించిన ప్రభుత్వా అధికారిని ఎవరు శిక్షిస్తారు?**

A. సమాచార కమీషనర్.



### సమాచారహక్కు చట్టం... పౌరుడి హక్కు

● అవినీతిని వెలికితీయడంలో బ్రహ్మాస్త్రం ● సమాచారాన్ని తప్పుదారి పట్టించకుండా చూడాలి

బోడుప్పల్: ప్రజలకు ప్రభుత్వ పాలనపై, అధికారులపై అడిగే హక్కు ఉంటుంది. నిధుల వినియోగం ఎలా జరుగుతోంది, పనులు ఎలా జరుగుతున్నాయి, ప్రజాధనం ఏమైనా దుర్వినియోగం అవుతుందా, ప్రభుత్వ అధికారులకు సంబంధించిన వివరాలు సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకునే వీలుంటుంది. 2005లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించి ప్రతి పౌరుడు సమాచారం పొందే హక్కును ప్రసాదించింది. ప్రభుత్వ సంస్థలు, యంత్రాంగం పాలన, నిర్ణయాలు, జీవోలు, ప్రజాధనం ఖర్చు, ప్రభుత్వం నుంచి 95 శాతం నిధులు పొందుతున్న ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థల నుంచి సమాచారం పొందే హక్కు ప్రతి పౌరుడికి ఉంది.

**● ఎలాంటి సమాచారం అడగొచ్చు...**

సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రభుత్వ విభాగం సాధారణ సమాచారాన్ని ప్రజలకు స్వచ్ఛందంగా అందించాలి. రికార్డులు, డాక్యుమెంట్లు వివరాలు, ఈ మెయిల్స్, అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్క్యులర్లు, ఆదేశాలు, నోట్స్ అధికారిక సమావేశాల వివరాలు, లాగ్ పుస్తకాలు, కాంట్రాక్టులు, నివేదికలు, నిధుల కేటాయింపు, వ్యయం తదితర అంశాలపై సమాచార హక్కు చట్టం ద్వారా అడగవచ్చు. వాటి వివరాలను ప్రింట్ కాపీలు, సీడీలు, డీవీడీల రూపంలో పొందవచ్చు. కోరిన సమాచారాన్ని ఇచ్చేందుకు అయ్యే ఖర్చును దరఖాస్తుదారుడే భరించాల్సి ఉంటుంది. ఏ4, ఏ3 సైజు పేపర్‌కు రూ. 2, సీడీకి రూ.100, డీవీడీకి రూ.200ల వ్యయం అవుతుంది. అయితే దారిద్ర్య రేఖ కంటే దిగువ ఉన్న వారికి ఈ రుసుము నుంచి మినహాయింపు ఉంటుంది.

**● ఏది అడగకూడదు...**

ఈ చట్టం నిబంధనలకు లోబడి పౌరులు కోరిన సమాచారాన్ని ప్రభుత్వ అధికారులు ఇవ్వాలి. చట్టంలోని సెక్షన్-8, 9 ప్రకారం కొన్ని మినహాయింపులు ఉన్నాయి. అడుగుతున్న సమాచారం వలన ప్రభుత్వ వనరులు దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉన్నా రికార్డుల భద్రతకు ముప్పు ఉన్నా, దేశ భద్రతకు, ఆర్థిక ప్రయోజనాలకు, పొరుగు దేశాలతో సంబంధాలకు విఘాతం కలిగించే సమాచారాన్ని పొందే వీలులేదు.

**● సమాచారం ఎవరిస్తారు...**

ప్రతి ప్రభుత్వ విభాగంలోను ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి ఉంటారు. గ్రామాల్లోని పంచాయితీ కార్యాలయాల్లో కార్యదర్శి, మండల కార్యాలయాల్లో తహసీల్దార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి, మండల విద్యాశాఖలో విద్యాధికారి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై, అగ్నిమాపక కేంద్రంలో లీడింగ్ ఫైర్ మ్యాన్, విద్యుత్ శాఖలో డీఈ ఆపరేషన్స్, వ్యవసాయ శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్, కలెక్టరేట్‌లో డీఆర్వో ఇలా శాఖకు ఒక సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి ఉంటారు.

**● దరఖాస్తు చేయడం ఎలా...**

ఏ శాఖకు సంబంధించిన సమాచారం పొందాలనుకుంటున్నామో ఆ శాఖకు సంబంధించిన సమా

RIGHT TO INFORMATION

ఉద్దేశిస్తూ వలానా సమాచారం

రావాలని కోరుతూ ఇంగ్లీష్ లేదా హిందీ లేదా ప్రాంతీయ భాషలో దరఖాస్తు చేసుకోవాలి. ఇందుకు నిర్ణీత దరఖాస్తు ఫారం ఏదీ లేదు. తెల్లకాగితంపైనే రాసి దానికి పది రూపాయల ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా నగదు రూపంలో చెల్లించిన రశీదును దరఖాస్తుకు జతచేసి అధికారికి సమర్పించాలి.

**● 30 రోజుల్లోపు ఇవ్వకుంటే...**

దరఖాస్తుదారుడు అడిగిన సమాచారాన్ని 30 రోజుల లోపు ఇవ్వాల్సి ఉంటుంది. వ్యక్తి ప్రాణాలు, స్వేచ్ఛకు సంబంధించిన అంశాలైతే రెండు రోజుల్లో ఇవ్వాల్సి ఉంటుంది. సమాచారాన్ని ఇవ్వడంలో విఫలమైతే సంబంధిత అధికారి నిబంధనల మేరకు పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ఉద్దేశ పూర్వకంగా సమాచారం ఇవ్వడంలో జాప్యం చేసిన అసంపూర్తి, తప్పుడు సమాచారం ఇచ్చిన అప్పీలేట్ అథారిటీకి (అప్పీల్-1, 19(1) ప్రకారం) ఫిర్యాదు చేయవచ్చు. అప్పీలేట్ అధికారి కూడా స్పందించని పక్షంలో (అప్పీల్-2, 19(3) ప్రకారం) సదరు అధికారులపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్‌కు ఫిర్యాదు చేయవచ్చు. తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారికి రూ.25 వేల జరిమానా లేదా క్రమశిక్షణా చర్యలకు కమీషన్ ఆదేశించవచ్చు. కమీషన్‌కు అప్పీలు చేసినా

# యూనిట్ - 1
# భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

Online Exam

## బహుళైచ్ఛిక ప్రశ్నలు — ½ మార్కు

1. ద్వీపకల్ప పీఠభూమికి సంబంధం లేని పర్వతాలు
A) ఆరావళి B) సహ్యాద్రి C) నీలగిరులు D) తూర్పుకనుమలు

2. ___ రాష్ట్రంతో ఆంధ్ర ప్రదేశ్ కు సరిహద్దు లేదు.
A) తెలంగాణా B) తమిళనాడు C) మహారాష్ట్ర D) ఒడిస్సా

3. "బృహత్ హిమాలయాలు" అనగా....
A) హిమాద్రి B) నిమ్న హిమాలయాలు
C) అంగారా భూమి D) గోండ్వానా భూమి

4. మిష్మి కొండలు గల రాష్ట్రం...
A) జమ్ము కాశ్మీర్ B) అస్సాం
C) అరుణాచల ప్రదేశ్ D) మేఘాలయ

5. ఈ క్రింది వానిలో హిమాలయ నది
A) గోదావరి B) కృష్ణా C) మహానది D) సింధు

6. "సహ్యాద్రులు" అని వీటిని అంటారు
A) తూర్పు కనుమలు B) పశ్చిమ కనుమలు
C) నీలగిరి కొండలు D) రాజ్ మహల్ కొండలు.

7. అన్నామలై కొండలలో ఎత్తైన శిఖరం
A) అనైముడి B) దొడబెట్ట C) గురుశిఖర్ D) అరోయ కొండ

8. హిమాలయ దిగువ భాగంలో గులకరాళ్ళతో కూడిన ప్రాంతం
A) భాబర్ B) టెరాయి C) నల్ల మృత్తికలు D) భంగర్

9. భారత ప్రామాణిక కాలానికి, గ్రీనిచ్ కాలమానానికి తేడా.
A) + 5.30 ని.లు B) – 5.30ని.లు
C) + 4.30 ని.లు D) – 4.30 ని.లు

10. ఏది తప్పుగా జత పరచబడింది.
A) జమ్ము కొండలు– జమ్ము కాశ్మీర్
B) మిష్మికొండలు– అరుణాచలప్రదేశ్
C) కచర్ – అస్సాం D) పాట్కాయ్ –ఉత్తర ప్రదేశ్.

11. ఊటీ (తమిళనాడు) ఈ క్రింది పర్వతాలలో ఉంది.
A) మహదేవ్ కొండలు B) నీలగిరులు
C) ఆరావళి D) అన్నామలై

12. సిమ్లా, నైనిటాల్, ముస్సోరీ వంటి వేసవి విడిది స్థావరాలు ఈ ప్రాంతాలలో ఉన్నాయి.
A) ఉన్నత హిమాలయాలు B) నిమ్న హిమాలయాలు
C) శివాలిక్ శ్రేణి D) నీలగిరులు

13. ఆరావళి పర్వతాల వర్షచ్ఛాయా ప్రాంతంలో గల ఎడారి
A) సహారా B) థార్ C) అటకామా D) సోన్

14. చెన్నై, ఢిల్లీ నగరాల మధ్య పూర్తి తేడాగా గల అంశం
A) రేయింబవళ్ళ వ్యత్యాసం B) రాత్రి - పగలు ఉష్ణోగ్రత
C) పవనాలు వీచే వేగం D) పవనాలు వీచే దిశ.

15. మన దేశానికి సహజ రక్షణ కవచాలు అని భావించడానికి కారణమైన పర్వతాలు
A) ఆరావళి B) వింధ్య, సాత్పుర
C) హిమాలయాలు D) పడమటి కనుమలు

16. రాజస్థాన్ ఎడారిలో ప్రవహించేనది ____.
A) మహీ B) లూనీ C) బాని D) తపతి

17. లక్ష ద్వీపాల భౌగోళిక విస్తీర్ణం___ చ.కి.మీ
A) 32 B) 23 C) 52 D) 35

18. ____ రేఖ భారతదేశం గుండా పోతున్నది.
A) కర్కట B) మకర C) ఉప అయన D) భూమధ్య

19. ఉదక మండలంగా ప్రసిద్ధి చెందిన వేసవి విడిది.
A) సిమ్లా B) ఊటీ C) కాశ్మీర్ D) మౌంట్ అబు

20. లక్షదీవులు ఈ క్రింది సముద్రంలో కలవు
A) బంగాళాఖాతం B) అరేబియా సముద్రం
C) పసిఫిక్ సముద్రం D) హిందూ మహా సముద్రం

21. మాళ్వా పీఠభూమి, దక్కన్ పీఠభూమి ___ లో భాగాలు.
A) ద్వీపకల్ప పీఠభూమి B) హిమాలయాలు
C) దీవులు D) ఎడారి ప్రాంతం.

22. తూర్పు కనుమలలో ఎత్తైన __ కొండ చింతపల్లి వద్ద ఉంది
A) పాల కొండ B) అరోయ కొండ
C) వెలికొండ D) శేషాచల

23. భారతదేశ దక్షిణాది అంచు నికోబార్ దీవిలోని ___ దగ్గరగా ఉంది.
A) నారిమన్ పాయింట్ B) రాజీవ్ గాంధీ పాయింట్
C) నెహ్రూ పాయింట్ D) ఇందిరా పాయింట్

24. నర్మదా నదికి దక్షిణాన ఉన్న త్రిభుజాకార ప్రాంతం
A) ఛోటా నాగపూర్ B) టిబెట్ పీఠభూమి
C) దక్కన్ పీఠభూమి D) మైకాల్ పీఠభూమి.

25. భారత ద్వీపకల్పం ____ భూభాగంలోనిది
A) అంగారా B) పాంథాల్సా C) గ్రీన్ లాండ్ D) గోండ్వానా

26. ___ మైదానం గగ్గర్ నుండి తీస్తా నది వరకు కలదు.
A) సింధూ B) గంగా C) ఉత్తర D) దక్షిణ

27. క్రింది వానిలో సరియైన జత ఏది?
A) కొంకణ తీరం- ఆంధ్ర ప్రదేశ్
B) మలబారు తీరం–మహారాష్ట్ర
C) కోరమాండల్ తీరం- తమిళనాడు
D) సర్కారు తీరం – కేరళ

28. కార్డమమ్ కొండలు ఈ కనుమలలో అంతర్భాగం
A) తూర్పు కనుమలు B) పశ్చిమ కనుమలు
C) హిమాలయాలు D) ఏదీకాదు

29. భారతదేశం___లో కలదు
A) ఉత్తరార్ధ గోళం B) దక్షిణార్ధ గోళం
C) పూర్వార్ధ గోళం D) A&B

30. 82° 30' తూర్పు రేఖాంశము భారతదేశంలో ఈ పట్టణం గుండా పోతుంది
A) బెంగళూరు B) అలహాబాద్ C) వారణాశి D) ఢిల్లీ

31. ద్వీపకల్ప పీఠభూమి కొద్దిగా___ వైపుకు వాలి ఉంది.
A) తూర్పు B) పడమర C) ఉత్తరం D) దక్షిణం

### జవాబులు

1. A 2. C 3. A 4. C 5. D 6. B 7. A 8. A 9. A 10. D
11. B 12. B 13. B 14. A 15. C 16. B 17. A 18. A 19. B
20. B 21. A 22. B 23. D 24. C 25. D 26. B 27. C
28. B 29. A 30. B 31. A

# యూనిట్ - 2

# అభివృద్ధి భావనలు

Online Exam

## బహుళైచ్ఛిక ప్రశ్నలు – ½ మార్కు

**1. దేశాలను వర్గీకరించడానికి ప్రపంచ బ్యాంకు ఉపయోగించిన ప్రామాణికం**
A) సగటు ఆదాయం B) సంస్థల ఆదాయం
C) మొత్తం వ్యక్తుల ఆదాయం D) విదేశీ ఆదాయం

**2. మానవాభివృద్ధి సూచిక (HDI) పరిగణించే అంశాలు**
A) పోషకాహారం B) విద్య C) వైద్యం D) పైవన్నీ

**3. బడ్జెటులో చదువుపై ఎక్కువ ఖర్చు చేస్తున్న రాష్ట్రం**
A) హిమాచల్ ప్రదేశ్ B) బీహార్ C) గుజరాత్ D) సిక్కిం

**4. పాఠశాల విద్యా విప్లవం ఈ రాష్ట్రంలో ప్రారంభమైంది**
A) మహారాష్ట్ర B) పంజాబ్
C) హిమాచల్ ప్రదేశ్ D) ఉత్తర ప్రదేశ్

**5. 2013 మానవాభివృద్ధి సూచిక ప్రకారం భారత దేశ తలసరి ఆదాయం డాలర్లలో**
A) 5170 B) 3285 C) 2566 D) 1817

**6. మన దేశంలో ప్రతి విద్యార్థి పాఠశాలలో గడిపే సం.లు**
A) 10 B) 10.3 C) 10.5 D) 10.7

**7. మౌలిక ఆరోగ్య సదుపాయాలు, విద్యా సౌకర్యాలు తగినంత ఉన్నప్పుడు**
A) మానవ సూచిక స్థాయి పెరుగుతుంది
B) శిశు మరణాలు తక్కువగా ఉంటాయి
C) మానవ అభివృద్ధి సూచిక స్థాయి తగ్గుతుంది
D) సామాజిక అవసరాలు తీరుతాయి.

**8. విభిన్న వ్యక్తులకు అభివృద్ధి పట్ల విభిన్న భావనలు ఉండుటకు కారణం**
A) వ్యక్తులు వేరు B) జీవన పరిస్థితులు వేరు
C) అభిప్రాయాలలో భేదాలు D) ఆలోచనలలో మార్పు

**9. ఆదాయ రీత్యా ప్రస్తుతము భారతదేశపు స్థితి**
A) ఎక్కువ ఆదాయం B) తక్కువ ఆదాయం
C) మధ్య ఆదాయం D) అత్యధిక ఆదాయం

**10. క్రింది వానిలో సరియైన వాక్యాన్ని గుర్తించండి**
A) వేరు వేరు వ్యక్తులకు వేరు వేరు అభివృద్ధి లక్ష్యాలు ఉండవచ్చు
B) అభివృద్ధి లక్ష్యాలు ఎల్లప్పుడూ ఒకరినొకరు అభినందించుకొనే విధంగా ఉంటాయి
C) ప్రజల అభివృద్ధి లక్ష్యాలు పరస్పర విరుద్ధాలు.
D) పైవేవీ సరియైనవి కాదు.

**11. మధ్యాహ్న భోజన పథకం ప్రధాన ప్రయోజనం**
1) పిల్లల హాజరు శాతం పెంచుట
2) తల్లి దండ్రులకు ఆర్థిక సహాయం చేయుట
3) అభ్యసన నైపుణ్యాలను మెరుగుపరుచుట
4) పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించుట.
A) 1, 2 B) 2, 3 C) 3, 4 D) 1, 4

**12. 2012లో హిమాచల్ ప్రదేశ్ తలసరి ఆదాయం**
A) 65,000 B) 55,000
C) 35,000 D) 74,000

**13. ప్రభుత్వ బడ్జెట్ లో ఎక్కువ శాతం చదువుపై ఖర్చు చేస్తున్న రాష్ట్రాలలో హిమాచల్ ప్రదేశ్ ఒకటి. 2005 లో ప్రతి విద్యార్థిపై పెట్టిన ఖర్చు రూ||లు ______.**
A) 2000 B) 2005 C) 2010 D) 2015

**14. UNDP అనగా**
A) ఐక్యరాజ్యసమితి అభివృద్ధి నివేదిక
B) ఐక్యరాజ్యసమితి అభివృద్ధి భావన
C) ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం
D) ఐక్యరాజ్యసమితి అభివృద్ధి వ్యవస్థ

**15. మానవాభివృద్ధి చరిత్ర పరిణామ క్రమ కాలసూచిని పరిశీలిస్తే వ్యవసాయం మొదలై __ సంవత్సరాలయింది.**
A) 5,000 B) 4,000 C) 12,000 D) 400

**16. మానవాభివృద్ధి చరిత్ర పరిణామ క్రమాన్ని పరిశీలిస్తే పారిశ్రామికీకరణ మొదలై ___ సంవత్సరాలయింది.**
A) 100 B) 200 C) 500 D) 400

**17. కుడంకుళం అణువిద్యుత్ కేంద్రాన్ని స్థాపించిన రాష్ట్రం.**
A) కేరళ B) కర్ణాటక C) తమిళనాడు D) మహారాష్ట్ర

**18. హిమాచల ప్రదేశ్ లో లింగవివక్ష ఎందుకు తక్కువ?**
A) స్త్రీ, పురుషుల హోదాలలో తేడాలు లేకపోవడం
B) పిల్లలందరూ అక్షరాస్యులు కావడం.
C) మహిళలు చదువుకుని ఉద్యోగాలు చేయడం
D) పై వానిలో ఏదీ కాదు

**19. ప్రపంచ బ్యాంకు నివేదిక 2012 లో _____ డాలర్ల కంటే ఎక్కువ తలసరి ఆదాయం గల దేశాలు అభివృద్ధి చెందిన దేశాలు.**
A) 10,000 B) 12,000 C) 12,600 D) 1,035

**20. 2012లో__అమెరికన్ డాలర్లు కంటే తక్కువ తలసరి ఆదాయం ఉండే దేశాలు తక్కువ ఆదాయ దేశాలు**
A) 850 B) 1000 C) 1050 D) 1035

**21. దేశాలను పోల్చడానికి ఉపయోగించే ప్రామాణికము**
A) తలసరి ఆదాయం B) జాతీయ ఆదాయం
C) జాతీయోత్పత్తి D) కుటుంబ ఆదాయం

**22. 2012 లో పంజాబ్ తలసరి ఆదాయం**
A) 55,000 B) 45,000 C) 78,000 D) 65,000

**23. 2012 ప్రపంచ అభివృద్ధి నివేదిక ప్రకారం మధ్య ఆదాయ దేశాల తలసరి ఆదాయం ___ డాలర్లు.**
A) 1,035 – 12,600 డాలర్లు B) 9,386 డాలర్లు
C) 1,035 డాలర్లు D) పైవన్నీ

## జవాబులు

**1. A 2. D 3. A 4. C 5. B 6. D 7. A 8. B 9. C 10. A 11. D 12. D 13. B 14. C 15. C 16. D 17. C 18. C 19. C 20. D 21. B 22. C 23. A**

# పాఠం – 4
# భారతదేశ శీతోష్ణస్థితి

Online Exam

## బహుళైచ్ఛిక ప్రశ్నలు – ½ మార్కు

**1. __ సం. ల వాతావరణ పరిస్థితుల సరాసరే శీతోష్ణస్థితి.**
A) 20 B) 10 C) 30 D) 40

**2. ఉష్ణోగ్రత, వర్షపాతాలను తెలియజేసే గ్రాఫ్ లు**
A) రైనో గ్రాఫ్ లు B) క్లైమో గ్రాఫ్ లు
C) మానోగ్రాఫ్ లు D) మోనో గ్రాఫ్ లు

**3. భూమధ్య రేఖ నుంచి ధృవాల వైపు వెళుతున్న కొద్దీ వార్షిక సగటు ఉష్ణోగ్రతలు**
A) పెరుగుతాయి B) తగ్గుతాయి
C) ఏ మాత్రం తగ్గవు D) ఏ మాత్రం పెరగవు

**4. భూ ఉపరితలంపై ఉష్ణోగ్రత ____ ను బట్టి మారుతుంది.**
A) సౌరవికిరణం B) సూర్యపుటము
C) ఉష్ణ వికిరణం D) భూ వికిరణం

**5. భారతదేశ దక్షిణ రాష్ట్రాలలో సగటు ఉష్ణోగ్రతలు ఉత్తర ప్రాంతం కంటే చాలా ఎక్కువ. కారణం_ లో ఉండుట.**
A) ఉష్ణమండలం B) ధృవ ప్రాంతంలో
C) భూమధ్యరేఖాప్రాంతం D) సమశీతోష్ణ మండలం

**6. భారతదేశాన్ని రెండు సమ భాగాలుగా విభజిస్తున్న రేఖ**
A) కర్కటరేఖ B) మకర రేఖ
C) భూమధ్యరేఖ D) ఆర్కిటిక్ వలయం

**7. కర్కట రేఖకు దక్షిణ ప్రాంతం ____ మండలంలో ఉంది.**
A) అతి శీతల ప్రాంతం B) సమశీతోష్ణ మండలం
C) ఉష్ణ మండలం D) ఆర్కిటిక్ ప్రాంతం

**8. భూభాగంతో పోలిస్తే సముద్రం**
A) వేగంగా వేడెక్కి, వేగంగా చల్లబడుతుంది.
B) వేగంగా వేడెక్కి, నిదానంగా చల్లబడుతుంది.
C) నిదానంగా వేడెక్కి, నిదానంగా చల్లబడుతుంది.
D) ఒకే విధంగా వేడెక్కి, ఒకే విధంగా చల్ల బడుతుంది.

**9. వేసవిలో కోల్ కతాతో పోలిస్తే, డార్జిలింగ్ లో వాతావరణం ఆహ్లాదకరంగా ఉండటానికి కారణం**
A) సముద్రానికి సమీపంగా ఉండటం
B) సముద్రానికి దూరంగా ఉండటం
C) సముద్ర మట్టానికి ఎత్తులో ఉండటం D) ఏదీకాదు.

**10. సముద్ర మట్టం నుంచి ఎత్తుకు వెళ్ళే కొలదీ ఉష్ణోగ్రత**
A) పెరుగును B) తగ్గును C) మారదు D) ఏదీ కాదు.

**11. వేసవి విడిదులలో చాలా చల్లగా ఉండుటకు కారణం**
A) సముద్ర మట్టానికి దగ్గరగా ఉండటం.
B) సముద్ర మట్టానికి దూరంగా ఉండటం.
C) సముద్ర మట్టానికి సమాన ఎత్తులో ఉండటం.
D) సముద్ర మట్టం కంటే ఎత్తులో ఉన్నందున.

**12. ట్రేడ్ విండ్స్ అనగా**
A) ఒకే దిశలో స్థిరంగా వీచే పవనాలు
B) ఒకే దిశలో స్థిరంగా వీయని పవనాలు
C) తరచూ దిశను మార్చుకునే పవనాలు
D) దిశలేని పవనాలు

**13. భారతదేశంలో అత్యంత చలిగా ఉండే నెల ____.**
A) డిసెంబర్ B) జనవరి C) ఫిబ్రవరి D) మార్చి

**14. జెట్ ప్రవాహాలు సముద్ర మట్టానికి ____ మీటర్ల ఎత్తులో వీస్తాయి.**
A) 10,000 B) 3660 C) 12000 D) 4800

**15. జెట్ ప్రవాహాల వేగం**
A) 110 కి.మీ /గం.కు B) 120 కి.మీ /గం.కు
C) 100 కి.మీ /గం.కు D) 130 కి.మీ /గం.కు

**16. తూర్పు జెట్ ప్రవాహం _ అక్షాంశము వద్ద ఏర్పడును**
A) 25° ఉత్తర రేఖాంశం B) 25 °తూర్పు రేఖాంశం
C) 25° ఉత్తర అక్షాంశం D) 25° తూర్పు అక్షాంశం

**17. భారతదేశ తీరాన్ని ఋతుపవనాలు చేరే నెల...**
A) ఏప్రిల్ మొదట వారం B) జూన్ మొదట వారం
C) జూన్ చివర వారం D) ఏప్రిల్ చివర వారం

**18. భారత్ లో ఉష్ణోగ్రతలు __ నెల నుండి తగ్గుతాయి**
A) జూన్ మధ్య B) అక్టోబర్ మధ్య
C) నవంబరు మధ్య D) ఆగష్టు మధ్య

**19. భారతదేశంలో శీతాకాలం**
A) నవంబరు– ఫిబ్రవరి B) డిశెంబర్ – మార్చి
C) జనవరి – మార్చి. D) అక్టోబర్ – ఫిబ్రవరి.

**20. భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే ఉపరితల వాయు ప్రవాహం____.**
A) జెట్ ప్రవాహం B) ట్రేడ్ విండ్స్
C) ఋతు పవనాలు D) సముద్ర ప్రవాహాలు

**21. పశ్చిమ విక్షోభాల వల్ల ప్రయోజనం పొందే పంట.**
A) వరి B) చెరకు C) గోధుమ D) ప్రత్తి

**22. భారతదేశ ఉత్తర మైదానాలలో పొడిగా, వేడిగా ఉండే స్థానిక పవనాలను ____ అంటారు.**
A) చినూక్ B) లూ C) ఋతు పవనాలు D) మామిడి జల్లు

**23. వేసవి ముగిసే సమయంలో భారతదేశ ద్వీపకల్పంలో కురిసే వర్షాలను ____ అంటారు.**
A) మ్యాంగో షవర్స్ B) ఆపిల్ షవర్స్
C) ఆరంజ్ షవర్స్ D) గ్రేప్ షవర్స్

**24. భారతదేశ శీతోష్ణ స్థితిని ప్రభావితంచేసే పవనాలు**
A) లూ పవనాలు B) ఉష్ణ పవనాలు
C) శీతల పవనాలు D) ఋతుపవనాలు

**25. ఋతుపవనాలను మొదటగా గుర్తించినవారు___**
A) బ్రిటీష్ వర్తకులు B) ఫ్రెంచి వర్తకులు
C) అరబ్ వర్తకులు D) భారత వర్తకులు

**26. ఋతుపవనాలు ఈ అక్షాంశాల మధ్య ఏర్పడతాయి.**
A) 20 ఉ.- 20 ద. B) 40 ఉ.- 60 ద.
C) 10 ఉ. - 60 ద. D) 25 ఉ. - 55 ద.

### జ వా బు లు

**1. C 2. B 3. B 4. B 5. A 6. A 7. B 8. C 9. C 10. B 11. D 12. A 13. B 14. C 15. A 16. C 17. B 18. C 19. A 20. A 21. C 22. B 23. A 24. D 25. C 26. A.**

# పాఠం - 6
# ప్రజలు

Online Exam

## బహుళైచ్ఛిక ప్రశ్నలు — ½ మార్కు

**1. జన గణనలో లెక్కించే అంశాలు**
A) పేరు, వయస్సు, వృత్తి B) ఇంటిరకం
C) చదువు, మతం D) పైవన్నీ

**2. జనాభా వర్గీకరణను జతపరచండి.**
1. పిల్లలు a) 15-59 సంవత్సరాలు
2. పనిచేసే వారు b) 59 సం.లు పై బడినవారు
3. వృద్ధులు c) 15 సం. ల లోపు వారు.
A) c,a,b B) a,c,b C) b,c,a D) c,b,a

**3. జనాభా గణన ప్రకారం పనిచేసే వయస్సు.**
A) 10-14 సం॥లు B) 20-60 సం॥లు
C) 15-59 సం॥లు D) 21-62 సం॥లు

**4. ఒక రాష్ట్ర జనసాంద్రతను ___ ఆధారంగా లెక్కిస్తారు.**
1. రాష్ట్ర విస్తీర్ణము 2. తలసరి ఆదాయం
3. సహజ వనరులు 4. జనసంఖ్య
A) 1, 3 B) 2, 3 C) 1, 2 D) 1, 4

**5. జన సాంద్రత అనగా?**
A) జనాభా పెరుగుదల B) మొత్తం జనాభా
C) నిర్దిష్ట వైశాల్యంలో కల జన సంఖ్య D) అల్ప జనాభా

**6. జత పరచండి.**
1. అత్యధిక జనాభా a) బీహార్
2. అత్యధిక జనసాంద్రత b) అరుణాచల ప్రదేశ్
3. అత్యల్ప జనాభా c) ఉత్తర ప్రదేశ్
4. అత్యల్ప జన సాంద్రత d) సిక్కిం
A) a,b,c,d B) c,a,d,b C) d,a,b,c D) c,d,b,a

**7. జనాభాను అధ్యయనం చేసే శాస్త్రం.**
A) క్లైమోగ్రఫీ B) కెమోగ్రఫీ C) డెమోగ్రఫీ D) మమ్మోగ్రఫీ

**8. 2011 లెక్కల ప్రకారం భారతదేశ లింగ నిష్పత్తి _____.**
A) 926 B) 943 C) 970 D) 980

**9. ___ నుండి భారత జనాభా పెరగడం మొదలైంది.**
A) 1901 B) 1911 C) 1921 D) 1931

**10. భారతదేశంలో మహిళల అక్షరాస్యత తక్కువగా ఉంది. 2011 లో మహిళల అక్షరాస్యత ఎంత?**
A) 65.46% B) 66.50% C) 64.04% D) 67.05%

**11. 2011 లెక్కల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ అక్షరాస్యత**
A) 65.04% B) 67.02% C) 66.33% D) 68.22%

**12. 2011లో భారత జనసాంద్రత**
A) 328 B) 335 C) 382 D) 340

**13. ఏ భౌగోళిక ప్రాంతంలో ఎక్కువ జనసాంద్రత ఉంది.**
A) తీర మైదానాలు B) గంగా మైదానాలు
C) పీఠభూమి ప్రాంతాలు D) ఈశాన్య రాష్ట్రాలు

**14. ఈశాన్య రాష్ట్రాలలో తక్కువ జనసాంద్రతకు కారణం**
A) కొండలు, పర్వతాలతో ఉన్న భూమి
B) జీవన యోగ్యం కాని శీతోష్ణస్థితి
C) వ్యవసాయం కష్టంగా ఉండటం D) పైవన్నీ.

**15. భారత దేశంలో ప్రస్తుతం ఫెర్టిలిటీ రేటు**
A) 4.6 B) 3.8 C) 3.1 D) 2.7

**16. భారతదేశంలో జనగణన ___ సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది**
A) 5 B) 6 C) 8 D) 10

**17. భారతదేశంలో జనగణన చేపట్టే సంస్థ**
A) సెన్సస్ ఆఫ్ ఇండియా B) స్టాటిస్టిక్స్ డిపార్ట్మెంట్
C) ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ D) మెడికల్ డిపార్ట్మెంట్

**18. భారత్ లో మొదటి జనగణన చేపట్టిన సంవత్సరం**
A) 1872 B) 1772 C) 1820 D) 1773

**19. భారత్ లో అవ్యవస్థీకృత రంగంలో గల కార్మికులు**
A) 65% B) 45% C) 92% D) 98%

**20. సరియైన వాక్యమును గుర్తించుము.**
A) లింగనిష్పత్తి తక్కువగా గల రాష్ట్రం కేరళ.
B) లింగ నిష్పత్తి మెరుగుగా గల రాష్ట్రం బీహార్.
C) ఆంధ్రప్రదేశ్ లింగ నిష్పత్తి 1000: 970.
D) భారతదేశ లింగ నిష్పత్తి 1000: 943.

**21. సరియైన వాక్యమును గుర్తించుము.**
1. 1947లో భారత అక్షరాస్యత 12%
2. 2001 లో భారత అక్షరాస్యత 64.84%
3. 2011లో భారత అక్షరాస్యత 74.04%
4. అత్యధిక అక్షరాస్యత గల రాష్ట్రం కేరళ
A) 1,2,3 B) 1,3,4 C) 3,2,4 D) అన్నీ సరైనవే

**22. జనాభా మార్పునకు కారణం**
A) జననాలు B) మరణాలు C) వలసలు D) పైవన్నీ

**23. సరియైన వాక్యమును గుర్తించుము.**
1. భారత దేశ జనసాంద్రత 382
2. తక్కువ జనసాంద్రత గల రాష్ట్రం అరుణాచల్ ప్రదేశ్
3. అత్యధిక జనసాంద్రత గల రాష్ట్రం పశ్చిమ బెంగాల్
4. ఆంధ్ర ప్రదేశ్ జన సాంద్రత 308
A) 1,2 3,4 B) 1,2,3 C) 3,2,4 D) 4,2,1

**24. ధనాత్మక స్త్రీ పురుష నిష్పత్తి కల రాష్ట్రం**
A) కేరళ B) పంజాబ్ C) ఆంధ్రప్రదేశ్ D) బీహార్

**25. అక్షరాస్యతా శాతం అంచనాకు పిల్లలకు నిర్ధారించిన వయస్సు**
A) 4 సం॥లు B) 5 సం॥లు C) 6 సం॥లు D) 7 సం॥లు

**26. 2011 లెక్కల ప్రకారం భారత దేశ జనాభా ప్రపంచ జనాభాలో ఎంత శాతం**
A) 16 B) 18 C) 17.5 D) 18.5

**27. జనాభాలో ప్రతీ వెయ్యి మంది పురుషులకూ ఎంత మంది స్త్రీలు ఉన్నారో తెలిపేది**
A) ఫెర్టిలిటీ రేటు B) లింగ వివక్ష
C) లింగ నిష్పత్తి D) ఫెర్టిలిటీ శాతం

### జ వా బు లు

**1. D 2. A 3. C 4. D 5. C 6. B 7. C 8. B 9. C 10. A 11. B 12. C 13. B 14. D 15. D 16. D 17. A 18. A 19. C 20. D .21. D 22. D 23. A 24. A 25. D 26. C 27. C**

# యూనిట్ - 8

# ప్రజలు - వలసలు

Online Exam

## బహుళైచ్ఛిక ప్రశ్నలు — ½ మార్కు

**1. సరైన వాక్యాన్ని గుర్తించండి.**
A) వలసలకు ప్రధాన కారణం మార్పు కోసం.
B) అంతర్జాతీయ వలసలు అంటే గ్రామాల నుంచి గ్రామాలకు జరిగేవి.
C) మెరుగైన విద్య, నైపుణ్యం కలవారు వ్యవస్థీకృత రంగంలో ఉపాధి పొందుతారు.
D) పట్టణ ప్రాంతాలలో సుఖ జీవనం.

**2. పట్టణ ప్రాంతాలలో జనాభా పెరగడానికి కారణం.**
A) సహజ పెరుగుదల B) విస్తరణ
C) వలసలు D)పైవన్నీ

**3. గ్రామీణ ప్రాంతం నుంచి వలసలను నిరోధించడానికి ఉపయోగపడేవి.**
A) జాతీయ గ్రామీణ ఉపాధి పథకం
B) వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి
C) A మరియు B D) ఏదీకాదు

**4. ప్రతీ సంవత్సరం భారతదేశం నుండి పశ్చిమాసియా దేశాలకు వలస వెళ్తున్న వారి సంఖ్య**
A) 2 లక్షలు B) 3 లక్షలు C) 5 లక్షలు D) 4 లక్షలు

**5. జతపరచబడిన దానిని గుర్తించండి.**
A) గరిష్ట రెమిట్టెన్స్ - కేరళ
B) వలసల చట్టం - 1922
C) పంచదార — బీహార్ D) పైవన్నీ

**6. వలస వెళ్ళే వారిలో షెడ్యూల్ తెగల వారు __ శాతం.**
A) 23 B) 40 C) 20 D)18

**7. వలస కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య**
A) చర్మ వ్యాధులు B) ఊపిరితిత్తుల సమస్య
C) వడదెబ్బ D) పైవన్నీ

**8. వలస వచ్చిన కుటుంబాల పిల్లలకు ప్రభుత్వం విద్యను ఎలా అందిస్తుంది?**
A) వారు కోరినప్పుడు ప్రవేశం ఇవ్వడం
B) బ్రిడ్జ్ స్కూల్స్ స్థాపన C) A & B D) పైవేవీ కాదు

**9. ప్రజలు వలస వెళ్ళడానికి ప్రధాన కారణం.**
A) ఆర్థిక కారణాలు B) సామాజిక కారణాలు
C) రాజకీయ కారణాలు D) పైవన్నీ

**10. 2001 ప్రకారం భారత్ లో వలస జనాభా __ కోట్లు.**
A) 30.7 B) 42 C) 31.9 D) 29.9

**11. ప్రజల వలస వెళ్ళడానికి ప్రధాన కారణం**
A) వివాహం B) ఉపాధి C) విద్య D) పైవన్నీ

**12. 2001 దేశ జనాభాలో వలస వెళ్ళిన వారి శాతం**
A) 20 B) 25 C) 31.9 D) 29.9

**13. పంచదారను ఉత్పత్తి చేసే ప్రముఖ రాష్ట్రం**
A) తమిళనాడు B) కర్నాటక
C) ఆంధ్ర ప్రదేశ్ D) మహారాష్ట్ర

**14. మహారాష్ట్ర చెరకు నరకడానికి వెళ్ళిన కూలీలు వేసుకునే గుడిసెలను ఏమని పిలుస్తారు?**
A) గుప్పి B) కోపి C) జోబ్డి D) హట్

**15. ప్రజలు గ్రామాల నుండి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్ళడానికి కారణం**
A) గ్రామీణ వాతావరణం నచ్చకపోవడం
B) పట్టణాలలో నివసించడంపై వ్యామోహం
C) గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి దొరకక పోవడం
D) పట్టణ ప్రాంతాలలో సుఖంగా జీవించవచ్చని అనుకోవడం

**16. 1961-2011 మధ్య కాలంలో పట్టణాలు, నగరాలకు వలస వెళ్ళిన జనాభా____ మిలియన్లు.**
A) 5 B) 40 C) 6 D) 35

**17. 1961-71 మధ్య పట్టణ జనాభాలో పెరుగుదల ____.**
A) 2 కోట్లు B) 3 కోట్లు C) 5 కోట్లు D) 7 కోట్లు

**18. పట్టణ ప్రాంతాల పెరుగుదలకు కారణం**
A) గ్రామీణ ప్రాంతాలను పట్టణ ప్రాంతాలుగా ప్రకటన
B) గ్రామాల నుండి పట్టణాలకు వలస రావడం
C) సహజ పెరుగుదల D) పైవన్నీ

**19. 2001-2011 మధ్య పట్టణ జనాభా పెరుగుదల___.**
A) 2 కోట్లు B) 5 కోట్లు C) 8.1 కోట్లు D) 9.1 కోట్లు

**20. జాతీయ సర్వే లలో 'వలస వెళ్ళిన వ్యక్తి' అంటే ___ కాలం పాటు వలస వెళ్ళిన వ్యక్తి**
A) 2 నెలలు B) 5 నెలలు C) 6 నెలలు D) 12 నెలలు

**21. 2001 జనాభాలో రాష్ట్రంలో వలస పోయిన వారు.**
A) 35% B) 54% C) 65.4% D) 84.2%

**22. 2001లో రాష్ట్రం వెలుపల వలస వెళ్ళిన వారి శాతం**
A) 15% B) 13% C) 10% D) 14%

**23. ప్రజలు వలస వెళ్ళినప్పుడు ఏమవుతుంది.**
A) పారిశుధ్యంలేని వాతావరణంలో జీవించాలి
B) సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనం పొందలేరు
C) తమ పిల్లల చదువు కొనసాగదు D) పైవన్నీ

**24. చెరుకు నరకడం ___ వలస.**
A) కాలానుగుణ B) అంతర్గత C) అంతర్జాతీయ D) పట్టణ

